ప్రభాతనవ

SINGIDI | తెలుగు దినపత్రిక

# సింగిడి

ప్రతి రంగూ ఓ నిజం

singidinews.com

బుధవారం 2 సెప్టెంబర్ 2026 | సంపుటి: 1 సంచిక: 77 పేజీలు 12 వెల: 6.50

Published from: Hyderabad, Karimnagar, Warangal, Khammam, Nizamabad,Mahabubnagar

### భారత్‌కు మరిన్ని ఎస్-400

## ట్రయంఫ్ క్షిపణి వ్యవస్థ

**రష్యాతో డీల్ కుదుర్చుకోనున్న భారత్**

'ఆపరేషన్ సిందూర్'లో సమర్థవంతంగా పనిచేసిన రష్యన్ ఎస్-400 ట్రయంఫ్ క్షిపణి వ్యవస్థలకు భారత్ మరోసారి కొనుగోలు చేసే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది.

**న్యూఢిల్లీ, సెప్టెంబర్1 (సింగిడి):**



2




2

### రష్యా సైన్యంలో 51 మంది

## భారతీయులు మృతి

**విదేశాంగ శాఖ సెక్రటరీ విక్రమ్ మిశ్రీ వెల్లడి**

## యథావిధిగా కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్

**సింగిల్ బెంచ్ తీర్పుపై స్టే విధించిన హైకోర్టు**

**హైదరాబాద్,సెప్టెంబర్1 (సింగిడి):**

కళ్యాణలక్ష్మి , షాదీ ముబారక పథకాలపై తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టులో ఊరట లభించింది. పథకాల అమలుపై సింగిల్ బెంచ్ ఇచ్చిన స్టేను సీజే ధర్మాసనం రద్దు చేసింది. పథకాలపై స్టే విధించడాన్ని సవాల్‌చేస్తూ ప్రభుత్వం దాఖలుచేసిన అప్పీలుపై హైకోర్టు మంగళవారం విచారణ చేపట్టింది. కౌంటర్ దాఖలు చేయకపోవడంతో పథకాల అమలును నిలిపివేస్తూ సింగిల్ జడ్జి మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశారు.





2

## హైడ్రా రంగనాథ్‌కు హైకోర్టులో ఊరట

**సింగిల్ జడ్జ్ ఉత్తర్వులను సస్పెండ్ చేస్తూ ఆదేశాలు**

**హైదరాబాద్,సెప్టెంబర్1 (సింగిడి):**

హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు తెలంగాణ హై కోర్టులో ఊరట లభించింది. శాంతా శ్రీరామ్ కన్‌స్ట్రక్షన్ కేసులో ఆయనపై సింగిల్ బెంచ్ ఇచ్చిన ఆర్డర్‌ను డివిజన్ బెంచ్ సస్పెండ్ చేసింది. తదుపరి విచారణ నవంబర్ 3వ తేదీకి న్యాయస్థానం వాయిదా వేసింది. అప్పటి వరకు హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ని మార్చాలనే సింగిల్ బెంచ్ ఆర్డర్‌ను తాత్కాలికంగా డివిజన్ బెంచ్ సస్పెండ్ చేసింది. తదుపరి ఆదేశాల వరకు లోతుకుంటా భూముల జోలికి వెళ్లవద్దని హై కోర్టు స్పష్టం చేసింది.



2



### స్వదేశీ నినాదంతో

## ముందుకు సాగండి

**బంగారాన్ని అనవసరంగా కొనకండి**

- డెస్టినేషన్ పేరుతో విదేశాల్లో పెళ్లిళ్లకు దూరం కండి
- దేశప్రజల సమిష్టి కృషితోనే జిడిపి వృద్ధిరేటు
- దేశ జీడీపీ 7.8 శాతం మేర వృద్ధి సాధించడం గర్వకారణం
- ఇన్‌స్టా వేదికగా ప్రధాని మోడీ దేశ ప్రజలకు అభినందనలు

2

భారత్ సాధించిన వృద్ధి రేటు దేశ సమష్టి శక్తికి నిదర్శనమని భారత ప్రధాని నరేంద్ర మోదీ వ్యాఖ్యానించారు. నిరాశావాదులు మాత్రం తమ అసత్యాలను వ్యాప్తి చేస్తూనే ఉన్నారని విమర్శించారు. యుద్ధాలు, సరఫరా వ్యవస్థల్లో అడ్డంకుల కారణంగా ప్రపంచవ్యాప్తంగా గడ్డు పరిస్థితులు నెలకొన్నప్పటికీ భారత్ మెరుగైన వృద్ధి రేటు సాధించిందని చెప్పారు.

**న్యూఢిల్లీ, సెప్టెంబర్1 (సింగిడి)**

# సురేఖను తప్పించాల్సిందే!

**కొండా ఫ్యామిలీ తీరుతో పార్టీకి, ప్రభుత్వానికి తీరని నష్టం**

రాష్ట్రంలో పార్టీకి, ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తున్న నేతలపై కఠినంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తన అభిప్రాయాన్ని అధిష్టానం వద్ద కుండబద్ధలు కొట్టినట్లు తెలిసింది. ముఖ్యంగా మంత్రి కొండా సురేఖ కుటుంబ వ్యవహారంతో పార్టీ, ప్రభుత్వం రెండూ సంకట పరిస్థితిని ఎదుర్కొంటున్నాయని.. ఈ విషయంలో ఆమెను మంత్రివర్గం నుంచి తొలగించాలన్నదే మెజారిటీ ఎమ్మెల్యేలు, ఇతర నేతల అభిప్రాయంగా ఉందని సీఎం తేల్చిచెప్పినట్లు తెలుస్తోంది.

న్యూఢిల్లీ,సెప్టెంబర్1 (సింగిడి)



- కేసీ వేణుగోపాల్‌తో భేటీలో స్పష్టం చేసిన రేవంత్‌రెడ్డి?
- కాన్వాయ్ లేకుండానే కేసీ ఇంటికి వెళ్లి సుమారు గంటపాటు సీఎం చర్చలు
- క్రమశిక్షణ చర్యలు అమలు మెజారిటీ ఎమ్మెల్యేల అభిప్రాయం
- మంత్రివర్గ మార్పులు, విస్తరణపై తన అభిప్రాయం వెల్లడి...
- ఖాళీగా ఉన్న రెండు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాలపైనా చర్చ
- ఢిల్లీలోనే పీసీసీ చీఫ్, పలువురు మంత్రులు
- ఖర్గే, కేసీతో నేడు భేటీ కానున్న మహేశ్‌కుమార్‌గౌడ్
- హస్తినకు వెళ్లిన మంత్రి కొండా సురేఖ
- అధిష్టానం పిలుపు కోసం రాత్రి వరకు నిరీక్షణ..
- నేటి ఉదయం పిలిచి మాట్లాడే అవకాశం
- ఖర్గేను కలిసిన స్పీకర్.. కేబినెట్‌లో చోటు కోసం వినతి

2

కొండా సురేఖ వ్యవహారాన్ని ఉపేక్షిస్తే పార్టీ కేడర్‌కు తప్పుడు సంకేతాలు వెళ్లడంతోపాటు రాష్ట్ర నాయకత్వంపై లేనిపోని అపోహలకు తావిచ్చినట్లు అవుతుందని ఆయన చెప్పినట్లుగా విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. రాష్ట్రంలో ఇటీవల చోటుచేసుకున్న రాజకీయ పరిణామాలు, సీనియర్ మంత్రి కొండా సురేఖ కుమార్తె కొండా సుస్మిత సీఎంను ఉద్దేశించి చేసిన వివాదాస్పద వ్యాఖ్యలు, దీనిపై వ్యక్తమైన భిన్నాభిప్రాయాలు, ప్రభుత్వంపై కొందరు ఎమ్మెల్యేలు, నేతలు బహిరంగంగా చేస్తున్న వ్యాఖ్యలు, జిల్లాల్లో బయటపడుతున్న విభేదాల నేపథ్యంలో రాష్ట్ర నేతలను ఢిల్లీకి పిలిపించిన అధిష్టానం మంగళవారం వారితో చర్చించింది.

## ఎన్‌పీఎస్‌లో భారీ మార్పులు

**కొత్త నిబంధనలకు అడుగులు.. అక్టోబర్ 1 నుంచి అమల్లోకి**

నేషనల్ పెన్షన్ సిస్టమ్ (ఎన్‌పీఎస్)లో కీలక మార్పులు రానున్నాయి. పథకాలను ఎలా వర్గీకరించాలి వాటి వివరాలను ఎలా చూపించాలి అన్నదానిపై పెన్షన్ నియంత్రణ సంస్థ పీఎఫ్‌ఆర్‌డీఏ కొత్త నిబంధనలు తీసుకొచ్చింది.

**న్యూఢిల్లీ,సెప్టెంబర్1 (సింగిడి)**

2




## ఢిల్లీకి చేరిన కొండా పంచాయితీ

- హైకమాండ్ నుంచి సురేఖకు పిలుపు..!..
- కేసీ వేణుగోపాల్‌తో సురేఖ భేటీ చాన్స్!
- రాజకీయ ప్రకంపనలు
- రేపుతున్న పరిణామాలు

తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో మరోసారి రాజకీయ ఉత్కంఠ తీవ్ర స్థాయికి చేరుకుంది. మంత్రి కొండా సురేఖ కు.. ఢిల్లీ హైకమాండ్ నుంచి పిలుపు రావడం, ఆమె హస్తినకు బయల్దేరడం ఇప్పుడు పార్టీ వర్గాల్లో హాట్‌టాపికగామారింది. కాంగ్రెస్ అధిష్ఠానం నుంచి వచ్చిన పిలుపు నేపథ్యంలోనే ఆమె హస్తినకు వెళ్లినట్లు సమాచారం. ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో కొండా సురేఖ భేటీ కానున్నట్లు తెలుస్తోంది. అదే సమయంలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అపాయింట్‌మెంట్ కోసం కూడా కొండా సురేఖ ప్రయత్నించినట్లు సమాచారం.

**న్యూఢిల్లీ,సెప్టెంబర్1 (సింగిడి)**

2



## ప్రైవేటు పరం కానున్న సింగరేణి!

ప్రైవేటుకు అప్పగించేందుకు సన్నాహాలు... భారీ నష్టాల్లో భూగర్భ బొగ్గు గనులు

2




**హైదరాబాద్,సెప్టెంబర్1 (సింగిడి):**

కేంద్ర బొగ్గు శాఖ సూచనల మేరకు భారీ నష్టాల్లో ఉన్న భూగర్భ బొగ్గు గనులను ప్రైవేటుకు అప్పగించేందుకు సింగరేణి సంస్థ ప్రతిపాదనలు సిద్ధం చేస్తోంది. ఈ గనులను గని అభివ ద్ధి, నిర్వహణ(ఎండీవో) విధానంలో ప్రైవేటు సంస్థలకు ఇచ్చేందుకు పరిశీలన చేస్తోంది. జాతీయ సంస్థలైన కోల్ ఇండియా, వెస్ట్రన్స్ కోల్‌ఫీల్డ్స్‌లలో ఈ విధానం అమలుతో నష్టాలు తగ్గించుకున్న నేపథ్యంలో అదే బాటలో సింగరేణి సైతం వెళ్లాలని భావిస్తోంది.




2

### ఆగస్టులో జీఎస్టీ

## వసూళ్ల జోరు

**గతేడాదితో పోల్చితే 14.8 శాతం అధికం**

**తాత్కాలిక గణాంకాలు విడుదల**

### కాంగ్రెస్‌లో చేరేందుకు

## ఎవరు ప్రయత్నించారు

**కవిత దొంగచాటుగా కాంగ్రెస్‌లో ప్రవేశించే యత్నం చేయలేదా**



- ఎవరి స్వలాభం కోసం ఆమె విమర్శలు చేస్తున్నారో తెలుసు
- కష్టకాలంలో మేము మాత్రమే కెసిఆర్‌ను వెన్నంటి ఉన్నాం
- కవిత వ్యాఖ్యలపై మండిపడ్డ వేముల

2

కాంగ్రెస్‌లో చేరేందుకు పలువురిని కలిసి రాయబేరాలు నడిపిన కవిత తనను విమర్శించడం విడ్డూరంగా ఉందని బాల్కొండ ఎమ్మెల్యే, మాజీ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు. కెసిఆర్‌కు నమ్మకబంట్లుగా ఉన్న వారిని విడదీసి పార్టీని బలహీన పర్చాలన్న ఎజెండాతో కవిత పనిచేస్తున్నారని ఆయన విమర్శించారు.

**- నిజామాబాద్,సెప్టెంబర్1 (సింగిడి)**

### పెన్షన్లతో

## ఆర్థిక భరోసా

**కుటుంబంలో పెరిగిన గౌరవం**

- ఇప్పటి వరకూ రూ. 75503 కోట్ల పెన్షన్లు ఇచ్చాం
- వీటితో మూడు పోలవరాలు కట్టగలం
- మంచి కోసం సూచనలు,సలహాలు స్వీకరిస్తా
- అభివృద్ధిని అడ్డుకుంటున్న గొడ్డలిపార్టీ
- మీ దీవెనలు ఇలాగే ఉంటే ఇంకా అభివృద్ధి
- మొగల్తూరు పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో చంద్రబాబు

2






## ఎన్నికలు ఎప్పుడైనా కూటమిదే విజయం

**గత ప్రభుత్వం పరిశ్రమలు రాకుండా అడ్డుకుంది**

- స్థానిక ఎన్నికల్లోనూ కూటమిదే విజయం
- ఓటమి భయంతోనే గొడ్డలి పార్టీ ఎన్నికలు వద్దంటోంది
- నర్సాపురం పేదల సేవలో ప్రజా వేదిక సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు

పేదల ఆర్థిక సాధికారతే లక్ష్యంగా సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనకు సమ ప్రాధాన్యం ఇస్తూ కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. నర్సాపురం నియోజకవర్గం మొగల్తూరులో మంగళవారం నిర్వహించిన పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. 31 ఏళ్ల క్రితం సెప్టెంబరు 1న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా తొలిసారి ప్రమాణ స్వీకారం చేశానని చంద్రబాబు గుర్తుచేశారు. అప్పటి నుంచి ఇప్పటివరకు అనేక సంస్కరణలకు శ్రీకారం చుట్టడంతో పాటు ప్రజా చైతన్యం, ప్రజా భాగస్వామ్యం కోసం అనేక కార్యక్రమాలు అమలు చేశామని తెలిపారు.

**నర్సాపురం, సెప్టెంబరు1 (సింగిడి)**

### విజయవాడ-అమరావతి మధ్య

## ఐకానిక్ బ్రిడ్జ్

- నేరుగా ప్రయాణించేలా ప్రణాళిక
- వేయికోట్లతో ప్రణాళికలు సిద్ధం చేస్తున్న ప్రభుత్వం

2

ప్రభాతనవ
సింగిడి
ప్రతి రంగూ ఓ నిజం
Singidi
బుధవారం
2 సెప్టెంబర్ 2026

# సురేఖను తప్పించాల్సిందే!

**గతంలో పెద్ద మనసుతో ఉపేక్షించినా..**

ఏఐసీసీ సంస్థాగత వ్యవహారాల ఇన్‌చార్జి కేసీ వేణుగోపాల్‌తో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మంగళవారం రాత్రి ముందుగా భేటీ అయ్యారు. కాన్వాయ్ లేకుండా కేవలం ఒక్క కారులోనే కేసీ ఇంటికి చేరుకొని గంటపాటు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా కొండ సురేఖ అంశంలో జరిగిన పరిణామాలు, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు జి.చిన్నారెడ్డి చేసిన వ్యాఖ్యల గురించి వివరించినట్లు తెలిసింది. అలాగే పలు జిల్లాల్లో నేతల మధ్య ఏర్పడ్డ భేదాభిప్రాయాలపై చర్చించారు. ఈ సందర్భంగానే కొండా సురేఖ అంశంలో ఆమె శాఖలో బయటపడ్డ అవినీతి ఆరోపణలు, జిల్లాల నేతల నుంచి వచ్చిన ఫిర్యాదులు, గతంలోనే ఆమె కుమార్తె నేరుగా తనను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలను కేసీకి ముఖ్యమంత్రి వివరించినట్లు తెలిసింది. అప్పుడే సురేఖను మంత్రివర్గం నుంచి తప్పించాలనే అభిప్రాయాలు వ్యక్తమైనా పెద్ద మనసుతో ఉపేక్షించామని.. కానీ ప్రస్తుతం ఆమె కుమార్తె నేరుగా తనపై అవినీతి ఆరోపణలు చేయడంతోపాటు స్థానిక ఎమ్మెల్యేను తూలనాడటాన్ని కేడర్ సహించట్లేదన్న విషయాన్ని బలంగా చెప్పినట్లుగా సమాచారం. అధిష్టానం నిర్ణయాలనే ధిక్కరించేలా ఎమ్మెల్యే అభ్యర్థిత్వాలపై సుస్మిత వ్యాఖ్యలను సైతం జిల్లా ఎమ్మెల్యేలు తీవ్రంగా తప్పుపడుతున్న విషయాన్ని వివరించినట్లు తెలిసింది. ఈ పరిణామాల దృష్ట్యా ఆమె కేబినెట్‌ను తొలగించడమే సమంజసమన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేసినట్లు సమాచారం. ఇక జి.చిన్నారెడ్డి విషయంలోనూ ఉపేక్షించరాదని.. ఈ రెండు విషయాలపై క్రమశిక్షణా సంఘం చేసిన నిర్ణయాన్ని పార్టీ అమలు చేసేలా చూడాలని సీఎం కోరినట్లుగా తెలిసింది.

**అసెంబ్లీ తర్వాత మంత్రివర్గ విస్తరణ..**

అదే సమయంలో సురేఖను మంత్రివర్గం నుంచి తప్పిస్తే ఆమె స్థానంలో చేపట్టాల్సిన భర్తీతోపాటు ఖాళీగా ఉన్న మంత్రి పదవులను కూడా భర్తీ చేయాలన్న అంశం కేసీ, రేవంత్ భేటీలో ప్రస్తావనకు వచ్చినట్లు తెలిసింది. రెడ్డి సామాజిక వర్గం నుంచి సుదర్శన్‌రెడ్డి, బీసీ సామాజిక వర్గం నుంచి ఆది శ్రీనివాస్, ఎస్సీ సామాజిక వర్గం నుంచి గడ్డం ప్రసాద్‌కుమార్, డిప్యూటీ స్పీకర్‌గా బాలూ నాయక్ పేర్లను ముఖ్యమంత్రి ముందుంచినట్లుగా చెబుతున్నారు. మంత్రి పదవులు దక్కని సీనియర్లకు నామినేటెడ్ పదవులను ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలిసింది. మంత్రివర్గ విస్తరణపై అసెంబ్లీ సమావేశాలు ముగిశాక ఈ నెల మూడో వారంలో ఓ నిర్ణయానికి రావాలని నిశ్చయించినట్లు సమాచారం. ఆ తర్వాతే నామినేటెడ్ పదవుల భర్తీపై నిర్ణయం తీసుకుందామనే అభిప్రాయం వ్యక్తమైందని తెలియవచ్చింది. అలాగే రెండు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాలకు ముందుగానే అభ్యర్థుల ప్రకటనపైనా ఈ నెలాఖరులోగా నిర్ణయం తీసుకోవాలని సీఎం సూచించినట్లు సమాచారం.

**ఢిల్లీలోనే మంత్రులు..**

హస్తిన రాజకీయాల నేపథ్యంలో కీలక మంత్రులు ఢిల్లీలో మకాం వేశారు. జలవనరులకు సంబంధించిన సదస్సులో పాల్గొనేందుకు మంగళవారం సాయంత్రం ఢిల్లీ చేరుకున్న మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి బుధవారం సైతం ఇక్కడే ఉండనున్నారు. అయితే రాజకీయ భేటీలు ఉంటాయన్న దానిపై ఇంకా స్పష్టత లేదు. మంత్రివర్గంలో మార్పుచేర్పులు, నామినేటెడ్ పదవుల భర్తీలు జరిగితే మాత్రం ఆయన్ను పలిపించి మాట్లాడతారని ప్రచారం జరుగుతోంది. కేంద్ర మంత్రులను కలిసేందుకు వచ్చిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఢిల్లీలోనే ఉండగా దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా స్వామినాథన్ ఫౌండేషన్‌కు అందిస్తున్న అవార్డు కార్యక్రమంలో పాల్గొనేందుకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్‌బాబులు బుధవారం ఉదయం ఢిల్లీ చేరుకోనున్నారు. వారు సైతం అధిష్టానం పెద్దలతో భేటీ అవుతారని అంటున్నారు. ఇక అధిష్టాన పెద్దల పిలుపుమేరకు ఢిల్లీకి వచ్చిన రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షీ నటరాజన్, పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్ బుధవారం ఉదయం అధిష్టాన పెద్దలతో భేటీ కానున్నారు. మరోవైపు రాష్ట్రపతి భవన్‌లో జరిగిన స్పీకర్ల సదస్సు కోసం ఢిల్లీ వచ్చిన అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ అంతకుముందు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో ఆయన నివాసంలో భేటీ అయ్యారు. పార్టీకి తాను చేసిన సేవలను వివరిస్తూ కేబినెట్ విస్తరణలో తనకు అవకాశం కల్పించాలని విన్నవించినట్లు తెలిసింది. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా నుంచి తనకు ప్రాతినిధ్యం ఇవ్వడం ద్వారా పార్టీకి సానుకూలత ఏర్పడుతుందని ఆయన తెలిపినట్లుగా సమాచారం.

**సురేఖ వేచిచూసినప్పటికీ..**

మరోవైపు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో కలిసి మంత్రి కొండా సురేఖ ఒకే విమానంలో మంగళవారం ఢిల్లీ

## ఢిల్లీకి చేరిన కొండా పంచాయితీ

దీంతో కొండా సురేఖ విషయంలో హైకమాండ్ ఎలాంటి నిర్ణయం తీసుకోబోతోందనే చర్చ జోరందుకుంది. గత కొంతకాలంగా మంత్రి కొండా సురేఖ, ఆమె కుమార్తె కొండా సుస్మితలకు సంబంధించిన వ్యవహారం తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో తీవ్ర రాజకీయ ప్రకంపనలు స ష్టించిన విషయం తెలిసిందే. ఇటీవలే గీసుకొండలో సీఎం రేవంత్‌రెడ్డి, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డిపై కొండా సురేఖ కుమార్తె కొండా సుస్మిత చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారానికి దారితీశాయి. ఈ వ్యాఖ్యలపై పార్టీ నేతల్లో అసంత ప్తి వ్యక్తం కావడంతో పాటు.. పార్టీ క్రమశిక్షణ కమిటీ కూడా స్పందించింది. కొండా సుస్మిత చేసిన వ్యాఖ్యలపై వివరణ ఇవ్వాలంటూ కొండా సురేఖకు టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ షోకాజ్ నోటీసులు జారీ చేసింది. అయితే తన కుమార్తె వ్యాఖ్యలకు, తనకు ఎలాంటి సంబంధం లేదని.. అవి ఆమె వ్యక్తిగత వ్యాఖ్యలు అంటూ.. మంత్రి కొండా సురేఖ.. క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ మల్లు రవికి తన వివరణ అందించారు. ఆ తర్వాత కొండా సురేఖతో పాటు వనపర్తి వ్యవహారానికి సంబంధించి ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డిపై రూపొందించిన నివేదికను టీపీసీసీ అధిష్ఠానానికి పంపినట్లు తెలుస్తోంది. ఈ పరిణామాల మధ్య ప్రస్తుతం కొండా సురేఖ ఢిల్లీ పర్యటన అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది. హైకమాండ్ పెద్దలతో జరిగే సమావేశంలో తనపై వచ్చిన ఆరోపణలు, కుమార్తె వ్యాఖ్యల వ్యవహారం, పార్టీ అంతర్గత పరిణామాలపై కొండా సురేఖ వివరణ ఇచ్చే అవకాశం ఉందనే చర్చ జరుగుతోంది. అయితే ఆమెపై ఎలాంటి చర్య తీసుకుంటారనే అంశంపై ఇప్పటివరకు అధికారికంగా ఎలాంటి ప్రకటన వెలువడలేదు. కొండా సురేఖ ఢిల్లీ పర్యటన నేపథ్యంలో కాంగ్రెస్ వర్గాల్లో ప్రధానంగా రెండు రకాల చర్చలు వినిపిస్తున్నాయి. పార్టీ అధిష్ఠానం ఆమెకు కేవలం వివరణ కోరడంతో వ్యవహారాన్ని ముగిస్తుందా లేకపోతే.. పార్టీ క్రమశిక్షణకు సంబంధించిన అంశంగా పరిగణించి ఏదైనా చర్య తీసుకుంటుందా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఒకవేళ హైకమాండ్ నుంచి కఠిన నిర్ణయం వచ్చే పరిస్థితి ఉంటే మంత్రి పదవికి సురేఖ రాజీనామా చేసే అవకాశముందనే ఊహాగానాలు కూడా వినిపిస్తున్నాయి. మరోవైపు.. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కూడా రెండు రోజుల ఢిల్లీ పర్యటనకు వెళ్లడం ప్రాధాన్యత సంతరించుకుంది. సీఎం రేవంత్ ఢిల్లీకి వెళ్లిన కొద్దిసేపటికే మంత్రి కొండా సురేఖ కూడా హస్తినకు చేరుకోవడంతో కాంగ్రెస్ అంతర్గత వ్యవహారాలపై చర్చలు జరుగుతున్నాయనే ప్రచారం ఊపందుకుంది. అయితే కేబినెట్‌లో ఖాళీగా ఉన్న స్థానాల భర్తీ అంశం కూడా ఈ ఢిల్లీ పర్యటనలతో మరోసారి తెరపైకి వచ్చింది. సీఎం రేవంతర ్డితో పాటు పలువురు కాంగ్రెస్ నేతలు ఢిల్లీలో పార్టీ పెద్దలను కలుస్తుండటంతో కేబినెట్ విస్తరణపై కూడా నిర్ణయం తీసుకునే అవకాశం ఉందనే ప్రచారం జరుగుతోంది. కొత్త మంత్రుల ఎంపిక, ఖాళీ స్థానాల భర్తీ, పార్టీకి సంబంధించిన ఇతర అంశాలపై హైకమాండ్‌తో చర్చలు జరిగే అవకాశం ఉందని తెలుస్తోంది.

## కాంగ్రెస్‌లో చేరేందుకు ఎవరు ప్రయత్నించారు

ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వంపై, ఎమ్మెల్సీ కవిత వ్యాఖ్యలపై వేముల ప్రశాంత్‌రెడ్డి తీవ్రస్థాయిలో స్పందించారు. కవితను కేసీఆర్‌ను కలపడానికి ప్రయత్నం చేసిన, విడగొట్టడానికి ప్రయత్నం చేసిన విషయం కేసీఆర్‌కు బాగా తెలుసు. పార్టీ లైన్ దాటిన తర్వాత కేసీఆర్ కవితను పార్టీ నుంచి వేటు వేశారని అన్నారు. నేను, మా తండ్రి వేముల సురేందర్‌రెడ్డి టీఆర్ఎస్ పార్టీకి వ్యవస్థాపక సభ్యులం. 2001 తెలంగాణ ఆవిర్భావానికి ముందే టీఆర్ఎస్ పార్టీలో ఉన్నాం. టీఆర్ఎస్ అంటేనే ప్రశాంత్‌రెడ్డి, ప్రశాంత్‌రెడ్డి అంటేనే టీఆర్ఎస్ పార్టీ. కవిత మధ్యలో వచ్చింద్రు.. మధ్యలో పోయింద్రని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీతో నేను మంతనాలు చేశానని అంటున్న కవిత.. ఇప్పుడు కష్టకాలంలో కేసీఆర్ వెంట ఉన్నది నేనా.. కవితనా అసెంబ్లీలో, అసెంబ్లీ బయట, జిల్లాలో రేవంత్‌రెడ్డికి వ్యతిరేకంగా పోరాటం చేస్తున్నది నేనా.. కవితనా అని ప్రశాంత్‌రెడ్డి ప్రశ్నించారు. లకీనరసింహస్వామి సన్నిధానంలో ఉన్న నేను కాంగ్రెస్‌లోని ఎవరితో మంతనాలు చేయలేదు. కవిత కాంగ్రెస్‌తో మంతనాలు చేయలేదని చెప్పగలరా కవిత రహస్యంగా కాంగ్రెస్ నాయకులతో మంతనాలు చేయలేదని చెప్పగలరా అని ప్రశ్నించారు. నిరాధారమైన ఆరోపణలు ఎవరి లాభం కోసం కవిత చేస్తున్నారు స్వలాభం కోసం వ్యక్తిగత ప్రతిష్ఠలు దెబ్బతీసే విధంగా మాట్లాడడం కరెక్ట కాదు. నాపై నిరాధారమైన ఆరోపణలు చేసే హక్కు కవితకు లేదని అన్నారు. మొదటి నుంచి టీఆర్ఎస్ పార్టీకి వ్యవస్థాపక సభ్యులుగా ఉన్న వారిని కవిత టార్గెట్ చేస్తున్నారు. కేసీఆర్‌కు దగ్గరగా ఉన్న వారిని కవిత టార్గెట్ చేస్తుంది. ప్రత్యక్షంగా మా నాయకత్వాన్ని బలహీనపరిచి, పరోక్షంగా అధికార పార్టీకి కవిత న్యాయం చేస్తుందని ప్రశాంత్‌రెడ్డి ఆరోపించారు. కవిత సభలో కన్నీళ్లు పెట్టుకోవడంపై స్పందిస్తూ.. రాజకీయంగా సింపతిని గెయిన్ చేయడానికి అని అర్థం అవుతుంది. అది ఆమె విజ్ఞతకు వదిలేస్తున్నాం. కవిత చేసే ఈ పనుల వల్ల కేసీఆర్ ఎంత మనోవేదనకు గురవుతున్నారో బిడ్డగా ఆమె ఆలోచించడం లేదని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన గొప్ప నాయకుడు కేసీఆర్. ఆయనపైన, కేటీఆర్‌పైన విమర్శలు చేయగా లేనిది మాపై చేయడం పెద్ద ఆశ్చర్యాన్ని కలిగించలేదు. కానీ బాధగా అనిపించింది. సొంత లాభం కోసం కవిత మాట్లాడటం పెద్ద బాధగా అనిపించలేదని ప్రశాంత్‌రెడ్డి అన్నారు. కవితను రెండుసార్లు ఎమ్మెల్సీగా చేయడంలో నా పాత్ర ఏందో కేసీఆర్‌కు బాగా తెలుసు. కవితపై మొన్నటి వరకు కేసీఆర్ బిడ్డగా గౌరవం ఉండేది. నిన్నటి మాటలతో ఆ గౌరవాన్ని కవిత పోగొట్టుకుందని వ్యాఖ్యానించారు. ఇకపోతే కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో వినూత్న కార్యక్రమం నిర్వహించారు. వేముల ప్రశాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో లింబాద్రి గుట్ట శ్రీ లకీనరసింహ స్వామి సన్నిధిలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు, ప్రయోజనాలను సూచించే 'బాకీ కార్డులకు' ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఎన్నో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ.. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో ఆ హామీలను అమలు చేస్తామని చెప్పిందని ప్రశాంత్‌రెడ్డి అన్నారు.

### ఎన్నికలు ఎప్పుడైనా

## కూటమిదే విజయం

పేదలు ఆర్థిక ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు అందిస్తున్నామని సీఎం చెప్పారు. రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా ఎన్డీఏ కూటమికి తిరుగులేదని చంద్రబాబు అన్నారు. స్థానిక సంస్థలు బలంగా ఉంటేనే గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. ఎమ్మెల్యేలు, ఎంపీలతో పాటు వార్డు సభ్యులు, సర్పంచులు కూడా పాలనలో భాగం కావాలన్నారు. అప్పుడే కేంద్రం నుంచి గ్రామీణాభివృద్ధికి నిధులు వచ్చే అవకాశం ఉంటుందని చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికలు జరగకుండా అడ్డుకునే ప్రయత్నాలు చేస్తున్నారని సీఎం అన్నారు. ఓటమి భయంతోనే ఏకగ్రీవాలను వద్దని గొడ్డలి పార్టీ నేతలు చెబుతున్నారని అన్నారు. ఏకగ్రీవాలను ప్రభుత్వాలే ప్రోత్సహించాయని. మున్సిపాలిటీలు, ఆయారాం– గయారాం అనే పరిస్థితి లేకుండా కార్పొరేషన్లలో చైర్మన్, మేయర్ల ఎన్నికను ప్రత్యక్షం చేశామని అన్నారు. గొడ్డలి పార్టీ నేతలు బీసీ రిజర్వేషన్లను కూడా తగ్గించేశారని సీఎం ఆక్షేపించారు. రాష్ట్రంలో స్థానిక సంస్థలకు ఎన్నికలు జరక్కుండా అడ్డుకోవటమే గొడ్డలి పార్టీ ఆలోచన అని అన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని అడ్డుకునేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారని రాష్ట్రం, దేశం సుభిక్షంగా ఉండాలన్నదే తమ ఆకాంక్ష అని సీఎం స్పష్టం చేశారు. గత పాలకులు పరిశ్రమలను రాష్ట్రం నుంచి తరిమేశారని సీఎం విమర్శించారు. దీనివల్ల యువత భవిష్యత్తు దెబ్బతిందన్నారు. ఇప్పుడు పెద్ద ఎత్తున పెట్టుబడులను రాష్ట్రానికి తీసుకొస్తున్నామని తెలిపారు. విద్యుత్ సంస్థలను సమర్థంగా నిర్వహిస్తూ తక్కువ ధరకే విద్యుత్ కొనుగోలు చేస్తున్నామని చెప్పారు. ట్రూ డౌన్ ద్వారా విద్యుత్ ఛార్జీల భారాన్ని తగ్గించామని తెలిపారు. ఆక్వా రైతుకు అండగా నిలిచేందుకు విద్యుత్ యూనిట్ ను రూ.1.5 కే అందిస్తున్నట్లు తెలిపారు. ప్రపంచ మార్కెట్లలో ఇతర దేశాలతో పోటీ పడేలా ఆంధ్రప్రదేశ్ ఆక్వా ఉత్పత్తులను తీర్చిదిద్దాలని అన్నారు. ప్రజా పాలనలో సాంకేతికతను విస్తృతంగా వినియోగించనున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. ఏఐ ట్యూటర్, ఏఐ డాక్టర్ వంటి వ్యవస్థలను ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలోని 1.60 కోట్ల కుటుంబాలకు ఆన్‌లైన్‌లో ప్రభుత్వ సేవలు అందించేలా వ్యవస్థను రూపొందించేందుకు ప్రభుత్వం ఆలోచన చేస్తోందన్నారు. పీఎం సూర్యఘర్ పథకం కింద ప్రతి ఇంటిపై సౌర విద్యుత్ ప్యానళ్ల ఏర్పాటుపైనా దృష్టి పెట్టామని తెలిపారు. నర్సాపురం ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఆక్వా కల్చర్ యూనివర్సిటీ, డంప్ యార్డు , డెల్టా మోడర్నైజేషన్ వంటి కార్యక్రమాలను చేపడతామని తెలిపారు.వమహిళలు అన్నిరంగాల్లో అగ్రగామిగా ఉండాలనే ఉద్దేశంతో 33 శాతం రిజర్వేషన్లు కల్పించామని చెప్పారు. గత ఏడాది లక్ష మంది డ్వాక్రా మహిళలు ఎంఎస్ఎంఈలుగా ఎదిగారని, ఈసారి లక్ష్యాన్ని మరింత పెంచామని తెలిపారు. డ్వాక్రా మహిళలు తయారు చేసిన ఉత్పత్తులకు స్వయం బ్రాండ్ ద్వారా మార్కెటింగ్ సౌకర్యం కల్పిస్తామని వెల్లడించారు. ఎస్సీలు, ఎస్టీలు, మైనారిటీల్లో ఇంకా ఆర్థిక, సామాజిక వెనుకబాటుతనం ఉందని సీఎం పేర్కొన్నారు. వెనుకబడిన వర్గాలను ఆర్థికంగా, సామాజికంగా ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు నిమ్మల రామానాయుడు, గొట్టిపాటి రవికుమార్ ఉపసభాపతి రఘురామ కృష్ణం రాజు, కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ, విప్ బొలిశెట్టి శ్రీనివాస్ స్థానిక ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆగస్టులో జీఎస్టీ వసూళ్ల జోరు

**న్యూఢిల్లీ,సెప్టెంబర్1 (సింగిడి):**

దేశ ఆర్థిక వ్యవస్థ స్థిరంగా వ ద్ధి చెందుతున్నదనడానికి సంకేతంగా వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) వసూళ్లు మరోసారి ఆశాజనకంగా నమోదయ్యాయి. ఆగస్టు నెలకు గాను జీఎస్టీ ద్వారా ప్రభుత్వానికి రూ.1,99,853 కోట్ల భారీ ఆదాయం సమకూరింది. గతేడాది ఇదే నెలతో పోలిస్తే ఇది 14.8 శాతం అధికం. ముఖ్యంగా దిగుమతులపై పన్నుల వసూళ్లు గణనీయంగా పెరగడమే ఈ వ ద్ధికి ప్రధాన కారణంగా నిలిచింది. ఈ మేరకు నేడు కేంద్ర ప్రభుత్వం తాత్కాలిక గణాంకాలను విడుదల చేసింది. గత ఏడాది ఆగస్టులో జీఎస్టీ వసూళ్లు రూ.1,74,116 కోట్లుగా ఉండగా, ఈసారి దాదాపు రూ.2 లక్షల కోట్ల మార్కుకు చేరువయ్యాయి. అయితే, ఈ ఏడాది జులైలో నమోదైన రూ.2.11 లక్షల కోట్లతో పోలిస్తే ఆగస్టు వసూళ్లు కొంత తక్కువగా ఉన్నాయి. ఈ వ ద్ధిలో దిగుమతుల నుంచి వచ్చిన జీఎస్టీ కీలక పాత్ర పోషించింది. దిగుమతులపై స్థూల జీఎస్టీ ఆదాయం ఏకంగా 29 శాతం పెరిగి రూ.62,604 కోట్లకు చేరింది. మరోవైపు, దేశీయ లావాదేవీల ద్వారా వచ్చిన జీఎస్టీ కూడా 9.3 శాతం వ ద్ధితో రూ.1,37,249 కోట్లుగా నమోదైంది. అదే సమయంలో ఆగస్టు నెలలో ప్రభుత్వం చెల్లించిన రిఫండ్‌లు కూడా భారీగా పెరిగాయి. గతేడాదితో పోలిస్తే రిఫండ్‌లు 67.9 శాతం పెరిగి రూ.31,795 కోట్లకు చేరాయి. దీంతో రిఫండ్‌లను మినహాయించిన తర్వాత ప్రభుత్వానికి అందిన నికర జీఎస్టీ ఆదాయం రూ.1,68,057 కోట్లుగా ఉంది. ఇది గతేడాది నికర ఆదాయంతో పోలిస్తే 8.3 శాతం మాత్రమే ఎక్కువ. నికర వసూళ్లను విశ్లేషిస్తే.. కస్టమ్స్ జీఎస్టీ ఆదాయం 22.3 శాతం వ ద్ధితో రూ.49,299 కోట్లకు చేరగా, దేశీయ నికర జీఎస్టీ వసూళ్ల వ ద్ధి మాత్రం కేవలం 3.4 శాతానికే పరిమితమై రూ.1,18,759 కోట్లుగా నమోదైంది.

## ఎన్‌పీఎస్‌లో భారీ మార్పులు

**కొత్త నిబంధనలకు సడుగులు**
**అక్టోబర్ 1 నుంచి అమల్లోకి..**

**న్యూఢిల్లీ,సెప్టెంబర్1 (సింగిడి):**

నేషనల్ పెన్షన్ సిస్టమ్ (ఎన్‌పీఎస్)లో కీలక మార్పులు రానున్నాయి. పథకాలను ఎలా వర్గీకరించాలి వాటి వివరాలను ఎలా చూపించాలి అన్నదానిపై పెన్షన్ నియంత్రణ సంస్థ పీఎఫ్ఆర్‌డీఏ కొత్త నిబంధనలు తీసుకొచ్చింది. ఆగస్టు 28న జారీ చేసిన సర్క్యులర్‌లో ఈ మార్పులను ప్రకటించింది. 2026 అక్టోబర్ 1 నుంచి కొత్త నిబంధనలు అమల్లోకి రానున్నాయి. ఇకపై ఎన్‌పీఎస్ పథకాలను ఈక్విటీ పెట్టుబడి ఆధారంగా ఐదు కేటగిరీలుగా విభజిస్తారు. 80–100 శాతం ఈక్విటీ ఉన్న పథకాలు 'కేటగిరీ–ఏ'లో ఉంటాయి. వీటిని అత్యంత అధిక రిస్క్ ఉన్న 'అగ్రెసివ్ గ్రోత్' పథకాలుగా చూపిస్తారు. 60–80 శాతం ఈక్విటీ ఉన్నవి 'కేటగిరీ–బి'లో ఉంటాయి. వీటిని అధిక రిస్క్ ఉన్న 'హై గ్రోత్' పథకాలుగా పేర్కొంటారు. 35–60 శాతం ఈక్విటీ ఉన్నవి 'కేటగిరీ–సి'లో ఉంటాయి. ఇవి మధ్యస్థ రిస్క్ ఉన్న 'బ్యాలెన్స్‌డ్ గ్రోత్' పథకాలు. 10–35 శాతం ఈక్విటీ ఉన్నవి 'కేటగిరీ–డి'లో ఉంటాయి. వీటిని 'కన్జర్వేటివ్'గా పరిగణిస్తారు. 0–10 శాతం ఈక్విటీ ఉన్నవి 'కేటగిరీ–ఈ'లో ఉంటాయి. ఇవి రుణ ఆధారిత పథకాలుగా ఉంటాయి. ఒక పథకం ఈక్విటీ పరిమితి రెండు కేటగిరీల్లోకి వచ్చేలా ఉండకూడదు. దీంతో పెట్టుబడిదారులు తమ రిస్క్ స్థాయికి తగ్గ పథకాన్ని సులభంగా ఎంచుకోవచ్చు. ఎన్‌పీఎస్‌లో చేరే వారికి మరో మార్పు కూడా ఉంది. అక్టోబర్ 1 నుంచి 'పాయింట్ ఆఫ్ ప్రెజెన్స్' (పీఓపీ) ద్వారా కొత్తగా ఎన్‌పీఎస్ ఖాతా తెరిచే వారికి ఒక్కో పీఆర్ఏఎన్‌పై రూ.200 వన్‌టైమ్ ఛార్జీ వసూలు చేస్తారు. ఈ మొత్తాన్ని ఒకేసారి కాకుండా ప్రతి త్రైమాసికానికి రూ.50 చొప్పున రద్దు చేసి వసూలు చేస్తారు. పథకాలను ఎంచుకునే ముందు పెట్టుబడిదారులకు మరింత సమాచారం అందేలా పీఎఫ్ఆర్‌డీఏ చర్యలు తీసుకుంది. పథకం పేరు, పెన్షన్ ఫండ్, ప్రారంభ తేదీ, రాబడులు, బెంచ్‌మార్క్, ఛార్జీలు, రిస్క్‌మీటర్, నిర్వహణలో ఉన్న ఆస్తుల వివరాలు ఒకే విధానంలో కనిపించనున్నాయి. అయితే ప్రభుత్వ రంగ ఎన్‌పీఎస్ ఖాతాలకు కొత్త వర్గీకరణ వర్తించదు.

## హైడ్రా రంగనాథ్‌కు హైకోర్టులో ఊరట

హైడ్రా కమిషనర్ రంగనాథ్ తరఫున హిమాచలప్రదేశ హైకోర్టు మాజీ సీజే జస్టిస్ రాజీవ్ శక్దర్ వాదనలు వినిపించారు. శాంతా శ్రీరామ్ కన్‌స్ట్రక్షన్ కేసుపై అప్పీల్‌కు హైడ్రా కమిషనర్ వెళ్లిన విషయం తెలిసిందే. ఇదే కేసులో రంగనాథ్‌ని తప్పించి మరో అధికారిని నియమించాలని సింగిల్ జడ్జి గతంలో తీర్పునిచ్చారు. ఈ క్రమంలోనే సింగిల్ జడ్జి తీర్పుని హైడ్రా కమిషనర్ రంగనాథ్ డివిజన్ బెంచ్‌లో సవాల్ చేశారు.

### యధావిధిగా

## కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్

ఈ పథకాల నిమిత్తం ప్రభుత్వం 2014 నుంచి జారీ చేసిన 8 జీవోలను సవాల్‌చేస్తూ న్యాయవాది విజయగోపాల్ వ్యక్తిగత హోదాలో దాఖలు చేసిన పిటిషన్‌లో ప్రభుత్వం అడ్వొకేట్ జనరల్ ఎ.సుదర్శన్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ 2014 నుంచి అమలవుతున్న సంక్షేమ పథకాలపై పిటిషన్ దాఖలైందన్నారు. ఈ పథకాల అమలు.. పిటిషనర్‌పై ఎలాంటి ప్రభావం చూపడంలేదని, అతని హక్కులకూ భంగం వాటిల్లలేదని, అంతేకాకుండా పథకం లబ్దిదారు కూడా కాదన్నారు. ఇది ప్రజాప్రయోజన వ్యాజ్యం కాదని పేర్కొన్నారు. షాదీ ముబారక లాంటి పథకాన్ని సుప్రీంకోర్టు అనుమతించిందని, అలాంటిదే కళ్యాణలక్ష్మి , పథకమన్నారు. ఈ పిటిషన్ సింగిల్ జడ్జి వద్ద విచారణార్హం కాదని, ప్రభుత్వ విధాన నిర్ణయాలను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లను విచారించే పరిధి ఈ డివిజన్ బెంచ్‌కు ఉందన్నారు. పథకం అమలుపై ఉన్న మధ్యంతర ఉత్తర్వులను ఎత్తివేయాలని కోరారు. ఏజీ వాదనలతో ఏకీభవించిన ధర్మాసనం.. స్టేను ఎత్తివేస్తూ ఆదేశాలు జారీ చేసింది.

## భారత్‌కు మరిన్ని ఎస్-400 ట్రయంఫ్ క్షిపణి వ్యవస్థ

వీటి అవసరాలు పెంచుకోవాలని భారత రక్షణశాఖ నిర్ణయించినట్లు సమాచారం. భారత వైమానిక దళం కోసం మరో ఐదు ఎస్–400 వ్యవస్థలను కొనుగోలు చేసేందుకు జారీచేసిన టెండర్‌కు రష్యా స్పందించినట్లు సమాచారం. ఈ మేరకు 5 కొత్త వ్యవస్థలను భారత్‌కు విక్రయించేందుకు రష్యా అంగీకరించి నట్టు సంబంధిత వర్గాలు తెలిపాయి. భారత సైనిక వ్యవస్థలో 'సుదర్శన్'గా పిలుస్తున్న ఎస్–400.. గతేడాది ఆపరేషన్ సిందూర్‌లో అదరగొట్టింది. శత్రువుల వైపు నుంచి వచ్చిన ప్రమాదాలను విజయవంతంగా అడ్డుకోవడంలో ఈ వ్యవస్థ సమర్థవంతంగా పనిచేసిందని భారత రక్షణ వర్గాలు తెలిపాయి. ఎస్–400 పనితీరుకు సంబంధించి పశ్చిమ వైమానిక కమాండ్ అధిపతి ఎయిర్ మార్షల్ జితేంద్ర మిశ్రా గతంలో ఓ పోడ్‌కాస్ట్‌లో కీలక విషయాలు వెల్లడించారు.

### రష్యా సైన్యంలో 51 మంది

## భారతీయులు మృతి

**న్యూఢిల్లీ,సెప్టెంబర్1 (సింగిడి):**

రష్యా సైన్యంలోని 51 మంది భారతీయులు మరణించారని విదేశాంగ శాఖ సెక్రటరీ విక్రమ్ మిశ్రీ వెల్లడించారు. మొత్తం 227 మంది రష్యాలో సైన్యంలో చేరగా ఇప్పటివరకూ 139 మంది బయటకు వచ్చేశారని అన్నారు. మిగిలిన వారినీ వెనక్కు తీసుకొచ్చేందుకు రష్యాతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నామని అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ కిర్గిస్తాన్ పర్యటన నేపథ్యంలో సోమవారం మీడియా అడిగిన ప్రశ్నలకు విదేశాంగ శాఖ సెక్రటరీ ఈ వివరాలను వెల్లడించారు. ఈ అంశంలో రష్యాతో వివిధ స్థాయిల్లో చర్చలు జరుగుతున్నాయని మిశ్రీ చెప్పారు. మాస్కోలోని భారతీయ ఎంబసీ పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ భారతీయులను వెనక్కు రప్పించేందుకు ప్రయత్నాలు చేస్తోందని చెప్పారు. భారతీయులు త్వరగా సైన్యం నుంచి డిశ్చార్జ్ అయ్యేలా రష్యా చర్చలు తీసుకోవాలని కోరినట్టు చెప్పారు. రష్యా–భారత్ వాణిజ్యం గురించి కూడా మిశ్రీ మాట్లాడారు. గతేడాది భారత్‌లో రష్యన్ దిగుమతిదారుల సమావేశంలో అక్కడి సంస్థలు ఉత్సాహంగా పాల్గొన్నాయని చెప్పారు.

## స్వదేశీ నినాదంతో ముందుకు సాగండి

ఈ ఏడాది ఏప్రిల్–జూన్ త్రైమాసికంలో భారత దేశ జీడీపీ ఏకంగా 7.8 శాతం మేర వృద్ధి చెందిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ప్రధాని మోదీ దేశ ప్రజలకు అభినందనలు చెప్పారు. 7.8 శాతం వృద్ధి రేటు నమోదవడంతో దేశ వ్యాప్తంగా హర్షం వ్యక్తమవుతోందని అన్నారు. దేశ ప్రజల పట్టుదల, శక్తిసామర్థ్యాలు గొప్పవనీ అన్నారు. ప్రపంచవ్యాప్తంగా గడ్డు పరిస్థితులు నెలకొన్నా భారత్ వృద్ధి పథంలో దూసుకుపోతోందని అన్నారు. భారత దేశ ప్రగతిని ఇలాగే కొనసాగించాల్సిన అవసరం ఉందని కూడా ప్రధాని చెప్పారు. ఆత్మనిర్భరత సాధించడం అవసరమని మరోసారి చెప్పారు. స్వదేశీ వస్తువులకు దేశ ప్రజలు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. అనవసర విదేశీ పర్యటనలు, బంగారం కొనుగోళ్లు వద్దని అన్నారు. విదేశీ మారకనిల్వల పొదుపు కోసం భారత్‌లోనే వివాహాది శుభకార్యాలు జరుపుకోవాలని సూచరించారు. ఈ సందర్భంగా దేశ ప్రజలకు అభినందనలు తెలిపిన ఆయన.. గతంలో చేసిన విజ్ఞప్తినే మరోసారి గుర్తుచేశారు. స్వదేశీ వస్తువులనే కొనుగోలు చేయాలని, విదేశీ ప్రయాణాలు వద్దని, అవసరం లేకుండా బంగారం కొనొద్దని మరోసారి కోరారు. ప్రస్తుతం కిర్గిస్తాన్ పర్యటనలో ఉన్న ఆయన ఈ మేరకు ఇన్‌స్టా వీడియో విడుదల చేశారు. దేశ ప్రజలకు అభినందనలు. 7.8 వృద్ధి గొప్ప విషయం. ప్రజల సంకల్ప బలం, కృషికి ఇది నిదర్శనం. ప్రపంచం క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటున్న సమయంలో భారత్ ఈ అసాధారణ ఘనతను దక్కించుకుంది. ప్రపంచం యుద్ధంలో మునిగిపోయింది. ఎటుచూసినా యుద్ధ వార్తలే.. సంక్షోభాలే. సరఫరా గొలుసు పూర్తిగా దెబ్బతింది. 2020లో కొవిడ్ తర్వాత నుంచి నేటి వరకు ఎక్కడా స్థిరత్వం కనిపించడం లేదు. అయినా భారత్ పురోగమిస్తోందని మోదీ తన వీడియోలో పేర్కొన్నారు. పర్యటనల కోసం విదేశాలకు వెళ్లొద్దు. విదేశాల్లో డెస్టినేషన్ వెడ్డింగ్‌లకు దూరంగా ఉండండి. 'భారత్‌లోనే వివాహం చేసుకోండి' అనే మంత్రాన్నే మనం పాటిద్దాం. అవసరం లేకపోతే బంగారాన్ని కొనడం మానుకోండి. స్థానికంగా తయారైన వస్తువులు, సేవలు ఎంత ఎక్కువగా ఎంచుకుంటే.. దేశం అంత ఎక్కువగా అభివృద్ధి చెందుతుంది. మనం స్వావలంబనకు అధిక ప్రాధాన్యత ఇస్తూ ఉంటే.. స్వాతంత్ర్య వచ్చి 100 ఏళ్లు పూర్తయ్యేనాటికి అభివృద్ధి చెందిన దేశంగా ఎదుగుతామనే విశ్వాసం నాకు ఉందని మోదీ పేర్కొన్నారు. రిజర్వ్ బ్యాంక ఆఫ్ ఇండియా అంచనా వేసిన 7 శాతం కంటే ప్రస్తుత వృద్ధి రేటు ఎక్కువ. అమెరికా– ఇరాన్ ఉద్రిక్తతల నేపథ్యంలో అంతర్జాతీయంగా అనిశ్చితులు, ఇంధన సరఫరాకు అవరోధాలు వంటి పరిస్థితులను తట్టుకొని భారత ఆర్థిక వ్యవస్థ రాణించడం విశేషం. ఈ వృద్ధిని దేశ ప్రజలు వేడుకలా నిర్వహించుకోవాలి. అదే సమయంలో వికసిత్ భారత్ దిశగా కృషి చేయాలి. 140 కోట్ల మంది ప్రజల ఐక్యత.. దేశాన్ని కొత్త శిఖరాలకు తీసుకెళ్తుందని ప్రధాని అన్నారు.

## ప్రైవేటు పరం కానున్న సింగరేణి!

ముందుగా ప్రయోగాత్మకంగా మందమర్రి ప్రాంతంలోని శాంతి ఖని భూగర్భ గనిని అప్పగించేందుకు ప్రైవేటు సంస్థల నుంచి దరఖాస్తులను ఆహ్వానించగా ఒక కంపెనీ ముందుకొచ్చింది. దీంతో సింగరేణి సంస్థ త్వరలో టెండర్లు పిలిచేందుకు కసరత్తు చేస్తోంది. బొగ్గు గనులను ప్రైవేటు సంస్థకు ఇస్తే.. అది సొంత ఖర్చుతో బొగ్గు తవ్వి సింగరేణికి నిర్ణీత ధరకు అప్పగిస్తుంది. ఆ తర్వాత దాన్ని మార్కెట్‌లో సింగరేణి అమ్ముకుంటుంది. ప్రస్తుతం శాంతిఖని గనిలో టన్ను బొగ్గు ఉత్పత్తికి సింగరేణికి రూ.21,558 ఖర్చవుతుంది. వెలికితీసిన బొగ్గును కేవలం రూ.4,167కే విక్రయిస్తున్నందున సంస్థకు భారీగా నష్టం వాటిల్లుతోంది. ఎండీవో విధానంలో అప్పగించి ఈ నష్టాన్ని తగ్గించాలనేది సింగరేణి సంస్థ యోచన. భూగర్భ గనుల్లో బొగ్గు ఉత్పత్తి వ్యయం భారీగా పెరగడం.. సింగరేణి ఆర్థిక పరిస్థితిపై ప్రస్తుతం తీవ్ర ప్రభావం చూపుతోంది. గనుల్లో ఉద్యోగుల జీతాలు.. స్థిర, చర వ్యయం కలిపి టన్ను బొగ్గు ఉత్పత్తికి, మార్కెట్లో విక్రయధరకు మధ్య అసలు ఏమాత్రం పొంతన ఉండటం లేదు. 2025 చివరి నాటికి మొత్తం 22 భూగర్భ గనులకుగాను 21 నష్టాల్లో ఉన్నట్లు ఈ సంస్థ కేంద్రానికి ఇచ్చిన తాజా నివేదికలో వెల్లడించింది. ఈ 21 గనుల నష్టాలు రూ.1,924 కోట్లకు పైగా ఉన్నాయని చెప్పింది. అడ్రియాల గనిలో టన్ను బొగ్గు ఉత్పత్తికి మొత్తం వ్యయం రూ.30,333 కాగా విక్రయ ధర రూ.2,492 మాత్రమే ఉందని సంస్థ వెల్లడించింది. టన్నుకు ఏకంగా రూ.27,841 నష్టం వాటిల్లుతోందని.. ఈ ఒక్క గనిలోనే గతఏడాది రూ.302.87 కోట్ల నష్టం వచ్చినట్లు పేర్కొంది. సింగరేణి ప్రస్తుతం 21 భూగర్భ, 17 ఓపెన్ కాస్ట్ గనులను నిర్వహిస్తోంది. ఉపరితల గనుల్లో భారీ యంత్రాలతో అధిక ఉత్పత్తి సాధించే అవకాశం ఉండటంతో టన్నుకు ఉత్పత్తి వ్యయం తక్కువగా ఉంటుందని సంస్థ అధికారులు చెబుతున్నారు. ఇలా భూగర్భ గనుల నష్టాలను ఓసీలతో వచ్చే లాభాలతో సరిచేస్తున్నారు. ఇవి లేకుంటే సింగరేణి సంస్థ ఈపాటికే నష్టాల్లో మునిగిపోయేదని అధికార వర్గాలు వెల్లడిస్తున్నాయి.

## పెన్షన్లతో ఆర్థిక భరోసా

అన్నారు. ఇప్పుడు ఆయా కుటుంబాల్లో పెద్దలకు గౌరవం దక్కుతోందన్నారు. మహిళలు స్వయం సమృద్ధి సాధించడానికి డ్వాక్రా సంఘాలను స్థాపించామని సీఎం తెలిపారు. తన తల్లికి వచ్చిన కష్టం ఎవరికీ రాకూడదని దీపం పథకం ద్వారా గ్యాస్ కనెక్షన్లు ఇచ్చామన్నారు. ప్రస్తుతం మగవారితో సమానంగా ఆడవారు ఎదిగారని అన్నారు. భవిష్యత్తులో మగవారిని మించిపోయినా ఆశ్చర్య పోనక్కర్లేదని చెప్పుకొచ్చారు. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు పెన్షన్లు ఇస్తూ ఆదుకుంటున్నామన్నారు. దేశంలో నాలుగు వేలు, ఆరువేలు, పదివేలు, పదిహేను వేలు పెన్షన్లు ఇస్తున్న రాష్ట్రం ఏపీనే అని అన్నారు. ఇప్పటి వరకూ 75 వేల 503 కోట్ల రూపాయలను పెన్షన్లు ఇచ్చామని.. ఆ డబ్బుతో మూడు పోలవరం ప్రాజెక్టులు కట్టవచ్చన్నారు. ఆర్థిక అసమానతలు పోవాలని.. అందరికీ సంక్షేమం అందాలని సీఎం చంద్రబాబు ఆకాంక్షించారు. 45 సంవత్సరాల రాజకీయ జీవితంలో ఎన్నోసార్లు నరసాపురం వచ్చానని..అనేక పాలనా సంస్కరణలకు నాంది పలికామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. మొగల్తూరులో లబ్ధిదారులకు పెన్షన్లను పంపిణీ చేసిన అనంతరం ప్రజావేదిక సభలో సీఎం మాట్లాడుతూ.. తనకు మొగల్తూరు కొత్తేమీ కాదన్నారు. కార్యక్రమంలో కేంద్ర మంత్రి శ్రీనివాసవర్మ, రాష్ట్ర మంత్రులు నిమ్మల రామానాయుడు, గొట్టిపాటి రవి కుమార్, ఉపసభాపతి రఘురామకృష్ణరాజు తదితరులు పాల్గొన్నారు. ప్రజా కార్యక్రమాల్లో ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చామని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో కోలుకోలేని విధ్వంసం జరిగిందని విమర్శించారు. అటువంటి పరిస్థితి నుంచి 94 శాతం సీట్లలో, 54 శాతం ఓట్లతో కూటమిని ప్రజలు గెలిపించారని అన్నారు.

## విజయవాడ-అమరావతి మధ్య ఐకానిక్ బ్రిడ్జ్

**విజయవాడ,సెప్టెంబర్1 (సింగిడి):**

విజయవాడ నుంచి అమరావతికి మరో రాజబాటకు అడుగులు పడుతున్నాయి.. కృష్ణా నదిపై అంతర్జాతీయ ప్రమాణాలతో , సిగ్నేచర్ బ్రిడ్జి నిర్మాణానికి ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది.. కేవలం రాకపోకలకు మాత్రమే కాకుండా.. అమరావతికి, ఐకానిక ల్యాండ్‌మార్క్‌గా నిలిచేలా ఈ వంతెనను తీర్చిదిద్దాలని ప్రభుత్వం భావిస్తోంది.. 1000 కోట్ల ప్రతిపాదనతో రెడీ అవుతున్నట్లు సమాచారం. ఇప్పటివరకు విజయవాడ నుంచి, అమరావతిలోకి రావాలంటే ,వారధి లేదా, ప్రకాశం బ్యారేజీ మీదుగా రాజధాని ప్రాంతానికి చేరుకోవాలి. పెరుగుతున్న వాహనాలతో, ఈ బ్రిడ్జిలపై ప్రయాణ సమయంలో, తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఇప్పటివరకు అయితే కొంత పర్లేదు గాని.. మరొక రెండు మూడు సంవత్సరాలు గడిస్తే , అమరావతిలో పూర్తిస్థాయిలో రాకపోకలు ప్రారంభమైతే, ఈ రెండు బ్రిడ్జిలు మీద రాకపోకల వల్ల ట్రాఫిక తీవ్ర ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉంది. ఇలాంటి పరిస్థితుల నేపథ్యంలో.. వెయ్యి కోట్లతో భారీ బ్రిడ్జి నిర్మాణానికి ప్రభుత్వం నడుం బిగించింది. ఈ బ్రిడ్జి నిర్మాణంతో విజయవాడ నుంచి రాజధాని అమరావతికి రాకపోకలను మరింత సులభతరం చేయడంతో పాటు.. రాజధాని అభివృద్ధిలో ఈ బ్రిడ్జిని కీలక మౌలిక వసతిగా మార్చాలని ప్రభుత్వం భావిస్తుంది. రాజధాని అవసరాలతో పెరిగిన ట్రాఫిక తో ఇబ్బందులు పడుతున్న ప్రజలకు, ఇబ్బందులు తొలగించడంతోపాటు, పర్యాటక ప్రాజెక్టుగా కూడా దీన్ని మార్చాలన్న ఆలోచనతో అధికారులు ప్రణాళికలు వేస్తున్నారు అని సమాచారం. ప్రతిపాదిత సిగ్నేచర్ ఐకానిక, బ్రిడ్జి ప్రకాశం బ్యారేజీ, రైల్వే బ్రిడ్జిల మధ్య ప్రాంతంలో నిర్మించేలా ప్రణాళిక రూపొందించినట్లు సమాచారం. సీతానగరం ఘాట్ వైపు నుంచి కనక దుర్గ ఫ్లై ఓవర్ దిశగా.. అక్కడి నుంచి సీడ్ యాక్సెస్ రోడ్డుతో అనుసంధానం కల్పించేలా ప్రాజెక్టును ప్రతిపాదించారు. తెలుగు సంస్కృతికి ప్రతీకగా నిలిచే కూచిపూడి నృత్య భంగిమల స్ఫూర్తితో, ఐకానిక డిజైన్ రూపొందించే అవకాశంపైనా చర్చ జరుగుతోంది. పర్యాటకంగా కూడా ఈ ప్రాజెక్టును అభివృద్ధి చేసేందుకు, ప్రాజెక్టు నిర్మాణానికి అవసరమైన నిధులను, అంతర్జాతీయ ఆర్థిక సంస్థల నుంచి సమీకరించే అవకాశాలను పరిశీలిస్తున్నారు. ప్రస్తుతం ఫీజిబిలిటీ రిపోర్ట్, డీపీఆర్ తయారీ కోసం కన్‌స్టలెంట్ ఎంపిక పక్రియ కొనసాగుతోంది. రాజధాని కనెక్టివిటీని పెంచడంతో పాటు.. అమరావతి స్కైలైన్‌లో మరో ప్రత్యేక నిర్మాణంగా ఈ బ్రిడ్జి నిలిచేలా ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది.

సింగిడి Singidi బుధవారం 02-9-2026



# పెట్టిన ప్రతి మొక్కకి జియో టాగింగ్ ప్రక్రియ పూర్తి చేయాలి

- అధికారులతో జూమ్ సమావేశం నిర్వహించిన కలెక్టర్

**సిద్ధిపేట, బ్యూరో సెప్టెంబర్ 1(సింగిడి):** సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో వనమహోత్సవం, జలసిరి, ఇందిరమ్మ ఇళ్లు, పలు అంశాలపైన సంబంధిత శాఖల అధికారులతో మంగళవారం రోజున జిల్లా కలెక్టర్ హైమావతి జూమ్ సమావేశం ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వనమహోత్సవంలో భాగంగా ప్లాంటేషన్ 83 శాతం పూర్తయిందని జిల్లా టార్గెట్ 17లక్షల 60 వేలకు గాను 14 లక్షల 63 వేలు ప్లాంటేషన్ చేశారని 100 శాతం ప్లాంటేషన్ పూర్తి చెయ్యాలని, పెట్టిన ప్రతి మొక్కకి జియో టాగింగ్ ప్రక్రియ కూడా పూర్తి చెయ్యాలని ఎంపిడిఓలను ఆదేశించారు. జలసిరిలో భాగంగా వర్షానికి పడిన ప్రతి నీటి చుక్కను ఒడిసి పట్టడం కోసం ప్రభుత్వం ఈ జలసిరి కార్యక్రమం చేపట్టిందని ఆయా మండలాల్లోని ఆశించిన స్థాయిలో పనుల్లో పురోగతి లేనందున అసహనం వ్యక్తం చేశారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని, అలసత్వం ప్రదర్శిస్తున్న ప్రతి ఒక్కరిపైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గ్రామాల్లో ఫాంపౌండ్ కోసం రైతులను గుర్తించి వెంటనే పనులు మొదలు పెట్టాలని, బోర్ వెల్ రీచార్జ్ స్ట్రక్చర్ కోసం గ్రామంలో ఎన్ని ఇలాంటి బోర్లు ఉన్నాయి లెక్కించి ఆయా రైతులతో మాట్లాడి బోర్ వెల్ రీచార్జ్ స్ట్రక్చర్ వలన బోర్లలో నీటి శాతం పెరుగుతుందని తెలపాలి. రూఫ్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్, ఇంకుడుగుంతలు, సామూహిక ఇంకుడు గుంతలు, ముందుగా మండలంలోని ప్రభుత్వ భవనాలు అయిన గ్రామపంచాయతీ భవనాలు, స్కూల్స్, తహసిల్దార్ కార్యాలయం, ఎంపిడిఓ కార్యాలయం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, అంగన్వాడీ భవనాలలు, ఎంపిక చేసుకుని ఎస్టిమేట్ వేసి రూఫ్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్ తప్పనిసరిగా ఏర్పాటు చెయ్యాలని ఏపిఓ లను ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు మొదటి విడతలో మంజూరు అయిన వాటిలో రూఫ్ లెవెల్ మరియు చిన్న చిన్న పనులు ఉన్న నిర్మాణాలను పూర్తి స్థాయిలో ఈ నెల 15 వరకు గృహ ప్రవేశాలు చేసేలా పని చెయ్యాలని, మార్కౌట్, గ్రౌండింగ్ కానీ వాటిని వెంటనే మొదలు పెట్టాలని, నిర్మాణంలో ఆలస్యం అవుతున్న వారితో స్థానిక ప్రజాప్రతిందులతో కలిసి చర్చించి నిర్మాణాలను పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఎంపిడిఓ లను ఆదేశించారు. రెండవ విడతలో మంజూరు చేయబడిన లబ్ధిదారుల వివరాలను క్షేత్రస్థాయిలో గెజిటెడ్ ఆఫీసర్ వెరిఫికేషన్ ప్రక్రియ వేగంగా పూర్తి చెయ్యాలని ఆదేశించారు. విబిజి రామ్ జీ లో చేపడుతున్న మండలాల వారిగా గ్రామాల్లో మంజూరు అయిన అంగన్వాడి, గ్రామపంచాయతీ భవనాలు, ఎస్ఎచ్ జీ భవనాలు పనులు మొదలు పెట్టని వాటిని గ్రామాల్లో గ్రామ సర్పంచ్ పాలకవర్గం తో సమావేశాలు నిర్వహించి భవనాలను మొదలు పెట్టేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భవనాల నిర్మాణంలో ఉన్నవి భవనాలు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. చేయూత పెన్షన్లు డెత్ మార్కింగ్ వెరిఫై ప్రక్రియ పూర్తి చేసి క్లోజ్ చెయ్యాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సిఈఓ మరియు ఇంచార్జ్ డిఆర్డిఓ రమేష్, డిపిఓ రవీందర్, పంచాయతీ రాజ్ ఈఈ శ్రీనివాస్, మిషన్ భగీరథ ఈఈ, హౌసింగ్ పిడి భగవంత్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలు, ప్రీ-ప్రైమరీ కేంద్రాల్లో విద్యా ప్రమాణాలు మెరుగుపరచాలి

అదనపు కలెక్టర్ డాక్టర్ కే. కిరణ్మయి



**ఉమ్మడి రంగారెడ్డి బ్యూరో, సెప్టెంబర్ 1 (సింగిడి):** ప్రభుత్వ పాఠశాలలు, ప్రీ-ప్రైమరీ కేంద్రాల్లో విద్యా ప్రమాణాల మెరుగుదలకు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా అదనపు కలెక్టర్ (ఎల్‌బీ) డాక్టర్ కే. కిరణ్మయి స్పష్టం చేశారు. మంగళవారం రంగారెడ్డి జిల్లా చౌదరిగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని పలు ప్రభుత్వ పాఠశాలలు, ప్రీ-ప్రైమరీ కేంద్రాలను ఆమె ఆకస్మికంగా సందర్శించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో విద్యార్థులకు అందుతున్న విద్యాబోధన, విద్యార్థుల హాజరు శాతం, అభ్యసన స్థాయిలు, మౌలిక వసతులను ఆమె పరిశీలించారు. విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారి విద్యా ప్రగతిని, అభ్యసన సామర్థ్యాలను తెలుసుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులతో సమావేశమై విద్యార్థులలో ప్రమాణాలను మరింత మెరుగుపరిచేందుకు చేపడుతున్న చర్యల పై ఆరా తీశారు. విద్యార్థుల సామర్థ్యాలకు తగినట్లుగా బోధనా పద్ధతులను అవలంబించాలని, ముఖ్యంగా వెనుకబడిన విద్యార్థుల పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. అనంతరం ప్రీ-ప్రైమరీ కేంద్రాలను సందర్శించిన అదనపు కలెక్టర్ చిన్నారులకు అందిస్తున్న బోధన, ఆటపాటలు, అభ్యసన కార్యకలాపాలు, పరిసరాల పరిశుభ్రతను పరిశీలించారు. చిన్నారుల వయస్సుకు అనుగుణంగా ఆహ్లాదకరమైన, సురక్షితమైన వాతావరణంలో నాణ్యమైన ప్రీ-ప్రైమరీ విద్యను అందించాలని సూచించారు. పర్యటనలో భాగంగా ఇంద్రా నగర్ గ్రామ పంచాయతీలో నిర్వహించిన గ్రామ సభలో అదనపు కలెక్టర్ డాక్టర్ కే. కిరణ్మయి పాల్గొన్నారు. గ్రామ సభలో గ్రామాభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సమస్యలు, వివిధ ప్రభుత్వ పథకాల అమలు తీరు, మౌలిక వసతుల అభివృద్ధి తదితర అంశాలపై సమీక్ష జరిపారు. ప్రజల నుంచి వచ్చిన అర్జీలు, సమస్యలను సంబంధిత అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి నిబంధనల మేరకు త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. గ్రామాభివృద్ధి పనులను అన్ని శాఖల అధికారులు సమన్వయంతో, పారదర్శకంగా, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, గ్రామ పంచాయతీ సిబ్బంది, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## 10 లోపు సన్న రకాల బోనస్‌కు ఆన్లైన్ నమోదు చేసుకోవాలి

**సిద్ధిపేట బ్యూరో, సెప్టెంబర్ 1 (సింగిడి):** ఏడు వరి సన్న రకాల బోనస్‌కు ఆన్లైన్ నమోదు చేసుకోవాలని అక్కన్నపేట్ భూంపల్లి మండల వ్యవసాయ అధికారి సత్యాన్వేష్ మంగళ వారం రోజున మండల కేంద్రంలో ఆయన పత్రికా ప్రకటన విడుదల చేశారు. ప్రభుత్వం సూచించిన ఏడు సన్న రకాల వరి సాగు చేస్తున్న రైతులు సెప్టెంబర్ 10 లోపు తప్పనిసరిగా ఆన్లైన్లో నమోదు చేసుకోవాలన్నారు. ఏడు సన్న రకాలైన బిపిటి 5204, కేఎన్ఎమ్1638, ఆర్



ఎన్ ఆర్ - 15048, హెచ్ఎంటి సోనా, డబ్ల్యూ జి ఎల్ 44, కెఎన్ఎం 7715, జైశ్రీరామ్ సాగు చేసే రైతులకు మాత్రమే ప్రభుత్వం ప్రకటించిన బోనస్ వర్తిస్తుందన్నారు. రైతు ఏ డీలర్ వద్ద కొనుగోలు చేశారో ఆ డీలర్ వద్దనే, బిల్ రసీదు చూపెట్టి నమోదు చేసుకోవలన్నారు. రైతు తన సొంతంగా లేదా ఇంకో రైతు నుండి మరియు ఇతర పరిశోధన స్థానాల నుండి ఈ ఏడు రకాల విత్తనాలు తీసుకొచ్చి సాగు చేసినట్లయితే సంబంధిత రైతులు తమ వ్యవసాయ విస్తరణ అధికారికి స్వీయ ధ్రువీకరణ పత్రం, పట్టాదారు పాస్ బుక్కు, ఆధార్ కార్డు ఇచ్చి ఆన్లైన్లో నమోదు చేసుకోవలనీ సూచించారు.

## 22-ఏ నిషేధిత జాబితా నుంచి నిజమైన ప్రైవేట్ ఆస్తులను తొలగించాలి

సీసీఎల్ఏ కమిషనర్‌ను కలిసి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి వినతి



**మల్కాజిగిరి, సెప్టెంబర్ 1 (సింగిడి):** మల్కాజిగిరి నియోజకవర్గ పరిధిలో 22-ఎ నిషేధిత ఆస్తుల జాబితాలో చేర్చబడిన నిజమైన ప్రైవేట్ ఆస్తులను ఆ జాబితా నుంచి తొలగించి, బాధిత ఆస్తి యజమానులకు న్యాయం చేయాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. మల్కాజిగిరి నియోజకవర్గం లోని పలు కాలనీలకు సంబంధించిన సర్వే నెంబర్లు, ప్రైవేట్ ఆస్తులు వివరాలతో మంగళవారం డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ సచివాలయంలో సీసీఎల్ఏ కమిషనర్ లోకేష్ కుమార్ ని ఎమ్మెల్యే మర్యాదపూర్వకంగా కలిసి, వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 22-ఎ నిషేధిత జాబితాలో చేర్చబడిన కొన్ని నిజమైన ప్రైవేట్ ఆస్తుల కారణంగా ఏళ్ల తరబడి ఆయా ఆస్తుల యజమానులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, చట్టబద్ధంగా కొనుగోలు చేసి, స్వంత హక్కులు కలిగి ఉన్న ఆస్తులను నిషేధిత జాబితా నుంచి తొలగించి, ఆయా కుటుంబాలకు న్యాయం చేయాలని సీసీఎల్ఏ కమిషనర్‌ను కోరారు. ఎమ్మెల్యే సమర్పించిన పత్రాలు, వివరాలను పరిశీలించిన సీసీఎల్ఏ కమిషనర్ లోకేష్ కుమార్ సమస్యను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సీసీఎల్ఏ కమిషనర్ హామీతో 22-ఎ నిషేధిత ఆస్తుల జాబితా నుంచి నిజమైన ప్రైవేట్ ఆస్తులను త్వరితగతిన తొలగించి, వేలాది మంది చట్టబద్ధమైన ఆస్తి యజమానులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా తమ ఆస్తి హక్కులను వినియోగించుకునే అవకాశం కలుగుతుందని బాధిత ఆస్తి యజమానులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మారెడ్డి రాజశేఖర్ రెడ్డి, హేమంత్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన గృహప్రవేశ వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 1 (సింగిడి):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకురాలు లావణ్య చంద్ర శేకర్ దంపతులు నూతనంగా నిర్మించుకున్న గృహంలో నిర్వహించుకున్న గృహ ప్రవేశ కార్యక్రమనికి బి ఆర్ ఎస్ పార్టీ విప్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద స్థానిక మాజీ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ తో కలిసి ముఖ్యఅతిథిగా హాజరై లావణ్య చంద్రశేఖర్ దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారి కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన ఎల్లమ్మ కళ్యాణం లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మధు మోహన్, మహిళా అధ్యక్షురాలు హేమలత రెడ్డి, లక్ష్మీనారాయణ, భద్రప్ప, రవి తేజ తదితరులు పాల్గొన్నారు.

## పోటీ పరీక్షల్లో విజయం సాధించేందుకు పట్టుదలతో కృషి చేయాలి

- ప్రభుత్వం అందిస్తున్న ఉచిత ఫౌండేషన్ శిక్షణను సద్వినియోగం చేసుకుని బంగారు భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలి
- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్




**సంగారెడ్డి బ్యూరో , సెప్టెంబర్ 01 (సింగిడి):** పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థులు కష్టపడి చదువుతూ, పట్టుదల, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగితే అనుకున్న లక్ష్యాలను తప్పకుండా సాధించగలరని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఉచిత శిక్షణ, స్టడీ మెటీరియల్, ఇతర సదుపాయాలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుని తమ భవిష్యత్తును బంగారు భవిష్యత్తుగా తీర్చిదిద్దుకోవాలని ఆయన సూచించారు. వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సంగారెడ్డి బీసీ స్టడీ సర్కిల్‌లో గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-3, గ్రూప్-4, ఆర్ఆర్‌బీ, బ్యాంకింగ్, పోలీస్ తదితర పోటీ పరీక్షలకు సంబంధించి ఐదు నెలల ఉచిత ఫౌండేషన్ శిక్షణ కార్యక్రమం ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ముఖ్య అతిథిగా హాజరై శిక్షణ పొందుతున్న విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి పోటీ పరీక్షకు పెద్ద సంఖ్యలో అభ్యర్థులు పోటీ పడుతున్నారని, అందువల్ల పోటీని చూసి నిరుత్సాహపడకుండా వంద శాతం శ్రమ, ఏకాగ్రత, పట్టుదలతో లక్ష్యం దిశగా ముందుకు సాగాలని సూచించారు. పోటీ పరీక్షలకు అవసరమైన నాలెడ్జ్‌ను పెంపొందించుకోవడంతో పాటు ప్రతిరోజూ నిర్ణీత సమయాన్ని కేటాయించి ప్రణాళికాబద్ధంగా చదువుకోవాలని అన్నారు. మీ భవిష్యత్తు మీ చేతుల్లోనే ఉంది. పట్టుదలతో, ఆత్మవిశ్వాసంతో చదివితే విజయం సాధించడం సాధ్యమే అని కలెక్టర్ విద్యార్థులకు ఉద్బోధించారు. జీవితంలో ప్రతి రంగంలోనూ సమస్యలు, సవాళ్లు ఉంటాయని, వాటిని అధిగమించే మన దృక్పథంపైనే వాటి ప్రభావం ఆధారపడి ఉంటుందని పేర్కొన్నారు. సమస్యలను చూసి వెనుకడుగు వేయకుండా వాటిని అవకాశాలుగా మలుచుకుని ముందుకు సాగాలని సూచించారు. విద్యార్థులు తమ తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చేలా కష్టపడి చదవాలని, ప్రభుత్వం కల్పిస్తున్న ఇటువంటి అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉద్యోగాలను సాధించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. లక్ష్యాన్ని నిర్దేశించుకుని, దానిని సాధించే వరకు నిరంతరంగా కృషి చేయాలని, విజయం సాధించాలనే నమ్మకంతో ముందుకు సాగాలని అన్నారు. అనంతరం కలెక్టర్ బీసీ స్టడీ సర్కిల్‌లోని క్లాస్‌రూమ్‌లు, స్టడీ మెటీరియల్, విద్యార్థులకు కల్పిస్తున్న మౌలిక సదుపాయాలు, అధ్యయన వాతావరణాన్ని పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన శిక్షణ అందేలా చూడాలని, అవసరమైన స్టడీ మెటీరియల్‌ను అందుబాటులో ఉంచాలని, స్టడీ సర్కిల్‌లోని సదుపాయాలను మరింత మెరుగు పరచాలని నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. ఈ ఐదు నెలల ఉచిత ఫౌండేషన్ శిక్షణ ద్వారా వివిధ పోటీ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు పరీక్షల విధానం, సిలబస్, ప్రాథమిక అంశాలు, సాధారణ అవగాహన తదితర అంశాల్లో అవసరమైన మార్గదర్శకత్వం లభించనుందని బిసి సంక్షేమ అధికారి జగదీష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి జగదీష్, బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ ప్రవీణ్, శిక్షకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల సమస్యలపై అసెంబ్లీలో ప్రభుత్వాన్ని నిలదీస్తాం

బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే వివేకానంద్



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 1 (సింగిడి):** విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ చెల్లింపుల్లో ప్రభుత్వం అవలంబిస్తున్న నిర్లక్ష్య ధోరణితో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పై అసెంబ్లీలో చర్చించాలని కోరుతూ మంగళవారం చింతల్ లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ ను ఏబీవీపీ సభ్యులు కలిసి విద్యార్థుల సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థుల ఫీజు రీయంబర్స్మెంట్ చెల్లింపుల్లో ప్రభుత్వం అవలంబిస్తున్న నిర్లక్ష్య ధోరణి పై అసెంబ్లీలో ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తామని హామీ ఇచ్చారు.

## పాత పెన్షన్ విధానాన్ని వెంటనే పునరుద్ధరించాలి


- ఉద్యోగ జెఏసి




**ఉమ్మడి రంగారెడ్డి బ్యూరో, సెప్టెంబర్ 1(సింగిడి):** రంగారెడ్డి జిల్లాలో పాత పెన్షన్ విధానాన్ని (ఓపిఎస్) పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ఉద్యోగుల సంయుక్త కార్యాచరణ సమితి (టిజిఈజెఏసి) ఆధ్వర్యంలో సోమవారం మధ్యాహ్నం భోజన విరామ సమయంలో కలెక్టరేట్ వద్ద భారీ నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సిపిఎస్) రద్దు కోరుతూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఉద్యోగ జెఏసి రంగారెడ్డి జిల్లా చైర్మన్ యశ్వంత్ మాట్లాడుతూ సీపీఎస్ విధానం ఉద్యోగుల పట్ల శాపంగా మారిందని, వెంటనే దాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ఉద్యోగ జేఏసీ కార్యాచరణలో భాగంగా ఈ నెల 10న తలపెట్టిన ‘చలో హైదరాబాద్’ కార్యక్రమాన్ని రంగారెడ్డి జిల్లాకు చెందిన ఉద్యోగులు, గెజిటెడ్ అధికారులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా కన్వీనర్ డాక్టర్ రామారావు మాట్లాడుతూ, సీపీఎస్ ఎంతో ప్రమాదకరమైనదన్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న ప్రభుత్వం తాము అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోగా సీపీఎస్ రద్దు చేస్తామని చెప్పి, ఇప్పుడు దాటవేసే ధోరణి అవలంబించడం సరికాదని స్పష్టం చేశారు. తక్షణమే ఓపీఎస్ ను పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఉద్యోగులు, గెజిటెడ్ అధికారులు, ఉపాధ్యాయులు, నాల్గవ తరగతి ఉద్యోగులు, కార్మికులు, పెన్షనర్లు అందరూ ఐక్యంగా ముందుకు వచ్చి పాత పెన్షన్ విధానం సాధన కోసం తమ గొంతును బలంగా వినిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో-కన్వీనర్ శ్రీనేష్ కుమార్ నోరి, కో-చైర్మన్లు గోపాల్, ప్రవీణ్, శాంతిశ్రీ, సుధాకర్, రాజేష్, బలవంత్ రెడ్డి, వైస్ చైర్మన్లు నూతనకంటి వెంకట్, సైదమ్మ, రాకేష్, సెక్రటరీలు మాధవ్, ఆనంద్, మహేష్, ప్రమీల, వెంకటప్ప, పాండు రంగారెడ్డి, కల్పన, జగన్నాథ్ శర్మ, అరుణ, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## 22-ఏ నిషేధిత జాబితా నుంచి భూములు తొలగించాలి

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసిన హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 1 (సింగిడి):** తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలో 22-ఏ నిషేధిత జాబితాలో ఉన్న కొన్ని భూములను జాబితా నుంచి తొలగించాలని మంత్రి కి వినతిపత్రం ద్వారా కోరారు. ఆయా భూములకు సంబంధించిన సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లి, ప్రజలకు ఎదురవుతున్న ఇబ్బందులను వివరించారు. ఈ అంశంపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ సంబంధిత అంశాన్ని పరిశీలించి వీలైనంత త్వరగా పరిష్కారం చూపేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజల భూ సమస్యల పరిష్కారానికి మంత్రి సానుకూలంగా స్పందించడం పట్ల కొలన్ హన్మంత్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో మాజీ కార్పొరేటర్ కే ఏం గౌరీష్, మహాదేవపురం డివిజన్ అధ్యక్షులు సిద్దనోల సంజీవరెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దాలి

- జిల్లా కలెక్టర్ హైమావతి



**సిద్ధిపేట బ్యూరో ,సెప్టెంబర్ 1 (సింగిడి):** తల్లిదండ్రుల ఆశయాలకనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాలదేనని జిల్లా కలెక్టర్ హైమావతి ఉపాధ్యాయులకు సూచించారు. మంగళవారం రోజున జిల్లా కేంద్రంలోని టీటీడీసీ భవన్ లో మండల విద్యాశాఖ అధికారులు , ప్రధానోపాధ్యాయులతో జిల్లా కలెక్టర్ విద్యాశాఖ రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మండలాల వారీగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల ఎన్రోల్మెంట్ ను తెలుసుకొని నిర్దేశిత లక్ష్యం మేరకు ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులను చేర్చుకోవడంలో విద్యాశాఖ వెనుకబడి ఉందని అన్నారు. 89462 మంది విద్యార్థులను చేర్చుకోవాలని లక్ష్యం పెట్టుకోగా 82489 మందిని చేర్చుకోవడం జరిగిందని 7.79 % చేయాల్సి ఉందని అన్నారు. ఉపాధ్యాయుల పై తల్లిదండ్రులకు నమ్మకం కలిగితే తప్పకుండా విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలకు పంపిస్తారని, విద్యార్థుల ఎదుగుదలని లక్ష్యంగా తల్లిదండ్రుల ఆశయాల మేరకు విద్యార్థులకు విద్యాబుద్ధులు చెప్పాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థుల, ఉపాధ్యాయుల హాజరు శాతం అధికంగా ఉండాలని అన్నారు. విద్యార్థుల ఆధార్ నమోదు ఈ నెల 5 లోపు పూర్తి చేయాలని అన్నారు. విద్యతోపాటు మోరల్ వాల్యూస్ పిల్లలకు నేర్పాలని, తమ వద్ద చదువుకున్న పిల్లలు ఏ స్థాయిలో ఉన్నా కూడా తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను ఎప్పటికీ మర్చిపోరని అది ఉపాధ్యాయులకు ఎంతో గౌరవం అని తెలిపారు. వివిధ సంక్షేమ హాస్టల్ లో చదువుకునే విద్యార్థులు ఒకరోజు రెండు రోజులు హాలిడేస్ వస్తే ఇండ్లకు వెళ్లి త్వరగా రావడంలేదని ఉపాధ్యాయులు ఈ సందర్భంగా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్, సెక్టోరల్ అధికారి రామస్వామి, ఎంఈఓ లు, ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## రెవెన్యూ సమస్యలపై నేడు ప్రత్యేక సమీక్షా సమావేశం




**ఉమ్మడి రంగారెడ్డి బ్యూరో, సెప్టెంబర్ 1 (సింగిడి):** షాద్‌నగర్ డివిజన్‌లో పెండింగ్‌లో ఉన్న రెవెన్యూ సమస్యల పరిష్కారంపై సెప్టెంబర్ 2న ఉదయం 10:30 గంటలకు స్థానిక ఆర్‌డీవో కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించనున్నట్లు రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రారెడ్డి ఓక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి షాద్‌నగర్ ఆర్‌డీవో, ఏడీ ఎస్‌ఎల్‌ఆర్, డీసీఎస్‌వో, డీఎంసీఎస్ అధికారులతో పాటు షాద్‌నగర్ డివిజన్ పరిధిలోని తహసీల్దార్లు, సర్వేయర్లు, లైసెన్స్‌డ్ సర్వేయర్లు విధిగా హాజరుకావాలని ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న వివిధ అంశాలకు సంబంధించిన పూర్తి, తాజా సమాచారంతో అధికారులు ఎటువంటి ఆలస్యం లేకుండా నిర్దేశిత సమయానికి హాజరుకావాలని ఆయన స్పష్టం చేశారు.

ప్రభాతనవ సింగిడి
ప్రతి రంగూ ఓ నిజం
Singidi
బుధవారం
2-9-2026

# ఎడిటోరియల్

Editorial

## 2వ ప్రపంచ యుద్ధ ముగింపు జరిగిన రోజు

(సెప్టెంబర్ 02న "రెండవ ప్రపంచ యుద్ధ ముగింపు దినం" సందర్భంగా)

"రెండవ ప్రపంచ యుద్ధ ముగింపు దినం" లేదా 'జపాన్‌పై విజయ దినోత్సవం', దీనిని "విక్టరీ ఓవర్ జపాన్ డే లేదా "వి-జె డే" అని కూడా పిలుస్తున్నాం. ఇది 1945 సెప్టెంబర్ 2న రెండవ ప్రపంచ యుద్ధంలో సామ్రాజ్యవాద జపాన్ లొంగిపోయి, యుద్ధాన్ని అధికారికంగా ముగించడానికి సంతకం చేసిన రోజు. 1945 ఆగస్టు 15న జపాన్ లొంగిపోతున్నట్లు తొలి ప్రకటన వెలువడిన రెండు రోజులకూ ఎజీ డే అనే పదాన్ని వర్తింపజేశారు. 1945 ఆగస్టు 14/15 యునైటెడ్ కింగ్‌డమ్ (ఖఖ)కు అధికారిక "ఎ-జీ డే" కాగా, అమెరికాలో అధికారికంగా 1945 సెప్టెంబర్ 2న ఎ-జీ డే నిర్వహించారు. అమెరికా అధ్యక్షుడు హ్యారీ ఎస్. ట్రూమన్, అమెరికాలో ఆగస్టు 14న జపాన్ బేషరతుగా లొంగిపోవడాన్ని అంగీకరించినట్లు ప్రకటించారు, అయితే సమయ మండలాల వ్యత్యాసాల కారణంగా, యునైటెడ్ కింగ్‌డమ్, ఆస్ట్రేలియా మరియు ఆసియాలో ఇది ఆగస్టు 15న జరిగింది. టోక్యో బేలోని ఖూూ మిస్సోరీ నౌకలో అధికారిక లొంగిపోయే సంతకాలు చేసే వేడుక జరిగింది, దీనిని అమెరికా అధికారికంగా 'ఎ-జీ డే'గా ప్రకటించింది.

అత్యంత రక్తపాతమైన, అతిపెద్ద సంఘర్షణ :
అమెరికా 06 ఆగస్టు 1945 రోజున హిరోషిమాపై, ఆగస్టు 9, 1945 రోజునన నాగసాకిపై అణుబాంబులు వేయడంతో, జపాన్ ఓటమిని అంగీకరించి లొంగిపోవడం తప్ప మరో మార్గం లేకుండా పోయింది. రెండవ ప్రపంచ యుద్ధాన్ని ప్రపంచ చరిత్రలోనే అతిపెద్ద, అత్యంత ప్రాణాంతకమైన మరియు అత్యంత విధ్వంసకరమైన యుద్ధాలలో ఒకటిగా పరిగణిస్తారు. ఈ ఎ-జీ డే ఈ భూమిపై స్వేచ్ఛా చరిత్రలో ఒక కొత్త ప్రారంభం. రెండవ ప్రపంచ యుద్ధం 1939 సెప్టెంబర్ 1న ప్రారంభమై, చివరకు 1945 సెప్టెంబర్ 2న అధికారికంగా ముగిసింది. నాజీ జర్మనీ 8 మే 1945 రోజు బేషరతుగా లొంగిపోయిన సందర్భంగా వారు ఈ రోజును ఎ-జు డే (విక్టరీ ఆఫ్ యూరప్ డే) అని పిలిచారు. ఈ ప్రపంచ సంఘర్షణ రెండు ప్రధాన కూటముల మధ్య జరిగింది, అవి అల్లీస్ రాజ్యాలు (ప్రధానంగా గ్రేట్ బ్రిటన్, అమెరికా, సోవియట్ యూనియన్, ఫ్రాన్స్ మరియు చైనా నేతృత్వంలో) మరియు అక్సిస్ పవర్ రాజ్యాలు (జర్మనీ, ఇటలీ మరియు జపాన్ నేతృత్వంలో). వివిధ అంచనాల ప్రకారం, 60 నుండి 85 మిలియన్ల మంది ప్రజలు మరణించారు, వీరిలో అత్యధికులు, అంటే దాదాపు 55 మిలియన్ల మంది సాధారణ పౌరులు ఉన్నారు. ఇది మానవ చరిత్రలోనే అత్యంత ప్రాణాంతకమైన, రక్తపాతమైన సంఘర్షణగా నిలిచింది. సామూహిక హత్యాకాండలు, ఆకలి, వ్యాధులు, హోలోకాస్ట్‌తో సహా జాతి నిర్మూలనల ఫలితంగా లక్షలాది మంది మరణించారు.

రెండవ ప్రపంచ యుద్ధానికి కారణాలు :
మొదటి ప్రపంచ యుద్ధం తర్వాత పరిష్కారం కాని ఉద్రిక్తతలు రెండవ ప్రపంచ యుద్ధానికి కారణం అయ్యాయి. మొదటి ప్రపంచ యుద్ధం తర్వాత జర్మనీ విధించిన కఠినమైన శాంతి షరతులు, పోలాండ్‌పై దాని దాడి, జర్మనీకి చెందిన అడాల్ఫ్ హిట్లర్, ఇటలీకి చెందిన బెనిటో ముస్సోలినీ వంటి నియంతలు రెండవ ప్రపంచ యుద్ధానికి ప్రధాన కారణాలుగా చెప్పుకోవచ్చు. అల్లీస్ రాజ్యాల దళాలు బెర్లిన్‌ను చుట్టుముట్టడం, ఏప్రిల్ 30, 1945న హిట్లర్ ఆత్మహత్య చేసుకోవడం, అమెరికా జపాన్‌పై బాంబు దాడులు చేయడం, ఫలితంగా సెప్టెంబర్ 02, 1945న జపాన్ అధికారికంగా లొంగిపోవడం వంటివి ఈ యుద్ధ ముగింపుకు దారితీశాయి. యుద్ధానికి ముందు జరిగిన కీలక సంఘటనలలో 1931లో జపాన్ మంచూరియాపై దాడి, స్పానిష్ అంతర్యుద్ధం, 1937లో రెండవ సినో-జపనీస్ యుద్ధం, జర్మనీ ఆస్ట్రియాను స్వాధీనం చేసుకోవడం, పోలాండ్/సుడెటెన్‌ల్యాండ్‌లపై దాడి చేయడం వంటివి సెప్టెంబర్ 01, 1939న రెండవ ప్రపంచ యుద్ధం ప్రారంభానికి ఆజ్యం పోశాయి.

దాదాపు ఆరు సంవత్సరాల పాటు జరిగిన వినాశకరమైన ప్రపంచ సంఘర్షణ తరువాత, 1945 మేలో నాజీ జర్మనీ, సెప్టెంబర్‌లో సామ్రాజ్యవాద జపాన్ ఓటమితో రెండవ ప్రపంచ యుద్ధం అధికారికంగా ముగిసింది. రెండవ ప్రపంచ యుద్ధం ప్రభావంతో అమెరికా, సోవియట్ యూనియన్ కొత్త అగ్రరాజ్యాలుగా ఆవిర్భవించి, ప్రచ్ఛన్న యుద్ధం ప్రారంభానికి రంగం సిద్ధం చేశాయి. అంతర్జాతీయ శాంతిని కాపాడటానికి, భవిష్యత్తులో ప్రపంచ సంఘర్షణలను నివారించడానికి అప్పుడే ఐక్యరాజ్యసమితి స్థాపించబడింది.

**డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి**
**9949700037**

## ప్రపంచ మానవ హక్కుల పరిరక్షణ ప్రదాత... ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్

(ప్రపంచ ప్రధాన మానవ హక్కుల సంస్థ).

భారతదేశంలో మానవ హక్కుల కోసం కొన్ని ప్రధాన మానవ హక్కుల సంస్థలు తమ సేవలు విరివిగా అందిస్తున్నాయి. ఈ సంస్థలు ఇతర దేశాలలోని మానవ హక్కుల సంస్థలకు మార్గదర్శకంగా పనిచేస్తున్నాయి. వీటిలో 1. సివిల్ లిబర్టీస్ కమిటీ 2. పీపుల్స్ యూనియన్ ఫర్ సివిల్ లిబర్టీస్, 3. ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ 4. హ్యూమన్ రైట్స్ వాచ్ తదితర సంస్థలు ఉన్నాయి.




మానవ హక్కులు భారతీయ నేపథ్యం: భారత రాజ్యాంగం ప్రజల పౌర రాజకీయ హక్కులను ప్రాథమిక హక్కుల ఆధ్యాయంలో సామాజిక ఆర్థిక సాంస్కృతిక హక్కులను ఆదేశ సూత్రాల ఆధ్యాయంలో వివరంగా తెలిపింది. అందరూ పౌరులను ఒత్తిడి హింసల నుంచి రక్షించి అందరికీ స్వేచ్ఛ లభ్యమయ్యే సమానత్వపు సమాజాన్ని సృష్టించడమే ప్రాథమిక హక్కుల ఉద్దేశం. కొన్ని సామాజిక ఆర్థిక లక్ష్యాలను సాధించడం అహింసాయుత సాంఘిక విప్లవాన్ని తీసుకురావడం ఆదేశిక నియమాల ఉద్దేశం. ఈ లక్ష్యాలు తగిన సాధనాలు ఉన్నప్పటికీ భారతీయ సమాజంలో మానవ హక్కుల ఉల్లంఘనలు ఏర్పడుతూనే ఉన్నాయి. ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్ వంటి అంతర్జాతీయ ఏజెన్సీల నివేదికలు ఉల్లంఘనలను భారతీయ సమాజంలో కొనసాగుతున్న కొన్ని అమానీయ ధోరణలను పేర్కొంటున్నాయి.

ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్: భారతదేశంలో వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్న ఈ సంస్థ అంతర్జాతీయ సంస్థ మే 28 1961న బ్రిటిష్ న్యాయవాది పీటర్ బెనన్సన్ దీని ప్రారంభించారు. ప్రపంచంలోని 150 దేశాలలో దీని శాఖలు ఉన్నాయి. రాజకీయ ఖైదీలను చట్ట విరుద్ధంగా నిర్బంధించడం జైలులో చిత్రహింస ఉరిశిక్ష మొదలైన అంశాలకు వ్యతిరేకంగా అమ్నెస్ట్రీ ఇంటర్నేషనల్ పోరాడుతుంది. రాజకీయ ఖైదీల విడుదల కోసం ప్రభుత్వం పై ఒత్తిడి తేవడానికి వివిధ పద్ధతులను ఉపగమనాలను ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ ఉపయోగిస్తుంది. రాజకీయ క్రియాశీలత వల్ల జైలు పాలై ఎన్నో సంవత్సరాలు జైలులో గడిపిన వివిధ దేశాల నాయకులను ఈ ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ ప్రయత్న ఫలితంగా విడుదల చేశారు. వీరులో ఒలిసెగం ఉభసాంజో (నైజీరియా) కిండియాంగ్( సౌత్ కొరియా) వాక్లావు హెవెల్ (చెక్ రిపబ్లిక్) నెల్సన్ మండేలా (సౌతాఫ్రికా) మరికొంతమంది నేతలు ఉన్నారు. మానవ హక్కుల పరిరక్షణ కోసం శాంతియుత కార్యక్రమాలు చేపట్టినందుకు ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ కు 1977లో నోబుల్ బహుమతి కూడా అందుకుంది. ప్రతి సంవత్సరం మానవ హక్కుల ఉల్లంఘనలపై నివేదికను ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ విడుదల చేస్తుంది. భారతదేశానికి సంబంధించిన నివేదికలను 1968 నుంచి విడుదల చేసింది. ఉత్తరాలు రాయడమే కాకుండా రాజకీయ ఖైదీలు రాజకీయ హక్కులను గురించి రాజ్యాధికారులకు ప్రభుత్వ అధినేతలకు వివరించడానికి తన సభ్యులను సూచిస్తుంది. భారతదేశంపై డెత్ పెనాల్టీ( 1979) టార్చర్ అసార్ట్ అండ్ వైలెన్స్( 1973) లాంటి ప్రత్యేక నివేదికలను విడుదల చేసింది. భారతదేశంలో అమ్నెస్ట్రీ ఇంటర్నేషనల్ యొక్క 14 సమూహాలు పనిచేస్తున్నాయి. ఈ సంస్థ భారతదేశంపై ఇంటర్నేషనల్ సివిల్ అండ్ పొలిటికల్ రైట్స్ ఇంటర్నేషనల్ ఎకనామిక్ సోషల్ అండ్ కల్చరల్ రైట్స్ పై సంతకం చేయడానికి అంతర్జాతీయ ఒత్తిడి తీసుకొని వచ్చింది. సంవత్సరాల తరబడి జైలులో మగ్గుతూ ఉన్న రాజకీయ ఖైదీలను అండర్ ఖైదీలను వారి కుటుంబాలను ఆర్థిక సహాయాన్ని న్యాయ సహాయాన్ని అందిస్తూ వస్తుంది.

ఉరిశిక్ష ఆమ్నెస్టీ పాత్ర: నేరాలకు ఉరిశిక్ష వేయడానికి క్యాపిటల్ పనిష్మెంట్ అంటారు. భారతీయ శిక్షాస్మృతి కొన్ని నేరాలకు ఉరిశిక్ష విధిస్తుంది. ఉదాహరణకు సెక్షన్ 121 ( ప్రభుత్వానికి వ్యతిరేకంగా యుద్ధం చేయడం), సెక్షన్ 132 (సాయుధ దళాల సభ్యుడు తిరుగుబాటును ప్రోత్సహించడం), సెక్షన్ 194 (మరొకరికి ఉరిశిక్ష పడేలా చేయడానికి దొంగ సాక్ష్యాధారాలను తయారు చేయడం) సెక్షన్ 32 సెక్షన్ 33 (హత్య) సెక్షన్ 305(పిల్లలు లేదా మతిస్థిమితం లేని వ్యక్తి ఆత్మహత్యను ప్రోత్సహించడం) సెక్షన్ 307(జీవిత ఖైదు అనుభవిస్తున్న వ్యక్తి హత్యకు ప్రయత్నించడం) సెక్షన్ 396(డెకైటి మరియు హత్య) సెషన్స్ కోర్టు ఉరిశిక్షణ విధించినప్పుడు దానికి హైకోర్టు అంగీకరించాలి. దోషి భారత రాజ్యాంగంలోని 132, 134, 136వ ప్రకరణల కింద సుప్రీంకోర్టును ఆశ్రయించవచ్చు. రాజ్యాంగంలోని 72, 161 ప్రకరణల ప్రకారం భారత రాష్ట్రపతికి క్షమా బిక్ష పెట్టి ఉరిశిక్షను జీవిత ఖైదుగా మార్చే అధికారం ఉంది. ఉరిశిక్షను రద్దు చేయాలని వాదించేవారు ఉరిశిక్ష మధ్యయుగాలనాటి శిక్ష అని అనాగరికమైనదని ప్రస్తుత కాలపు విలువల వ్యవస్థకు సరిపోదని వాదించేవారు ఉన్నారు. అయితే భారతదేశంలోని ప్రస్తుత అపరిపక్వ పరిస్థితులలో ఉరిశిక్ష భయాన్ని కలిగించే అంశంగా పనిచేస్తుందని ప్రభుత్వం భావిస్తుంది. ఈ శిక్ష రద్దు గురించి ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ తీవ్రంగా కృషి చేస్తుంది. మన తెలంగాణలో 1975లో కిష్టా గౌడ్ భూమయ్య (కరీంనగర్ జిల్లా) లకు విధించిన ఉరిశిక్ష ఉరిశిక్షకు వ్యతిరేకంగా చర్చలకు దారి తీసింది.

**పందిరి: శ్రీనివాసులు.**
**ఎం ఏ ( జాగ్రఫీ), బీఈడీ,**
**ఎంసీజే (జర్నలిజం),**
**పీజీ డీసీజే (జర్నలిజం)**
**ఉస్మానియా యూనివర్సిటీ.**



# సంప్రదాయానికి ప్రతీక, స్థిరత్వానికి మూలం...కొబ్బరి దినోత్సవం

## సెప్టెంబర్ 2... ప్రపంచ కొబ్బరి దినోత్సవం



ప్రపంచ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 2న ప్రపంచ కొబ్బరి దినోత్సవం నిర్వహిస్తారు. జీవన వృక్షం అని ప్రసిద్ధి చెందిన కొబ్బరి చెట్టు ప్రాధాన్యతను చాటడం, దాని ఆధారంగా జీవనోపాధి సాగిస్తున్న కోట్లాది మంది రైతుల కృషిని గుర్తించడం, పరిశ్రమల అభివృద్ధికి తోడ్పడడం ఈ దినోత్సవం వెనుక ప్రధాన ఉద్దేశ్యం. ఆసియా పసిఫిక్ కొబ్బరి సమాజం అనే అంతర్జాతీయ సంస్థ 1999లో స్థాపించ బడింది. దీనినీ పురస్కరించుకుని 2009లో మొదటి.సారిగా ప్రపంచ కొబ్బరి దినోత్సవం జరుపు కున్నారు. అప్పటి నుంచి ప్రతి ఏడాది సెప్టెంబర్ 2న దీన్ని గుర్తుగా పాటిస్తున్నారు. ఈ సంస్థలో ఆసియా పసిఫిక్ ప్రాంతానికి చెందిన 18 దేశాలు సభ్యులుగా ఉన్నాయి. కొబ్బరి పంట ఉత్పత్తి, వినియోగం, అంతర్జాతీయ మార్కెట్ విస్తరణ, రైతుల ఆదాయాభివృద్ధి లక్ష్యాలతో ఈ వేదిక ఏర్పడింది.

కొబ్బరి చెట్టును కల్పవృక్షం అని పిలవడానికి కారణం దాని ప్రతి భాగం ఉపయోగకరమై ఉండడమే. వేర్లు, కాండం, ఆకులు, పండు అన్నీ మానవ జీవితానికి ఉపయోగ పడతాయి. కొబ్బరి నీరు సహజమైన ఎలక్ట్రోలైట్‌లకు నిలయం. 100 మిల్లీ లీటర్ల కొబ్బరి నీటిలో సుమారు 19 క్యాలరీలు, 4 గ్రాముల కార్బోహైడ్రేట్లు, 250 మిల్లీ గ్రాముల పొటాషియం, 25 మిల్లీ గ్రాముల సోడియం ఉంటాయి. క్రీడాకారులకు, శ్రమతో జీవించే వారికి ఇది సహజ శక్తినిస్తుంది. కొబ్బరి నూనెలో 90 శాతం మధ్యస్థ శృంఖల కొవ్వు ఆమ్లాలు (వీజుం) ఉంటాయి. వీటిలో లౌరిక్ ఆమ్లం శరీర రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. కొబ్బరి పాలు విటమిన్ సి, ఇ, బి కంప్లెక్స్, ఇనుము, మగ్నీషియం, ఫాస్ఫరస్ వంటి ఖనిజాలతో నిండిపోయి ఉంటాయి. కొబ్బరి తురుము మిఠాయిలు, వంటకాల్లో రుచిని పెంచడమే కాకుండా అధిక ఫైబర్‌తో జీర్ణక్రియకు తోడ్పడుతుంది.

కొబ్బరి చెట్టు ఆకులను గ్రామీణ ప్రాంతాల్లో ఇళ్ల పైకప్పుల కోసం, చాపలు, ముట్టెలు తయారీకి ఉపయోగిస్తారు. పీచు నుండి తాడులు, గోనె సంచులు, పరుపులు, బ్రష్‌లు తయారవుతాయి. తాటి కాండంతో గృహోపకరణాలు, ఫర్నిచర్ తయారు చేస్తారు. చిప్పలను బయోమాస్ ఇంధనంగా వినియోగిస్తారు. కొబ్బరి చెట్టు వాణిజ్య, పారిశ్రామిక, పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా అమూల్యమైన వనరుగా నిలుస్తుంది.

ప్రపంచ వ్యాప్తంగా సంవత్సరానికి సుమారు 6.3 కోట్ల మెట్రిక్ టన్నుల కొబ్బరి ఉత్పత్తి అవుతుంది. ఇండోనేషియా, ఫిలిప్పీన్స్, భారతదేశం మూడు ప్రధాన ఉత్పత్తి దారులు. వీటి లోనే ప్రపంచ ఉత్పత్తిలో 70 శాతం వస్తుంది. భారత దేశం రెండవ అతిపెద్ద ఉత్పత్తిదారు. 2023 గణాంకాల ప్రకారం దేశంలో 21 లక్షల హెక్టార్లకు పైగా కొబ్బరి సాగు విస్తరించి ఉంది. సంవత్సరానికి సుమారు 1.9 కోట్ల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి జరుగుతోంది. కేరళ ఒక్కదాని లోనే దేశీయ ఉత్పత్తిలో 40 శాతం వస్తుంది.



తమిళనాడు, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, ఒడిశా, పశ్చిమ బెంగాల్, గోవా కూడా ప్రధాన ఉత్పత్తి రాష్ట్రాలు. దేశ వ్యాప్తంగా సుమారు 20 కోట్ల ప్రజలు ప్రత్యక్ష, పరోక్షంగా కొబ్బరి ఆధారిత జీవనోపాధిపై ఆధారపడి ఉన్నారు.

కొబ్బరి ఉత్పత్తుల ద్వారా భారత దేశం ప్రతి సంవత్సరం వేల కోట్ల రూపాయల విదేశీ మారక ద్రవ్యాన్ని సంపాదిస్తోంది. కోయిర్ ఉత్పత్తులు, కొబ్బరి నూనె, ఎండు కొబ్బరి, కొబ్బరి నీటితో తయారైన పానీయాలు, హ్యాండ్‌క్రాఫ్ట్స్ ఎగుమతుల్లో ప్రధాన భాగం. కేవలం కోయిర్ ఉత్పత్తుల ద్వారానే 2022--23 ఆర్థిక సంవత్సరంలో సుమారు 4,340 కోట్ల రూపాయల ఎగుమతులు జరిగాయి. ఈ పరిశ్రమలో లక్షలాది మంది మహిళలు ఉపాధి పొందుతున్నారు.

అయితే కొబ్బరి పరిశ్రమకు సవాళ్లు తక్కువ కావు. దేశ వ్యాప్తంగా పంటలో 30 శాతం చెట్లు వయసు పైబడినవే. దిగుబడి తగ్గిపోవడం సహజం. కొత్తగా నాటే మొక్కలకు ప్రోత్సాహక పథకాలు అవసరం. కొబ్బరి చెట్లకు రూట్ విల్ట్, బ్లాక్ హెడ్, కీటకాల దాడి వంటి వ్యాధులు ఉత్పత్తిని గణనీయంగా తగ్గిస్తాయి. మార్కెటింగ్ సౌకర్యాల లేమి, శ్రామికుల కొరత రైతుల సమస్యలలో ముఖ్యమైనవి. ఒక చెట్టుపైకి ఎక్కి కాయలు కోయగల నైపుణ్యం కలిగిన శ్రామికులు రోజురోజుకూ తగ్గిపోతున్నారు. దీంతో రైతులు అధిక ఖర్చులు పెట్టాల్సి వస్తోంది.

ప్రపంచ కొబ్బరి దినోత్సవం ఈ సమస్యలను గుర్తించడానికి, వాటి పరిష్కార మార్గాలను చర్చించడానికి ఒక మంచి వేదిక. ప్రతి సంవత్సరం ప్రత్యేకమైన థీమ్ ప్రకటించి రైతుల ఆదాయాభివృద్ధి, వాతావరణ మార్పులకు అనుగుణంగా సాగు పద్ధతులు, సాంకేతికత వినియోగం, మార్కెట్ విస్తరణ వంటి అంశాలపై దృష్టి సారిస్తారు. కొబ్బరి పరిశ్రమ భవిష్యత్తు స్థిరంగా ఉండాలంటే పంట సంరక్షణ, నూతన ఆవిష్కరణలు, పరిశోధనలతో పాటు రైతులకు ఆర్థిక రక్షణ కల్పించాల్సిన అవసరం ఉంది.

ప్రపంచ కొబ్బరి దినోత్సవం కేవలం ఒక వేడుక మాత్రమే కాదు. ఇది జీవనానికి, ఆర్థికాభివృద్ధికి, ఆరోగ్యానికి, పర్యావరణ పరిరక్షణకు ప్రతీకగా నిలుస్తుంది. కోట్లాది మంది రైతుల కష్టానికి గౌరవం ఇవ్వడం, ఈ వనరును భావి తరాలకు కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత. ప్రకృతి మనకు ప్రసాదించిన ఈ కల్ప వృక్షాన్ని కాపాడు కోవడం ద్వారానే గ్రామీణాభివృద్ధి, స్థిరమైన జీవన విధానం సాధ్యమవుతుంది.

**-రామ కిష్టయ్య సంగన భట్ల**
**సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్**
**కాలమిస్ట్...9440595494**

# బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి అరెస్టు హేయమైన చర్య

- ఎన్. రామచందర్ రావు అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నాం
- బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజేష్ ఠాకూర్



**జమ్మికుంట, సెప్టెంబర్ 1 (సింగిడి):** తెలంగాణ బీజేపీ భవన్ ముందు కాంగ్రెస్ నాయకులు వ్యవహరించిన తీరు, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచందర్ రావు ని అరెస్టు చేయడాన్ని బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజేష్ ఠాకూర్ తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా సమస్యలను పరిష్కరించడంలో విఫలమై, ప్రశ్నించే ప్రతిపక్ష నాయకులు, కార్యకర్తల గొంతు నొక్కే ప్రయత్నం చేస్తోందని రాజేష్ ఠాకూర్ ఆరోపించారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షానికి ఉన్న హక్కులను కాలరాయడం, బీజేపీ నాయకులను అక్రమంగా అడ్డుకోవడం, అరెస్టులు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ అసహన వైఖరికి నిదర్శనమని ఆయన మండిపడ్డారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు ని అరెస్టు చేయడం ద్వారా బీజేపీ గొంతును నొక్కగలమని కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తే అది వారి భ్రమ మాత్రమేనని రాజేష్ ఠాకూర్ అన్నారు. ఒక నాయకుడిని అరెస్టు చేస్తే వందలాది మంది కార్యకర్తలు ముందుకు వస్తారని, బీజేపీ కార్యకర్తల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయడం కాంగ్రెస్ వల్ల కాదని స్పష్టం చేశారు. నల్లగొండలో బీజేపీ నాయకులు, కార్యకర్తలపై జరిగిన ఘటనలపై న్యాయం కోసం పోరాడుతున్న రాష్ట్ర అధ్యక్షుడిని అడ్డుకోవడం, అరెస్టు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ నియంతృత్వ ధోరణికి పరాకాష్ట అని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ బెదిరింపులకు, అక్రమ అరెస్టులకు బీజేపీ భయపడే ప్రసక్తే లేదని, ప్రజల కోసం బీజేపీ నిరంతరం పోరాడుతుందని రాజేష్ ఠాకూర్ స్పష్టం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక, ప్రజాస్వామ్య వ్యతిరేక చర్యలను ప్రజల ముందుకు తీసుకెళ్లి, ప్రతి సమస్యపై ప్రజల తరఫున పోరాటం చేస్తామని తెలిపారు. "బీజేపీ నాయకులను అరెస్టు చేసి ఉద్యమాలను ఆపలేరు.. అక్రమ కేసులు పెట్టి కార్యకర్తలను భయపెట్టలేరు. ప్రజాస్వామ్యాన్ని కాపాడే వరకు, ప్రజల సమస్యలకు పరిష్కారం లభించే వరకు బీజేపీ పోరాటం ఆగదు" అని రాజేష్ ఠాకూర్ హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ వైఖరిని ప్రజలు గమనిస్తున్నారని, సరైన సమయంలో ప్రజలే తగిన సమాధానం చెబుతారని ఆయన అన్నారు.

## విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీ



**జమ్మికుంట, సెప్టెంబర్ 1 (సింగిడి):** జమ్మికుంట మండలంలోని విలాసాగర్ ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు ప్రభుత్వం అందించిన ఏకరూప దుస్తులను గ్రామ సర్పంచ్ గరిగంటి శ్రీకాంత్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలో ప్రైవేట్ పాఠశాలల్లో కన్నా మెరుగైన విద్యాభ్యాసం లభిస్తుందని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచడానికి ఉపాధ్యాయులతో పాటు గ్రామస్తులు కూడా సహకార అందించాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్యతోపాటు విజ్ఞాన వినోద కార్యక్రమాలు అందిస్తున్నారని నాణ్యమైన పౌష్టిక ఆహారాన్ని ప్రభుత్వం అందిస్తుందని ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని మెరుగైన విద్యను అభ్యసించాలని సూచించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు రజాక్ పాషా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అన్ని సదుపాయాలను ప్రభుత్వం కల్పిస్తుందని మెరుగైన విద్యను విద్యార్థులకు అందించడం జరుగుతుందని విద్యాతో పాటు నాణ్యమైన పౌష్టిక ఆహారాన్ని అందిస్తూ భావితరాలకు మంచి పౌరులను తయారు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గణేష్ మాజీ వార్డు సభ్యులు రాచపల్లి వెంకటేష్ రైతు నాయకులు పోతరవేన సంపత్ పాల్గొన్నారు.

## వార సంత మార్పుతో ఆర్థికంగా నష్టపోతున్నాం



### అంగడిని పాత స్థలంలో జరపాలని వ్యాపారుల నిరసన

**జమ్మికుంట, సెప్టెంబర్ 1 (సింగిడి):** కరీంనగర్ జిల్లా జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొండూరు కాంప్లెక్స్ లో ప్రతి మంగళవారం వారసంతను నిర్వహించేవారు. ఇటీవల రెండు వారాల నుండి వారసంతను పాత వ్యవసాయ మార్కెట్ దారి వైపు మళ్ళించడంతో రైతులు వ్యాపారులు పాత స్థలంలోనే సంత నిర్వహించాలంటూ రోడ్డుపై బైఠాయించి నిరసనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ పాత స్థలంలో కాకుండా కొత్త స్థలంలో వారసంత నిర్వహించడం వల్ల తమకు వ్యాపారం సరిగా జరగడం లేదని స్థలం సైతం ఉండడం లేదంటూ వారు ఆవేదనను వ్యక్తం చేశారు. వారానికి ఒక్కసారి జరిపే సంతను ఎలాంటి ఇబ్బందులు జరగకుండా చూడాలంటూ వారు మున్సిపల్ అధికారులను విజ్ఞప్తి చేశారు. కాగా మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున స్వామి మాట్లాడుతూ దేవాలయ భూములకు సంబంధించిన విషయంలో హైకోర్టు తీర్పు ఉన్నందున వారసంతను మార్చడం జరిగిందని ప్రతి వ్యాపారికి తగిన స్థలము కేటాయించి వ్యాపారం జరిగేలా చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు.

## ఘనంగా కౌన్సిలర్ ఒగ్గు రమేష్ జన్మదిన వేడుకలు



**జమ్మికుంట: సెప్టెంబర్ 1 (సింగిడి):** జమ్మికుంట పట్టణంలోని 28వ వార్డు కౌన్సిలర్ ఒగ్గు రమేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. 28వ వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లింగంపెల్లి అన్వేష్ ఆధ్వర్యంలో స్థానిక శివాలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వార్డు ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఒగ్గు రమేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ ఒడితెల ప్రణవ్ బాబు ఆశయాల మేరకు పార్టీని బలోపేతం చేస్తూ, వార్డు ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందిస్తున్న ఒగ్గు రమేష్ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రజలు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు దిడ్డి రాము, పొన్నగంటి విష్ణు, యాట్ల సునీతఅశోక్, మాచర్ల రాజు, మహిళా కాంగ్రెస్ నాయకురాలు భాగ్యతో పాటు ముస్కీ వీర్రాజు, కృష్ణ,పుల్లూరి ప్రభాకర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## ఆప్యాయతకు నిలయంగా వృద్ధుల, దివ్యాంగుల వసతిగృహం

### మరింత మెరుగైన వసతులతో ఆహ్లాదకరంగా తీర్చిదిద్దాలి

జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా



**కరీంనగర్, సెప్టెంబర్1 (నినాదం):** కార్ఖానాగడ్డలోని ప్రభుత్వ వృద్ధులు, దివ్యాంగుల వసతిగృహాన్ని మరింత సుందరంగా, ఆహ్లాదకరంగా తీర్చిదిద్ది వారికి మెరుగైన వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా తెలిపారు. మంగళవారం సాయంత్రం వసతిగృహాన్ని సందర్శించిన కలెక్టర్ వృద్ధులు, దివ్యాంగులతో ఆప్యాయంగా మాట్లాడి వారి సమస్యలు, అవసరాలను అడిగి తెలుసుకున్నారు. అక్కడ అందుతున్న సౌకర్యాలు, ఎదురవుతున్న ఇబ్బందులపై ఆరా తీశారు. అనంతరం కొనసాగుతున్న ఆధునీకరణ, పెయింటింగ్ పనులను పరిశీలించి, గతంలో మంజూరైన నిధులతో చేపట్టిన పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వృద్ధులు, దివ్యాంగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. వసతిగృహాన్ని ఆహ్లాదకరమైన వాతావరణంతో సుందరంగా తీర్చిదిద్దడంతో పాటు వారి అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతులను మెరుగుపర్చాలని సూచించారు. మౌలిక వసతులు, మరమ్మతు పనుల కోసం రెండో దశలో మరిన్ని నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. ఇందుకు అవసరమైన ప్రతిపాదనలు, అంచనాలు సిద్ధం చేయాలని జిల్లా సంక్షేమ అధికారి ఎం. సరస్వతిని ఆదేశించారు. వసతిగృహం కేవలం నివాస ప్రదేశంగా కాకుండా వృద్ధులు, దివ్యాంగులకు ఆత్మీయత, భద్రత, సౌకర్యం కల్పించే వాతావరణంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ఎం. సరస్వతి, వార్డెన్ రాధిక, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో.. హై లెవెల్ బ్రిడ్జి పనులలో జాప్యం

### ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు



**జమ్మికుంట, సెప్టెంబర్ 1 (సింగిడి):** కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల కరీంనగర్ జిల్లా విలాసాగర్ మానేరు వాగు నుండి పెద్దపల్లి జిల్లా రూప్ నారాయణపేట వరకు నిర్మించే హై లెవెల్ నిర్మాణ పనులలో జాప్యం జరుగుతుందని ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. మంగళవారం జమ్మికుంట మండలంలోని విలాసాగర్ గ్రామానికి చెందిన సముద్రాల ప్రసాదాచార్యులు ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ విలాసాగర్ మానేరు నుండి రూపు నారాయణపేట వరకు 80 కోట్ల నిధులతో హై లెవెల్ వంతెన నిర్మించేందుకు శంకుస్థాపన పనులు చేయడం జరిగిందని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ పనిని వేగవంతం చేయాలని కాంట్రాక్టర్లకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని అన్నారు. శంకుస్థాపన జరిగిన నాటి నుండి నేటి వరకు కాంట్రాక్టర్ చేస్తున్న నిర్లక్ష్యం వల్ల పనులలో జాప్యం జరుగుతుందని పలుమార్లు కాంట్రాక్టర్కు నోటీసులు జారీ చేయడం జరిగిందన్నారు. ఇటీవల పెద్దపల్లిలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో సి ఈ వెంకటేశ్వర్లు ఈ ఎం సి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణ పనులను వేగవంతం చేయాలని సూచించినట్లు వెల్లడించారు. 18 నెల కాల వ్యవధిలో పూర్తిస్థాయిలో మానేరు వాగుపై హై లెవెల్ వంతెన నిర్మిస్తామని దీనివల్ల హుజురాబాద్ నియోజకవర్గం నుండి పెద్దపల్లి కి వచ్చే వారి కి ప్రయాణ ఇబ్బందులు తప్పనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా కేడీసీసీ బ్యాంక్ వైస్ చైర్మన్ పింగిలి రమేష్ , విలాసాగర్ సర్పంచ్ గరిగంటి శ్రీధర్, మాజీ సర్పంచ్ తిప్పారపు రాచపల్లి వెంకటేష్ సంపత్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## వేద పండితులు ప్రసాదాచార్యుల ఆకస్మిక మృతి బాధాకరం

### పెద్దపెల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు

### మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించిన ప్రభుత్వ విప్



**జమ్మికుంట, సెప్టెంబర్ 1 (సింగిడి):** జమ్మికుంట మండలంలోని విలాసాగర్ గ్రామానికి చెందిన వేద పండితులు సముద్రాల ప్రసాదాచార్యులు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న పెద్దపల్లి శాసనసభ్యులు ప్రభుత్వ విప్ సిహెచ్ విజయ రమణారావు మంగళవారం విలాసాగర్ గ్రామంలో ప్రసాదాచార్యుల దశదిన కర్మకు హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, జమ్మికుంట మండలం తో పాటు ఓదెల మండలంలోని పలు గ్రామాలలో ప్రసాదాచార్యుల కుటుంబం మొత్తం కూడా గ్రామాలలో పౌరోహిత్యం నిర్వహించే వారని మంచి చెడులకు వారు రావడం అందరికి అందుబాటులో ఉండి వారి సేవలను అందించడం మర్చిపోలేని సంఘటనలు అని అన్నారు. అలాంటి కుటుంబం నుండి వచ్చిన వేద పండితుడు ప్రసాదాచార్యులు అతి చిన్న వయసులోనే అనారోగ్యంతో మృతి చెందడం ఆ కుటుంబంతో పాటు మాకు తీరని లోటు అని పేర్కొన్నారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ఆ కుటుంబానికి అండగా ఉంటామని ఏ అవసరం ఉన్న తనను కలవాలని వారి కుటుంబ సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా కేడీసీసీ బ్యాంకు వైస్ చైర్మన్ పింగళి రమేష్ విలాసాగర్ గ్రామ సర్పంచ్ గరిగంటి శ్రీకాంత్ మాజీ సర్పంచ్ తిప్పారపు బాబురావు సముద్రాల కిషోరాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆక్స్‌ఫర్డ్ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు పారమిత ఉపాధ్యాయుడు

### గణితశాస్త్ర విభాగంలో జాతీయ తుది పోటీకి లలిత్ మోహన్ సాహు ఎంపిక



**కరీంనగర్, సెప్టెంబర్ 1(సింగిడి):** పద్మనగర్‌లోని పారమిత హెరిటేజ్ పాఠశాల సీనియర్ గణితశాస్త్ర ఉపాధ్యాయుడు, ప్రాజెక్ట్ హెడ్ లలిత్ మోహన్ సాహు ప్రతిష్ఠాత్మక ఆక్స్‌ఫర్డ్ ఇండియాస్ బెస్ట్ టీచర్స్ అవార్డ్స్--2026కు గణితశాస్త్ర విభాగంలో జాతీయ తుది పోటీకి ఎంపికయ్యారు. దేశవ్యాప్తంగా వచ్చిన వేలాది దరఖాస్తుల్లో ఆయన ప్రతిభను గుర్తించిన నిర్వాహకులు జాతీయ స్థాయిలో తొలి పది మంది ఉపాధ్యాయుల్లో ఒకరిగా ఎంపిక చేశారు. తెలంగాణ నుంచి ఈ విభాగంలో జాతీయ తుది పోటీకి ఎంపికైన ఏకైక ఉపాధ్యాయుడిగా సాహు నిలిచారు. సెప్టెంబర్ 4న ఢిల్లీ--ఎన్‌సీఆర్‌లోని శివ్ నాడార్ విశ్వవిద్యాలయంలో నిర్వహించనున్న తుది పోటీలో సాహు పాల్గొననున్నారు. ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయానికి చెందిన న్యాయనిర్ణేతల ముందు తాను రూపొందించిన వినూత్న బోధనా విధానం 'రిథమిక్ స్టెమ్'ను ప్రదర్శించనున్నారు. పోటీలో తొలి రెండు స్థానాల్లో నిలిచిన విజేతలకు యూకేలోని ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయంలో వారం రోజుల నివాస శిక్షణకు పూర్తి నిధులతో కూడిన ఉపకార వేతనం అందించనున్నారు. గణితం, విజ్ఞానశాస్త్రం, సంగీతాన్ని సమన్వయం చేసి రూపొందించిన 'రిథమిక్ స్టెమ్' విధానం ద్వారా క్లిష్టమైన అంశాలను విద్యార్థులకు సులభంగా, ఆసక్తికరంగా బోధిస్తున్నారు. ప్రాజెక్టు ఆధారిత అభ్యసనాన్ని ప్రోత్సహిస్తూ విద్యార్థుల్లో సృజనాత్మకత, పరిశోధనా దృక్పథం, సమస్య పరిష్కార నైపుణ్యాలను పెంపొందించేందుకు ఆయన కృషి చేస్తున్నారు. లలిత్ మోహన్ సాహు జాతీయ స్థాయి తుది పోటీకి ఎంపిక కావడంపై పారమిత విద్యాసంస్థల చైర్మన్ డా. ఇ. ప్రసాదరావు, డైరెక్టర్లు ప్రసూన, అనూకర్ రావు, రష్మిత, వినోద్ రావు, వి.యు.ఎం. ప్రసాద్, హన్మంతరావు, ప్రధానోపాధ్యాయులు గోపీకృష్ణ, బాలాజీ అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## ఘనంగా శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ రమేష్‌రెడ్డి జన్మదిన వేడుకలు

- ఉచిత రక్తదాన శిబిరం, వైద్య శిబిరం నిర్వహణ.. ఘనంగా సన్మానం



**కరీంనగర్, సెప్టెంబర్1(సింగిడి):** శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ ముద్దసాని రమేష్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. తిమ్మాపూర్‌లోని ఇంజనీరింగ్ కళాశాలలో ఉచిత రక్తదాన శిబిరం, వైద్య శిబిరాన్ని నిర్వహించారు. అనంతరం మిషన్ ఆసుపత్రి ఎదురుగా ఉన్న శ్రీ చైతన్య విద్యాసంస్థల ప్రాంగణంలో సిబ్బంది ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచి రమేష్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. రెడ్డి సంక్షేమ సంఘం జిల్లా జేఏసీ ఆధ్వర్యంలోనూ రమేష్ రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించారు. సంఘం జిల్లా జేఏసీ అధ్యక్షుడు సంధి తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రమేష్ రెడ్డి మాట్లాడుతూ, సంఘాలు, రాజకీయ పార్టీలకు అతీతంగా పనిచేస్తూ సమాజ సంక్షేమానికి కృషి చేయాలని సూచించారు. సంఘాన్ని మరింత బలోపేతం చేసేందుకు పారదర్శకంగా లెక్కల పరిశీలన నిర్వహించాలని అన్నారు. తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమాల్లో శ్రీ చైతన్య విద్యాసంస్థల సిబ్బంది, రెడ్డి సంక్షేమ సంఘం ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయండి

### మంత్రి శ్రీధర్ బాబును కలిసిన ప్రణవ్ మున్సిపల్ పాలకవర్గం

సానుకూలంగా స్పందించిన మంత్రి...



**జమ్మికుంట, సెప్టెంబర్ 1 (సింగిడి):** హుజురాబాద్ మున్సిపల్ అభివృద్ధికి నిధులు కేటాయించాలని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ ఆధ్వర్యంలో మంత్రి శ్రీధర్ బాబును హైదరాబాద్ లోని మినిస్టర్ క్వార్టర్స్ తన నివాసంలో కలిశారు హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ సుహాసిని,కౌన్సిలర్లు,కో ఆప్షన్ సభ్యులు..సానుకూలంగా స్పందించిన మంత్రి హుజురాబాద్ మున్సిపల్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని,దానికి తగ్గట్టుగా నిధులు కేటాయిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా పాలకవర్గాన్ని మంత్రి అభినందించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మున్సిపల్ పాలకవర్గం పాల్గొన్నారు.

## జాతీయ పోషక వారోత్సవాలు

### మధురమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు



**జమ్మికుంట, సెప్టెంబర్ 1 (సింగిడి):** హుజురాబాద్ పట్టణానికి చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ మొదటి వారము పోషకాహార వారోత్సవాలు సందర్భంగా విద్యార్థులలో పోషక ఆహారంపై అవగాహన పెంచేందుకు జమ్మికుంట మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ హై స్కూల్ లో చదువుతున్న విద్యార్థులకు సమతుల ఆహారం – ఆరోగ్యకర జీవితం అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన మొదటి ఐదుగురు విద్యార్థులకు బహుమతులను ట్రస్టు నిర్వాహకులు సామాజిక కార్యకర్త డాక్టర్ గంగిశెట్టి జగదీశ్వర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవరకొండ సతీష్ చేతుల మీదుగా విద్యార్థులకు శంకర్ నారాయణ డిక్షనరీలను అందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ మన ఆరోగ్యానికి అసలైన బలము మనం తీసుకునే పోషకాహారం వల్ల లభిస్తుందని ,కడుపు నిండడమే కాకుండా శరీరానికి అవసరమగు పోషకాలు అందడమే ముఖ్యమన్నారు. పిల్లల ఎదుగుదల, పెద్దల ఆరోగ్యానికి పోషకాలు అవసరం అని, రుచి కోసం కాకుండా రోగ నిరోధక శక్తిని పెంచే ఆహారము తీసుకోవాలని తెలిపారు. వ్యాసరచన పోటీల్లో ప్రతిభ కనబరిచిన హర్షిత, ఆశ్రిత, సహస్ర, లిఖిత, మోక్షాజ్ఞ ఉపాధ్యాయ బృందం అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# ఎంపీ నిధుల వినియోగంపై దుష్ప్రచారం సరికాదు

- రూ.17.50 కోట్లలో రూ.16.47 కోట్లతో పనులు పురోగతిలో ఉన్నాయి
- 94.1 శాతం నిధులు వినియోగం
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్



**కరీంనగర్, సెప్టెంబర్1(సింగిడి ):** ఎంపీ లాడ్స్ నిధులను ఎంపీలు పూర్తిగా వినియోగించుకోవడం లేదంటూ 'ఎంపవర్డ్ ఇండియన్' సంస్థ విడుదల చేసిన నివేదిక వాస్తవాలకు దూరంగా ఉందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. ఎంపీల ప్రతిపాదనలు, కలెక్టర్ల ఆమోదం, వివిధ శాఖల కార్యాచరణ, పనుల అమలు వంటి దశలను పరిగణనలోకి తీసుకోకుండా ఎంపీలపై ఆరోపణలు చేయడం సరికాదన్నారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గానికి 18వ లోక్‌సభకు సంబంధించి రూ. 17.50 కోట్ల ఎంపీ లాడ్స్ నిధులు కేటాయించగా, ఇప్పటికే రూ. 16.47 కోట్లతో పనులు వివిధ దశల్లో పురోగతిలో ఉన్నాయని తెలిపారు. గత మూడేళ్లలో కమ్యూనిటీ హాళ్లు, బోర్‌వెల్లు, హైమాస్ట్ లైట్లు, సీసీ రోడ్ల నిర్మాణానికి ప్రజల విజ్ఞప్తుల మేరకు 627 ప్రతిపాదనలు కలెక్టర్లకు పంపినట్లు చెప్పారు. వీటిలో 82.29 శాతం పనులకు ఇప్పటికే ఆమోదం లభించిందని, మిగిలినవి ప్రక్రియలో ఉన్నాయని వివరించారు. 16వ లోక్‌సభ సభ్యుడిగా బోయినపల్లి వినోద్ కుమార్ హయాంలో వినియోగం కాని రూ. 2.50 కోట్లను కూడా తాను ఖర్చు చేసినట్లు బండి సంజయ్ తెలిపారు. ఎంపీ లాడ్స్ నిధులు స్థానిక సమస్యల పరిష్కారానికి సరిపోవడం లేదని, వాటిని పెంచాలని ఎంపీలు ఎప్పటి నుంచో కేంద్రాన్ని కోరుతున్నారని పేర్కొన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగియడానికి ఇంకా ఏడు నెలల సమయం ఉన్నప్పటికీ తన వద్ద ఎంపీ లాడ్స్ నిధులు మిగలలేదని, అన్ని ప్రతిపాదనలను సంబంధిత జిల్లాల కలెక్టర్లకు పంపినట్లు తెలిపారు. అదనంగా ప్రజా సమస్యల పరిష్కారానికి కార్పొరేట్ సామాజిక బాధ్యత నిధులను సేకరించి వినియోగిస్తున్నామని చెప్పారు. ఎంపీ లాడ్స్ నిధుల కేటాయింపు నుంచి పనుల పూర్తివరకు ప్రతి దశలోని వాస్తవాలను పరిగణనలోకి తీసుకుని నివేదికలు రూపొందించాలని బండి సంజయ్ కోరారు. ఎంపీల గౌరవాన్ని దెబ్బతీసేలా ఏకపక్ష ప్రచారం చేయడం సరికాదని స్పష్టం చేశారు.

# ప్రజావాణి దరఖాస్తులపై మండల స్థాయి అధికారులతో సమీక్ష నిర్వహిస్తాం

- జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్

**నల్లగొండ ప్రతినిధి సెప్టెంబర్ 1 (సింగిడి):** ఇకపై ప్రజావాణి దరఖాస్తులతో పాటు, వివిధ పథకాల అమలుపై మండల ప్రత్యేక అధికారులతో ప్రతి సోమవారం లేదా మంగళవారం సమావేశం నిర్వహిం చనున్నట్లు జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ తెలిపారు. స్థానిక జిల్లా కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ సమావేశం అనంతరం ఎంఎస్ ఓ లు మండల స్థాయిలో తహసిల్దార్, ఎంపీడీవో, మండలాధికారులు, మున్సిపల్ కమిషనర్ తదితరులతో సమావేశం నిర్వహించి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలుపై వారాంతంలోగా నివేదిక సమర్పించాల్సి ఉంటుందని చెప్పారు. జిల్లా ,మండల, డివిజన్ సాయి ప్రజావాణిలలో వచ్చే ఫిర్యాదులపై ఇకపై ప్రత్యేకంగా సమీక్షించనున్నట్లు ఆయన తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం కలెక్టర్ కార్యాలయంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించిన అనంతరం పింఛన్లకు సంబంధించిన దరఖాస్తుల ప్రక్రియను వెంటనే పూర్తిచేయాలని, ఒకవేళ ఎవరైనా ఆన్లైన్ చేయకుండా భౌతికంగా దరఖాస్తులు ఇచ్చినట్లయితే వెంటనే ఆన్లైన్ చేయించాలని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మూడు రోజుల్లో జిల్లాలోని అన్ని మండలాలలో పాఠశాల విద్యార్థులకు యూనిఫార్మ్ పంపిణీ చేయాలన్నారు. ప్రతి పాఠశాలలో ఇద్దరు టైలర్లు, రెండు మిషన్లు ఏర్పాటు చేసి విద్యార్థులకు దుస్తులు సరిపోనట్లయితే ఆల్ట్రేషన్ చేయించి ఇవ్వాలని చెప్పారు. త్వరలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి నల్గొండ జిల్లాకు వచ్చే అవకాశం ఉన్నందున అన్ని శాఖల అధికారులు వారి శాఖకు సంబంధించిన నివేదికలను సిపిఓ కు సమర్పించాలని, అంతేకాక జిల్లా నివేదికతో పాటు, నకిరేకల్ నియోజకవర్గానికి సంబంధించిన నివేదికను ప్రత్యేకంగా రూపొందించి సమర్పించాలని, ఆయా శాఖల అధికారులు ఎప్పటిలాగే వారి శాఖల ద్వారా చేసే ఏర్పాట్లను ఎలాంటి పొరపాట్లు లేకుండా చేయాలని అన్నారు. జిల్లాలో రీసర్వే నిర్వహిస్తున్న గ్రామాలలో అన్ని ప్రభుత్వ శాఖలకు సంబంధించిన సంస్థలు, భూములు, ఆస్తులను డీమార్కు చేయించుకోవాలని, ఇది ఆయా శాఖల బాధ్యత అని అన్నారు. సెప్టెంబర్ 1న దేవరకొండలో యు డి ఐ డి కేంద్రాన్ని ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా ఆసుపత్రుల సమన్వయకర్త డాక్టర్ మాతృ నాయక్ ను ఆదేశించారు. ప్రముఖులు, వివిఐపి ల ద్వారా వచ్చే లేఖలు, అలాగే దరఖాస్తులపై జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి వాటిని పరిష్కరించాలని ,పరిష్కరించిన విషయాన్ని సంబంధిత ప్రజాప్రతినిధితో పాటు, దరఖాస్తుదారులకు తెలియజేయాలని చెప్పారు. రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి, డిఆర్ఓ దశరథ్ ,డి ఆర్ డి ఓ శేఖర్ రెడ్డి ,శిక్షణ సహాయ కలెక్టర్ శ్రీకాంత్ రెడ్డి, తదితరులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించారు.



## సహచర ఉద్యోగికి సన్మానం



**సూర్యాపేట ప్రతినిధి, సెప్టెంబర్ 1 (సింగిడి):** సూర్యాపేట పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో కంప్యూటర్ ఆపరేటర్గా విధులు నిర్వహిస్తున్న దేవులపల్లి చందు రష్యా దేశంలోని లింక్ సాఫ్ట్వేర్ కంపెనీలో ఉద్యోగం పొందడంతో సోమవారం కళాశాల ప్రిన్సిపాల్ కెప్టెన్ ప్రొఫెసర్ వి. వెంకటేశులు పూర్వ విద్యార్థి సంఘం అధ్యక్షుడు కర్నాటి కిషన్, ఎస్టేట్ ఆఫీసర్ మూర్తి అధ్యాపకులతో కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంకితభావం నియమ నిబంధనలతో సేవ చేసే ఏ ఉద్యోగి కైనా గుర్తింపు లభిస్తుందని అన్నారు. రష్యా దేశంలో ఉద్యోగం నిమిత్తం వెళుతున్న సంతోషంగా ఉందని అదేవిధంగా తమ కళాశాల నుండి వెళ్లిపోతుండడంతో అంతే బాధాకర విషయమని తెలిపారు. భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు అనంతరం పుష్పగుచ్ఛం అందజేసి శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎంఎస్ఆర్ శాస్త్రి ఎగ్జామినేషన్ బ్రాంచ్ కోఆర్డినేటర్ శ్రీమతి కవిత విజయలక్ష్మి, సుఖేష్ చక్రవర్తి, వడ్డానం శ్రీనివాస్, నరేష్ నలిని రజిత మాధవి ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## రాజుపేటలో మెగా రక్తదాన శిబిరం విజయవంతం

నేస్తం సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం



**ములుగు ప్రతినిధి, సెప్టెంబర్ 1 (సింగిడి):** మంగపేట మండలం రాజుపేట రైతు వేదికలో నేస్తం సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని ఘనంగా నిర్వహించారు. శిబిరంలో ఏటూరునాగారం ప్రభుత్వ బ్లడ్ సెంటర్ సిబ్బంది పాల్గొని రక్తదాతల నుండి రక్తాన్ని సేకరించారు. రక్తదాతలు అధిక సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా రక్తదానం చేశారు. రక్తదానం చేసిన దాతలకు మంగపేట మండల శ్రేయద ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ చేశారు. ఈ శిబిరం ఏర్పాటుకు తుమ్మల బెనర్జీ, కొమరం డాక్టర్ సుమతి మోహన్, బొప్పన జ్యోతి, యెల్లబోయిన రాకేష్ తదితరులు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా నేస్తం సేవా ట్రస్ట్ ప్రతినిధి అమిర్ మాట్లాడుతూ... రక్తదానం చేయడం ద్వారా ఆపదలో ఉన్నవారి ప్రాణాలను కాపాడవచ్చని, ప్రతి ఒక్కరూ రక్తదానానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి శ్రీ రామకృష్ణ సేవా ట్రస్ట్ చైర్మన్, బీఆర్ఎస్ యూత్ జిల్లా నాయకులు బాడిశ నాగ రమేష్ హాజరయ్యి రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసిన నేస్తం సేవ ట్రస్ట్ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో శ్రేయద ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు గొప్ప సమ్మారావు, ప్రధాన కార్యదర్శి చెంచయ్య, ఏటూరునాగారం బ్లడ్ బ్యాంక్ సిబ్బంది నిర్మల, మురళి, వైష్ణవ్, అటెండర్ సంపత్, జై భీమ్ రామ్ మోహన్, మంగపేట మండల వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ సభ్యులు జానపట్ల జయరాజు, గడ్డం ప్రశాంత్, ఉగ్గుమల్ల గణేష్ , బోడ ప్రవీన్, స్థానిక యువకులు దితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రికి పాలిటెక్నిక్ విద్యార్థుల పోస్టు కార్డులు



**సూర్యాపేట ప్రతినిధి సెప్టెంబర్ 1 (సింగిడి):** శక్తి స్కీం జీవో నెంబర్ 97 ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ జిల్లా కేంద్రంలోని పోస్ట్ ఆఫీస్ వద్ద పాలిటెక్నిక్ విద్యార్థులు భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పోస్టు కార్డులను పంపించారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్వి నాయకులు బంటు సందీప్ మాట్లాడుతూ పాలిటెక్నిక్ విద్యార్థుల ను ఇబ్బంది గురిచేసే విధంగా ప్రభుత్వం తీసుకున్న శక్తి స్కీమ్ ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పోస్ట్ కార్డుల ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తమ సమస్యలను పోస్టల్ కార్డుల ద్వారా తెలియజేశామని అన్నారు. విద్యార్థుల ప్రయోజనాలకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకోవాలని ప్రభుత్వం స్పందించేంతవరకు విద్యార్థుల తరఫున ప్రజాస్వామ్య పద్ధతిలో పోరాటాలను కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి విభాగం నాయకులు ఉదయ్, పడిదల నవనీత్, వినయ్, వంశీ,సాయి, చామకూరి మహేందర్, వెంకట్, అభి పాల్గొన్నారు.

# భూముల రీ సర్వే వివరాలను పకడ్బందీగా నమోదు చేయాలి

- హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి



**హన్మకొండ, సెప్టెంబర్ 1 (సింగిడి):** హనుమకొండ జిల్లాలోని గ్రామాలలో చేపట్టిన భూ రీ సర్వే వివరాలను పకడ్బందీగా నమోదు చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని భూములు కొలతలు శాఖ కార్యాలయంలో జిల్లాలోని 70 గ్రామాలలో చేపట్టిన రిసర్వే వివరాలను సాఫ్ట్వేర్ లో నమోదు చేస్తుండగా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా భూముల రీ సర్వే ను 5 దశల్లో చేపట్టిన వివరాలను భూములు, కొలతలు శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ నూర్ సింగ్, డీఐ సారంగపాణి తెలిపారు. రీసర్వే లో ముందుగా గ్రామ సరిహద్దు నిర్ధారణకు సర్వే, గ్రామకంతం సరిహద్దుల సర్వే, ప్రభుత్వ కాలువలు రోడ్లు శిఖం భూముల సర్వే, ప్రభుత్వ ఆస్తులు, పాఠశాలలు, ఆసుపత్రులు, అసన్ చేసిన భూముల రీ సర్వే, పట్టాదారు భూముల రీ సర్వేను చేపట్టినట్లు కలెక్టర్ కు వివరించారు. ఈ సర్వే కు సంబంధించి డేటాను సాఫ్ట్వేర్ లో క్షేత్రస్థాయిలో భూముల రీ సర్వే వివరాలను, ల్యాండ్ పార్సల్ మ్యాప్స్( ఎల్పిఎం) సిద్ధం చేస్తున్నారా అని కలెక్టర్ అడిగారు. రైతుల వారీగా పాలిగన్ మ్యాప్ ల నమోదు చేస్తుండగా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... భూముల రీ సర్వే సమగ్ర వివరాలను ఎలాంటి లోటుపాట్లు లేకుండా పకడ్బందీగా నమోదు చేయాలన్నారు. ఈ సందర్భంగా సర్వేయర్లు స్టాలిన్, విజయ్, సుజాత, తదితరులు ఉన్నారు.

# 1000 రోజుల కాంగ్రెస్ ప్రభుత్వం దగా పాలన

- మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి



**భూపాలపల్లి, సెప్టెంబర్ 1 (సింగిడి):** 1000 రోజుల కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం యొక్క దగా పాలనపై సెప్టెంబర్ రెండవ తారీకు నుండి బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 1000 రోజుల దాగా పాలనపై బిఆర్ఎస్ సమ్మర్ బేరి కార్యక్రమం పై నిర్వహించిన విలేకరుల సమావేశంలో పాల్గొన్న భూపాలపల్లి మార్చి ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి మరియు భూపాలపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షురాలు గండ్ర జ్యోతి, రమణారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ముందు తెలంగాణ ప్రజలకు 6గ్యారెంటీలు,420 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని, అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే అన్ని హామీలను అమలు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం నేడు 1000 రోజుల పాలన పూర్తి చేసుకున్నప్పటికీ అనేక హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. నాడు కాంగ్రెస్ నాయకులు స్వయంగా 6 గ్యారెంటీల కార్డులను ముద్రించి ప్రజలకు అందజేస్తూ, ఈ కార్డులు జాగ్రత్తగా దాచుకోవాలని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో హామీలన్నింటిని అమలు చేస్తామని భరోసా ఇచ్చారని గుర్తు చేశారు. ఆ మాటలలో నమ్మి తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి అధికారంలోకి తీసుకు వచ్చారని తెలిపారు. రాష్ట్ర జనాభాలో సగభాగం ఉన్న మహిళలను ఆకట్టుకోవడానికి ప్రతి మహిళకు నెలకు రూ. 2500 ఆర్థిక సహాయం అందిస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని, కానీ నేటికీ ఆ హామీ అమలుకు నోచుకోలేదని విమర్శించారు. అదేవిధంగా గత బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన కళ్యాణ లక్ష్మి పథకానికి అదనంగా తులం బంగారం అందిస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని, కానీ ఆ హామీ పరిస్థితి ఏమిటో ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు ప్రస్తుతం అందిస్తున్న పెన్షన్లు రూ. 4000లకు పెంచుతామని ఎన్నికల సమయంలో కాంగ్రెస్ నాయకులు హామీ ఇచ్చారని తెలిపారు. కానీ ప్రభుత్వం ఏర్పడి దాదాపు వెయ్యి రోజులు పూర్తవుతున్న పెన్షన్ పెంపు ఆమె అమలుకు నోచుకోలేదని అన్నారు. ప్రభుత్వం స్ప్రా యూరియా సరఫరా, సాగునీరు, వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్ వంటి అంశాల్లో రైతాంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుందని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులకు 24 గంటలు నాణ్యమైన విద్యుత్ అందించామని, కానీ ప్రస్తుతం వ్యవసాయ విద్యుత్ సరఫరా పై రైతుల్లో అనేక సందేహాలు, ఆందోళనలు ఉన్నాయని పేర్కొన్నారు. తెలంగాణను సస్యశ్యామలం చేయాలనే లక్ష్యంతో నిర్మించిన సాగునీటి ప్రాజెక్టులను రాజకీయ ప్రయోజనాల కోసం విమర్శలకు గురిచేస్తున్నారని ఆరోపించారు. ప్రాజెక్టుల మరమ్మత్తులు, నీటి నిల్వ వంటి అంశాలపై ప్రభుత్వ స్పష్టమైన నిర్ణయాలు తీసుకొని రైతులకు ప్రయోజనం కలిగించే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో రైతన్న యూరియా కొత్త సాగునీటి సమస్యలు, భూముల నిషేధిత జాబితా వంటి అనేక సమస్యలను ఎదుర్కొంటుందని తెలిపారు. నిరుద్యోగ యువతకు భృతి ఇస్తామని, ప్రతి సంవత్సరం పెద్ద ఎత్తున ఉద్యోగాలు భర్తీ చేస్తామని కాంగ్రెస్ ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిందని అన్నారు. కానీ నేటికీ నిరుద్యోగ యువత ఆశించిన స్థాయిలో ఉద్యోగాల భర్తీ జరగలేదని విమర్శించారు. విద్యార్థులకు సంబంధించిన ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు చెల్లించకపోవడం వల్ల పేద, మధ్యతరగతి విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. విద్య పూర్తి చేసుకున్న విద్యార్థులు టీసీలు ఇతర ధృవపత్రాల కోసం కళాశాలలకు వెళ్లినప్పుడు ఫీజు బకాయిల సమస్యల కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితి ఉందని తెలిపారు. సింగరేణి కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని, సింగరేణి కార్మికులకు ఎన్నికల సమయంలో అనేక హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటి అమలుపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మెడికల్ బోర్డుల ద్వారా అనేకమంది కార్మిక కుటుంబాలకు ఉపాధ్య అవకాశాలు కల్పించామని, ప్రస్తుతం ఆ ప్రక్రియలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిఆర్ఎస్ నాయకులు, కౌన్సిలర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ వెయ్యి రోజుల వైఫల్య పాలనపై బీఆర్ఎస్ సమరభేరి

- మంగపేటలో ముఖ్య కార్యకర్తల సమావేశం
- సెప్టెంబర్ 2 నుంచి 8 వరకు నిరసనలకు పిలుపు



**ములుగు ప్రతినిధి, సెప్టెంబర్ 1 (సింగిడి):** బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల వైఫల్య పాలనను ఎండగట్టేందుకు బీఆర్ఎస్ పార్టీ సమరభేరి మోగించింది. ఇందులో భాగంగా సెప్టెంబర్ 2 నుంచి 8వ తేదీ వరకు నిర్వహించనున్న నిరసన కార్యక్రమాలను విజయవంతం చేయాలని ములుగు నియోజకవర్గ ఇంచార్జ్ బడే నాగజ్యోతి, ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు పిలుపునిచ్చారు.
ఈ మేరకు మంగపేట మండలంలో బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. మండల పార్టీ మాజీ అధ్యక్షులు కుడుముల లక్ష్మీనారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**కాంగ్రెస్ హామీల అమలులో విఫలం**

ఈ సందర్భంగా కుడుముల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తవుతున్నా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ఎన్నికల సమయంలో ప్రకటించిన ఆరు గ్యారెంటీలు, 420 హామీలను అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రతి గడపకు తీసుకెళ్లి ప్రజలకు వివరించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 2 నుంచి 8వ తేదీ వరకు మండలంలోని ప్రతి గ్రామంలో నిరసన కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించి, ప్రజల తరపున ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని సూచించారు. బీఆర్ఎస్ శ్రేణులు ఐక్యంగా పనిచేసి కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి గుండేటి రాజు యాదవ్, మల్లూరు దేవస్థానం మాజీ చైర్మన్ నూతిలకంటి ముకుందం, జిల్లా సీనియర్ నాయకులు చిలకమర్రి రాజేందర్, పప్పు వెంకటరెడ్డి, చీకుర్తి సుధాకర్, చల్లగురుగుల తిరుపతి, యాదండ్ల రాజయ్య, దంతనపల్లి నరేందర్, అయూబ్, ఇంతేహాస్ భూట్టు, గ్రామ కమిటీ మాజీ అధ్యక్షులు నూనె లింగయ్య, ఉడుగుల శ్రీనివాస్ యాదవ్, రావుల రమణ, రొడ్డ సుదర్శన్, శ్రీను, పీఏసీఎస్ డైరెక్టర్ అచ్చ సత్యనారాయణ, మండల మహిళా మాజీ అధ్యక్షురాలు గోస్కుల లక్ష్మి, కాటూరి సుగుణ, జెట్టి లక్ష్మి, యూత్ నాయకులు కేక్కం జగదీష్, రవి, భాస్కర్, సోషల్ మీడియా వారియర్స్ బీసా సాంబయ్య, గుడివాడ శ్రీహరి, కుమార్ స్వామి, జాడి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సర్వే నంబర్ 287లో భూ పరిహారంపై విచారణ జరపాలి



**చింతపల్లి, సెప్టెంబర్ 1 (సింగిడి):** మండలం లోని నసర్లపల్లి గ్రామంలో సర్వే నంబర్ 287లో భూసేకరణ, భూనిర్వాసితులకు పరిహారం చెల్లింపుల్లో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ గ్రామానికి చెందిన కోడిదాల శ్రీను అధికారులకు ఫిర్యాదు చేశారు. మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఫిర్యాదులో పేర్కొన్న వివరాల ప్రకారం నసర్లపల్లి గ్రామంలోని సర్వే నంబర్ 287లో ప్రభుత్వ భూమి ఉందని, ముంపు ప్రాంతాల కోసం భూ సేకరణలో భాగంగా అధికారులు భూమిని సేకరించినట్లు తెలిపారు. ఈ క్రమంలో రికార్డుల్లో భూమి లేని కొంతమందికి కూడా పరిహారం చెల్లించినట్లు ఆరోపించారు. అదేవిధంగా పహాణీలు, ఇతర రెవెన్యూ రికార్డుల్లో భూమి వివరాలు లేని వారికి పాసుపుస్తకాల్లో అక్రమంగా పట్టాలు కల్పించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. సుమారు 10 నుంచి 15 ఎకరాల భూమికి సంబంధించి అనుమానాస్పద లావాదేవీలు జరిగినట్లు ఆరోపిస్తూ, మొత్తం వ్యవహారంపై సమగ్ర విచారణ చేపట్టాలని కోరారు. సర్వే నంబర్ 287లోని మొత్తం భూమికి రీ-సర్వే నిర్వహించి, అక్రమంగా జారీ చేసిన పట్టాలను గుర్తించి తొలగించాలని, అక్రమ పట్టాదారులకు సహకరించిన వారితో పాటు తప్పుగా సర్వే నిర్వహించిన అధికారులు, పరిహారం చెల్లింపుల్లో అవకతవకలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని శ్రీను అధికారులను కోరారు. ఈ సందర్భంగా తాసిల్దార్ పండాల విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వ భూమిని నిర్లక్ష్యం చేసిన వారిపై సమగ్రంగా విచారణ జరిపిస్తామని, అదేవిధంగా పరిహారం చెల్లింపులో అవకతవకలు జరిగినట్లు ఆరోపణలు రావడం పట్ల విచారణ జరిపిస్తామని, ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు తెలియజేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సుజాత మాట్లాడుతూ రెవెన్యూ కు సంబంధించిన నాలుగు దరఖాస్తులు మాత్రమే ప్రజావాణిలో వచ్చినట్టు తెలిపారు . ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# చేయూత పింఛన్ దరఖాస్తుల ప్రక్రియను వేగవంతం చేయాలి




- సెప్టెంబర్ 15లోగా దరఖాస్తుల స్వీకరణ, ఆన్‌లైన్ నమోదు పూర్తి చేయాలి
- నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్

**కరీంనగర్, సెప్టెంబర్ 1(సింగిడి ):** రాష్ట్ర ప్రభుత్వం చేయూత పింఛన్ దరఖాస్తుల స్వీకరణకు సెప్టెంబర్ 15 వరకు పొడిగించిన గడువులోగా దరఖాస్తుల స్వీకరణ, ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని కరీంనగర్ నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ వార్డు అధికారులను ఆదేశించారు. మంగళవారం నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో వివిధ విభాగాల అధికారులు, వార్డు అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో ఎస్ఐఆర్, చేయూత పింఛన్లు, ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన పనుల పురోగతిని వార్డుల వారీగా సమీక్షించారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను పూర్తి చేసి, ఎంపికైన వారికి మంజూరు పత్రాలు అందజేసి గృహ నిర్మాణాలు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. చేయూత పింఛన్ల ప్రక్రియలో భాగంగా మరణించిన లబ్ధిదారులను పూర్తిస్థాయిలో గుర్తించి వివరాలను త్వరగా అందించాలని ఆదేశించారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో నోటీసుల పంపిణీ, విచారణ ప్రక్రియను కూడా నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు.

# బీఆర్ఎస్‌లో చేరిన 3వ వార్డు ఖలీల్ అనుచరవర్గం



**మిర్యాలగూడ, సెప్టెంబర్ 1 (సింగిడి):** మిర్యాలగూడ పట్టణంలోని 3వ వార్డుకు చెందిన ఖలీల్ తన అనుచరులు, మద్దతుదారులతో కలిసి మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు ఆధ్వర్యంలో భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీలో చేరారు. రానున్న రోజుల్లో పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ సమిష్టిగా కృషి చేయాలని నల్లమోతు భాస్కర్ రావు గారు సూచించారు. 3వ వార్డులో బీఆర్ఎస్ పార్టీకి మరింత ప్రజాదరణ తీసుకురావడంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని నూతనంగా పార్టీలో చేరిన నాయకులు, కార్యకర్తలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి అన్నబీమోజు నాగార్జున చారి డ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎండి. ఇలియాస్ ఖాన్ ఖలీల్‌తో పాటు ఆయన అనుచరులకు గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. బీఆర్ఎస్ పార్టీ సిద్ధాంతాలు, ప్రజా సంక్షేమం కోసం పార్టీ చేసిన అభివృద్ధి కార్యక్రమాల పట్ల ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు .

# అంగన్వాడీ కొలువులకు సెప్టెంబర్ 3న ఇంటర్వ్యూలు



**చింతపల్లి, సెప్టెంబర్ 1 (సింగిడి):** మండలంలోని వివిధ అంగన్వాడీ కేంద్రాల్లో ఖాళీగా ఉన్న అంగన్వాడీ టీచర్, హెల్పర్ పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల్లో అర్హత సాధించిన వారికి సెప్టెంబర్ 3న ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు స్థానిక సిడిపిఓ. సక్కుబాయి తెలిపారు. మండల కేంద్రంలోని ఐసిడిఎస్ కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ మండలంలోని నసర్లపల్లి-2, బాలాజీ తండ, కిష్టరాంపల్లి-I వర్కాల-I ఎం.మల్లేపల్లి, సాయిరెడ్డిగూడెం, కురంపల్లి-2, కురంపల్లి-I పి.కె.మల్లేపల్లి అంగన్వాడీ కేంద్రాల్లో ఖాళీగా ఉన్న మొత్తం 10 అంగన్వాడీ ఉపాధ్యాయ పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల్లో అర్హులైన వారికి ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు చెప్పారు. అదేవిధంగా గాసిరాం తండ, దేన్య తండ, రెడ్డి నాయక్ తండ, బాలాజీ తండ, దేవుల తండ, ఎర్రమట్టి తండ, ప్రశాంతిపురి తండ అంగన్వాడీ కేంద్రాల్లో ఖాళీగా ఉన్న మొత్తం 7 అంగన్వాడీ హెల్పర్ పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అర్హులైన అభ్యర్థులకు కూడా ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

**సెప్టెంబర్ 3న ఇంటర్వ్యూలు :**

అర్హులైన అభ్యర్థులకు సెప్టెంబర్ 3న ఉదయం 9.00 గంటలకు దేవరకొండ ఎంపీడీవో కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ఆమె వెల్లడించారు. ఇంటర్వ్యూకు హాజరు కావాల్సిన అర్హులైన అభ్యర్థులకు ఇప్పటికే కాల్ లెటర్లు అందజేసినట్లు తెలిపారు. అభ్యర్థులు తమకు అందిన కాల్ లెటర్‌లో సూచించిన వివరాలను పూర్తిగా పరిశీలించుకొని, అందులో పేర్కొన్న అవసరమైన ధ్రువపత్రాలను వెంట తీసుకురావాలని ఆమె సూచించారు. నిర్ణీత సమయానికి దేవరకొండ ఎంపీడీవో కార్యాలయానికి హాజరై ఇంటర్వ్యూలో పాల్గొనాలని ఆమె కోరారు . ఆమె వెంట సూపర్వైజర్ లక్ష్మీ ప్రసన్న, తదితరులున్నారు.

# నల్లగొండ పట్టణ సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తా..

కార్పొరేషన్ మేయర్ చైతన్య శ్రీనివాస్ రెడ్డి



**నలగొండ ప్రతినిధి, సెప్టెంబర్ 1 (సింగిడి):** నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ లోని అన్ని వార్డుల అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి అన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ ఎన్నికల వరకే పార్టీలు అని.. ఆ తర్వాత పార్టీలకు అతీతంగా అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సహకారంతో నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ ను అన్ని విధాలుగా అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. తనుకు ఏ డివిజన్ పై వివక్షత లేదని అన్ని డివిజన్ లను అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రతిరోజు ఒక వార్డును సందర్శించి ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. కార్పొరేషన్ లో అన్ని డివిజన్లలో వందల రూపాయలతో మిగిలిన సిసి రోడ్డు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు జరుగుతున్నా యన్నారు. తాగునీటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారుడివిజన్ లలో ఏ సమస్యలు ఉన్నా సమావేశం దృష్టికి, తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరించడం జరుగుతుందని స్పష్టం చేశారు. సమావేశంలో కార్పొరేటర్లు. మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిరోజూ రెండు కివీ పండ్లు తింటే.!





నేటి ఉరుకుల పరుగుల జీవితం, మారిన ఆహారపు అలవాట్ల వల్ల మలబద్ధకం, గ్యాస్ వంటి జీర్ణ సమస్యలు ఇంటింటికీ సాధారణమైపోయాయి. ఈ సమస్యల నుండి ఉపశమనం పొందడానికి చాలామంది రకరకాల మందులు వాడుతుంటారు. అయితే వీటన్నింటికంటే ప్రతిరోజూ రెండు కివీ పండ్లు తినడం వల్ల అద్భుతమైన ఫలితాలు ఉంటాయని తాజా వైద్య పరిశోధనలు వెల్లడిస్తున్నాయి. సుమారు 184 మందిపై నిర్వహించిన ఒక అధ్యయనంలో ఆసక్తికర విషయాలు వెలుగులోకి వచ్చాయి. పరిశోధకులు వీరిని రెండు బృందాలుగా విభజించి, ఒక బృందానికి ప్రతిరోజూ రెండు కివీ పండ్లు, మరో బృందానికి ఇసబోల్ లేదా సైలియం పొట్టు ఇచ్చారు. నాలుగు వారాల తర్వాత చూస్తే.. కివీ పండ్లు తిన్నవారిలో జీర్ణక్రియ మెరుగుపడటమే కాకుండా, కడుపునొప్పి, ఒత్తిడి వంటి సమస్యలు గణనీయంగా తగ్గినట్లు గుర్తించారు.

**జీర్ణ వ్యవస్థకు సంజీవని**

కివీ పండులో ఉండే యాక్టినిడిన్ అనే ఎంజైమ్, అధిక ఫైబర్ కంటెంట్ ఆహారాన్ని త్వరగా జీర్ణం చేయడంలో కీలక పాత్ర పోషిస్తాయి. ఇందులో ఉండే కరిగే ప్రీబయోటిక్ ఫైబర్ ప్రేగులలోని మంచి బ్యాక్టీరియా పెరుగుదలకు దోహదపడి, కడుపును ఆరోగ్యంగా ఉంచుతుంది.

**రోగనిరోధక శక్తికి కేరాఫ్ అడ్రస్**

కేవలం జీర్ణక్రియకే కాదు, కివీ పండు రోగనిరోధక శక్తిని పెంచడంలో కూడా మేటి. కివీలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇది జలుబు, దగ్గు వంటి అంటువ్యాధుల నుండి రక్షణ ఇస్తుంది. రోజూ రెండు గోల్డెన్ కివీ పండ్లు తినే వృద్ధులలో గొంతు నొప్పి, ముక్కు దిబ్బడ వంటి సమస్యలు తక్కువగా ఉంటాయని, ఒకవేళ అనారోగ్యం సోకినా వారు చాలా వేగంగా కోలుకుంటారని అధ్యయనం తేల్చింది. ఇందులో ఉండే పొటాషియం రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది.

**బరువు నియంత్రణ:**
తక్కువ కేలరీలు, ఎక్కువ ఫైబర్ ఉండటం వల్ల బరువు తగ్గాలనుకునే వారికి ఇది మంచి ఎంపిక.

**కంటి చూపు:**
కంటి ఆరోగ్యాన్ని మెరుగుపరిచే ల్యూటిన్, జీక్సాంథిన్ వంటి మూలకాలు కివీలో ఉన్నాయి.

**చర్మ సౌందర్యం:**
యాంటీఆక్సిడెంట్లు చర్మాన్ని కాంతివంతంగా మార్చుతాయి.

**జాగ్రత్తలు తప్పనిసరి**

కివీలో ఎన్ని ప్రయోజనాలు ఉన్నా, కొందరికి ఇది అలెర్జీని కలిగించవచ్చు. నోరు వాపు లేదా దురద వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే డాక్టర్‌ను సంప్రదించాలి. మొదట్లో తక్కువ పరిమాణంలో తింటూ మీ శరీరానికి ఇది పడుతుందో లేదో చూసుకోవడం మంచిది.

# దుమ్మురేపిన స్టాక్.. ఒకే రోజు రూ.2,300

## పెరిగిన షేరు ధర.. ఇన్వెస్టర్లకు లాభాల పంట!



ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య యుద్ధ మేఘాలు ప్రస్తుతానికి తొలగిపోవడంతో భారత స్టాక్ మార్కెట్లు రాకెట్‌లా దూసుకెళ్లాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన శాంతి ప్రకటన మార్కెట్లలో కొత్త ఉత్సాహాన్ని నింపింది. ఈ సానుకూల పవనాలతో సెన్సెక్స్, నిఫ్టీలు రికార్డు స్థాయి లాభాలను మూటగట్టుకున్నాయి. ఏప్రిల్ 8 సెన్సెక్స్ 2,946 పాయింట్లు పెరిగి 77,563 వద్ద ముగిసింది. అదే నిఫ్టీ 873 పాయింట్లు (3.78%) ఎగబాకి 23,997 వద్ద స్థిరపడింది. బీఎస్ఈ లిస్టెడ్ కంపెనీల మార్కెట్ విలువ ఒక్కరోజులోనే రూ. 16 లక్షల కోట్ల సంపద పెరిగింది.

**ఫోర్స్ మోటార్స్ ప్రభంజనం:**
మార్కెట్ జోష్‌కు తోడు అద్భుతమైన అమ్మకాల గణాంకాలతో ఆటోమొబైల్ దిగ్గజం ఫోర్స్ మోటార్స్ షేరు దుమ్మురేపింది. ఒక్కరోజే ఈ షేరు ధర ఇన్వెస్టర్లకు కళ్లు చెదిరే లాభాలను అందించింది. ప్రారంభ ధర: క్రితం ముగింపు రూ. 19,920 కాగా, బుధవారం ఏకంగా రూ. 20,900 వద్ద ఓపెన్ అయింది. గరిష్ఠ స్థాయి: ఇంట్రాడేలో 12% పెరిగి రూ. 22,290 మార్కును తాకింది. ఇక ముగింపు: చివరికి 11.10% లాభంతో రూ. 22,131 వద్ద స్థిరపడింది. నికర లాభం: ఒక్కో షేరుపై ఒకే రోజు దాదాపు రూ. 2,211 నుంచి రూ. 2,350 వరకు పెరగడం విశేషం.

**ఎందుకీ దూకుడు?**
ఫోర్స్ మోటార్స్ షేరు ఇంతలా పెరగడానికి ప్రధాన కారణం కంపెనీ సాధించిన అమ్మకాల వృద్ధి. సేల్స్ గ్రోత్ 2025-26 ఆర్థిక సంవత్సరంలో కంపెనీ దేశీయంగా 36,536 యూనిట్లను విక్రయించింది. వార్షిక వృద్ధి గత ఏడాదితో పోలిస్తే అమ్మకాలు 20 శాతం మేర పెరగడం ఇన్వెస్టర్లలో నమ్మకాన్ని పెంచింది. మార్కెట్ సెంటిమెంట్ యుద్ధ భయాలు తొలగి, చమురు సరఫరా పునరుద్ధరణపై ట్రంప్ హామీ ఇవ్వడం ఆటో రంగానికి బూస్టినిచ్చింది. ఫోర్స్ మోటార్స్ 52 వారాల గరిష్ఠ ధర రూ. 26,450 కాగా, కనిష్ఠ ధర రూ. 8,300. ప్రస్తుతం ఈ సంస్థ మార్కెట్ విలువ రూ. 29.10 వేల కోట్లుగా ఉంది. ఇన్వెస్టర్లకు ముఖ్య గమనిక ఏంటంటే.. స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడులు రిస్క్‌తో కూడుకున్నవి. పెట్టుబడి పెట్టే ముందు నిపుణులను సంప్రదించడం శ్రేయస్కరం.

## స్టాక్ మార్కెట్ Stock Market

# అమెజాన్‌లో మళ్లీ 14వేల లేఆఫ్‌లు..?



ప్రముఖ ఇ-కామర్స్ సంస్థ అమెజాన్ మరోసారి పెద్దఎత్తున ఉద్యోగులపై వేటు వేసేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది . వచ్చే నెలలో దాదాపు 14వేల మంది ఉద్యోగులను తొలగించనున్నట్లు ఆసియా బిజినెస్ అవుట్‌లుక్ వెల్లడించింది.
మేలో చేపట్టనున్న ఈ తొలగింపుల్లో అమెజాన్ వెబ్ సర్వీసెస్, రిటైల్‌తో పాటు మానవ వనరుల విభాగాలలోని ఉద్యోగులపై ప్రభావం పడనుందని నివేదికలు తెలిపాయి. అయితే ఈ విషయంపై అమెజాన్ ఎటువంటి అధికారిక ప్రకటన చేయలేదు. 2025 చివరి నాటికి అమెజాన్ 14వేల ఉద్యోగులను తొలగించగా.. ఈ ఏడాది జనవరిలో 16వేల మందిపై వేటు వేసింది. ఇటీవల వేలాది మంది ఉద్యోగులను తొలగించిన కంపెనీల్లో ఒరాకిల్, మైక్రోసాఫ్ట్, టీసీఎస్, యాక్సెంచర్ ఉన్నాయి. మెటా సైతం 15వేలమంది ఉద్యోగులను తొలగించడానికి యోచిస్తున్నట్టు సమాచారం.

## విమానయాన సంస్థలకు

# కేంద్రం ఊరట



ఇరాన్ యుద్ధం నేపథ్యంలో ఆర్థిక ఒత్తిడిని ఎదుర్కొంటున్న దేశీయ విమానయాన సంస్థలకు ఊరట కల్పించేందుకు గాను కేంద్రం ఓ కీలక నిర్ణయం తీసుకుంది. దేశీయ విమానాల ల్యాండింగ్, పార్కింగ్ రుసుములను 25 శాతం తగ్గించుకోవాలని దేశంలోని ప్రధాన విమానాశ్రయాలకు ఆదేశాలు జారీ చేసింది. మూడు నెలల పాటు ఈ తగ్గింపులు కొనసాగించాలని పేర్కొంది.

ఇరాన్ యుద్ధం నేపథ్యంలో దేశంలో అతిపెద్ద విమానయాన సంస్థలైన ఇండిగో, ఎయిరిండియా లకు భారీ దెబ్బ తగిలింది. ఈక్రమంలో విమానాశ్రయాలు వసూలు చేసే కొన్ని రుసుములను తగ్గించేలా చూడమని ఆయా విమానయాన సంస్థలు కేంద్రాన్ని అభ్యర్థించాయి. ఈ క్రమంలోనే కేంద్రం తాజా ఆదేశాలు జారీ చేసింది. ఎయిర్‌పోర్ట్స్ ఎకనామిక్ రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా ఈ ఆదేశాలపై స్పందించింది. ఈ తాత్కాలిక ఛార్జీల తగ్గింపు తక్షణమే అమల్లోకి వస్తాయని పేర్కొంది. కాగా.. అమెరికా- ఇరాన్ మధ్య రెండు వారాల కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో విమానయాన రంగం పుంజుకుంది. ఇందులోభాగంగా ఇండిగో షేర్లు ఈరోజు ఏకంగా 10శాతం పెరిగి.. అప్పర్ సర్క్యూట్‌ని తాకాయి.

## వరుసగా రెండోసారి.. ఆర్‌బీఐ వడ్డీరేట్లలో

# మార్పుల్లేవ్



రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) కీలక వడ్డీరేట్లను మరోసారి యథాతథంగా ఉంచింది. ఈమేరకు ద్రవ్య పరపతి విధాన సమీక్ష నిర్ణయాలను ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా బుధవారం వెల్లడించారు. ఈసారి రెపో రేటులో ఎలాంటి మార్పు లేదని, 5.25 శాతం వద్దే కొనసాగిస్తున్నట్లు తెలిపారు. 2026-27 ఆర్థిక సంవత్సరంలో ఆర్‌బీఐ నిర్వహించిన తొలి ద్వైమాసిక సమీక్ష ఇదే. ఫిబ్రవరిలో జరిగిన సమీక్షలోనూ ఈ వడ్డీరేట్లను ఆర్‌బీఐ యథాతథంగా ఉంచిన సంగతి తెలిసిందే. అయితే, గతేడాది మాత్రం వీటిని పలుమార్లు సవరించింది. 2025 ఫిబ్రవరి, ఏప్రిల్‌లో కీలక వడ్డీ రేట్లను 25 బేసిస్ పాయింట్లు మేర తగ్గించిన ఆర్‌బీఐ.. జూన్ సమీక్షలో ఏకంగా 50 బేసిస్ పాయింట్లు కోత పెట్టింది. ఆ తర్వాత డిసెంబరులో మరో పావుశాతం తగ్గించింది. దీంతో గతేడాది మొత్తంగా రెపో రేటు 1.25 శాతం వరకు దిగొచ్చింది.

**ఆర్‌బీఐ ప్రసంగంలోని కీలక అంశాలివే..**
ప్రపంచ ఆర్థికవ్యవస్థకు అనూహ్య సవాళ్లు ఎదురవుతున్నాయి. భౌగోళిక, రాజకీయ ఉద్రిక్తతలు వృద్ధికి ఆటంకం కలిగిస్తున్నాయి. 2026-27 ఆర్థిక సంవత్సరానికి వృద్ధి రేటు 6.9 శాతంగా నమోదుకావొచ్చని అంచనా వేస్తున్నాం. చమురు ధరల్లో పెరుగుదల ద్రవ్యోల్బణంపై ప్రభావం చూపించనుంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి రిటైల్ ద్రవ్యోల్బణం 4.6 శాతంగా ఉండొచ్చు. ఏప్రిల్ 3వ తేదీ నాటికి భారత ఫారెక్స్ నిల్వలు 696.1 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి.

ప్రభాతనవ
SINGIDI తెలుగు దినపత్రిక
సింగిడి
ప్రతి రంగూ ఓ నిజం
Singidi
బుధవారం
2-9-2026

# భూసమస్యలకు శాశ్వత పరిష్కారమే లక్ష్యం..!

**పకడ్బందీగా, పారదర్శకంగా రీ సర్వే..**
**రైతుల సమక్షంలోనే భూముల కొలతలు.**
**ప్రతి సర్వే నంబర్‌ను క్షుణ్ణంగా పరిశీలించి డిజిటల్ రికార్డులు సిద్ధం చేయాలి..**
**కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్**

**నాగర్‌కర్నూల్, (సింగిడి):** జిల్లాలో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే లక్ష్యంతో చేపట్టిన భూముల రీ సర్వే ప్రక్రియను పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. భూముల హద్దులు, విస్తీర్ణం విషయంలో ఎలాంటి తేడాలకు తావులేకుండా అత్యంత జాగ్రత్తగా కొలతలు నిర్వహించాలని, ముఖ్యంగా రైతుల సమక్షంలోనే సర్వే చేపట్టాలని స్పష్టం చేశారు. మంగళవారం కొల్లాపూర్ నియోజకవర్గంలోని మొలచింతలపల్లి గ్రామ శివారులో కొనసాగుతున్న భూముల రీ సర్వే పనులను జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్, అదనపు కలెక్టర్ బి. చెన్నయ్య, ఆర్డీఓ బన్సీలాల్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా రీ సర్వే ప్రక్రియ ఏ విధంగా కొనసాగుతోంది, ఇప్పటివరకు చేపట్టిన కొలతలు, భూములకు సంబంధించిన వివరాల నమోదుపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.

**ప్రతి సర్వే నంబర్‌ను క్షుణ్ణంగా పరిశీలించాలి**
ప్రతి సర్వే నంబర్‌ను క్షుణ్ణంగా కొలిచి, భూమికి సంబంధించిన అన్ని వివరాలను పక్కాగా నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. రీ సర్వే ప్రక్రియతో పాటు ప్రతి గ్రామానికి సంబంధించిన డిజిటల్ మ్యాపులను కూడా సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. భూముల హద్దులు, విస్తీర్ణం, ఇతర వివరాలను సమగ్రంగా నమోదు చేసి డిజిటల్ రికార్డులను రూపొందించాలన్నారు. భవిష్యత్తులో భూ వివాదాలకు అవకాశం లేకుండా రీ సర్వే ప్రక్రియను పూర్తి స్థాయిలో పారదర్శకంగా నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. భూముల కొలతల సమయంలో రైతులను భాగస్వాములను చేసి, వారి సమక్షంలోనే సర్వే నిర్వహించడం ద్వారా భూముల హద్దులు, విస్తీర్ణంపై స్పష్టత తీసుకురావాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.



**41,954 ఎకరాల 16 గుంటల విస్తీర్ణం**
మొలచింతలపల్లి గ్రామంలో ప్రస్తుతం 41,954 ఎకరాల 16 గుంటల భూమి విస్తీర్ణం ఉన్నట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. రీ సర్వే ద్వారా ఆయా భూములకు సంబంధించిన హద్దులు, విస్తీర్ణం, ఇతర వివరాలను పక్కాగా నమోదు చేస్తున్నామని, అనంతరం వాటి ఆధారంగా డిజిటల్ రికార్డులు, మ్యాపులను రూపొందిస్తున్నట్లు తెలిపారు. భూములకు సంబంధించిన రికార్డులు, క్షేత్రస్థాయిలో ఉన్న వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా ఉండేలా రీ సర్వేను శాస్త్రీయంగా, లోపాలకు తావులేకుండా చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. రీ సర్వే పూర్తయిన తర్వాత భూ హద్దులు, విస్తీర్ణం తదితర అంశాలపై స్పష్టత ఏర్పడి భవిష్యత్తులో వివాదాలు తగ్గే అవకాశం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. కలెక్టర్ వెంట ఏడీ గిరిధర్, తహసీల్దార్ మాధవి, సర్వేయర్లు, రెవెన్యూ సిబ్బంది తదితరులు ఉన్నారు.

పాత పెన్షన్ విధానం అమల అయ్యేంతవరకు

## పోరాటం ఆపేది లేదు

**ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్, టిఎన్జీవో జిల్లా అధ్యక్షులు నాశెట్టి సుమన్**



**నిజామాబాద్ ప్రతినిధి, (సింగిడి):** : 2004 సంవత్సరం తదుపరి చేరిన ఉద్యోగులందరికీ గుదిబండల మారిన కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం (సీపీఎస్) అంతమై పాత పెన్షన్ విధానం అమలయ్యేంతవరకు ఈ పోరాటాన్ని ఆపేది లేదని ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్, టిఎన్జీవో జిల్లా అధ్యక్షులు నాశెట్టి సుమన్ అన్నారు. సెప్టెంబర్ 1 పెన్షన్ విద్రోహదినాన్ని పురస్కరించుకొని మంగళవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఆవరణలో సీపీఎస్ రద్దు, ఉద్యోగుల పెండింగ్ సమస్యలపై భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు నిరసన చేపట్టారు. ఈ నిరసనకు టీజీఈజేఏసీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా చైర్మన్ నాశెట్టి సుమన్ కుమార్ అధ్యక్షతన వహించగా, టీజీఈజేఏసీ భాగస్వామ్య సంఘాల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు, టీఎన్జీవో అన్ని యూనిట్ శాఖల అధ్యక్ష కార్యదర్శులు, అన్ని శాఖల ఫోరం అధ్యక్ష కార్యదర్శులు, అన్ని శాఖల ఉద్యోగులు, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు, అంగన్వాడి, డీఆర్డీఏ, ఎస్ఈఆర్పీ, ఐకెపీ ఉద్యోగులందరూ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా చైర్మన్ నాశెట్టి సుమన్ కుమార్ ప్రసంగిస్తూ పెండింగ్ సమస్యలపై టీజీఈజేఏసీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 10వ తేదీన ఎల్బీ స్టేడియంలో ఏర్పాటు చేసిన మహాధర్నా కార్యక్రమానికి ఉద్యమ స్ఫూర్తితో తరలిరావాలని, సీపీఎస్ అంతం ఓపీఎస్ పంతం, పెండింగ్ సమస్యల పరిష్కారం కావాలని నినాదాలు చేశారు. ఈ సమావేశానికి టీజీఈజేఏసీ భాగస్వామ్య సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు టీఎన్జీవో జిల్లా కార్యదర్శి నేతికుంట శేఖర్, రాష్ట్ర కార్యదర్శి పోల శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సతీష్, సహాధ్యక్షులు పెద్దోళ్ళ నాగరాజు, టిఎన్జీవో ఉపాధ్యక్షులు సంజీవయ్య, అతిక్ అహ్మద్, శివకుమార్, మాణిక్యం, అన్నీ శాఖల ఉద్యోగులు నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## తహసీల్దార్ కార్యాలయంలో నల్ల బ్యాడ్జీలతో ఉద్యోగుల నిరసన



**కల్వకుర్తి (సింగిడి):** వెల్దండ మండల కేంద్రంలో టీజీఈజేఏసీ పిలుపు మేరకు సెప్టెంబర్ 1ను సీపీఎస్ విద్రోహ దినంగా పాటిస్తూ వెల్దండ తహసీల్దార్ కార్యాలయంలో ఉద్యోగులు నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన కార్యక్రమం నిర్వహించారు. మధ్యాహ్న భోజన విరామ సమయంలో చేపట్టిన ఈ నిరసనలో సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానం ఓపీఎస్ ను పునరుద్ధరించాలని ఉద్యోగులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ, సీపీఎస్ విధానం ఉద్యోగుల భవిష్యత్తుకు భద్రత కల్పించలేకపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగుల దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కార్తీక్ కుమార్, డిప్యూటీ తహసీల్దార్ మహమ్మద్ అలీ, గ్రామ పాలన ఆఫీసర్స్ అసోసియేషన్ నాగర్‌కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి వినయ్, సీనియర్ అసిస్టెంట్ నవీన్, మండల గిర్దావర్ శంకర్, నిర్మలాదేవి, ఎంసీపీఎస్ఓ అర్చన, జీపీఓలు కిషన్ ప్రసాద్, ఆంజనేయులు, సిద్ధయ్య, శ్రీనివాసులు, జూనియర్ అసిస్టెంట్ రమేష్, కార్యాలయ సిబ్బంది గణేష్, మల్లేష్, మధు, సోహెబ్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన సీఎం ప్రధాన కార్యదర్శి

**నారాయణపేట ప్రతినిధి, (సింగిడి):** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సెప్టెంబర్ 4న నారా యణపేట జిల్లా మద్దూరు మండల కేంద్రంలో పలు అభివృద్ధి పనులను పరిశీలించేందుకు రానున్న నేప థ్యంలో పర్యటన ఏర్పాట్లను ముఖ్యమంత్రి ప్రధాన కార్యదర్శి శ్రీధర్ ఐఏఎస్ మంగళవారం పరిశీలించారు. జిల్లా కలెక్టర్ ప్రియాంక, ఎస్పీ డాక్టర్ వినీత్, కడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి తో కలిసి మద్దూరు పరిసర ప్రాంతాల్లో పర్యటించి వివిధ అభివృద్ధి పనులు, హెలి ప్యాడ్ ఏర్పాట్లను పరిశీలించారు. ముందుగా మద్దూరు సమీపంలో నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవన నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం చింతల్‌దిన్నె మార్గంలో కొనసాగుతున్న సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాల/కళాశాల భవన



నిర్మాణ పనులను పరిశీలించి పనుల పురోగతిని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. గురుకుల పాఠశాల/కళాశాల నిర్మాణ ప్రాంగణంలో భవన నిర్మాణానికి సంబంధించిన మ్యాప్, పనుల టైమ్‌లైన్‌తో కూడిన సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. నిర్మాణ పనులను వేగవంతం చేసి మార్చి నెలలోపు పనులు పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలని ఆయన స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో హెలిప్యాడ్ ఏర్పాటుకు అనువైన ప్రదేశాలను జిల్లా కలెక్టర్ ప్రియాంక, ఎస్పీ డాక్టర్ వినీత్ పరిశీలించారు. మద్దూరు సమీపంలోని డిగ్రీ కళాశాల భవనం వద్ద ఒక స్థలంతో పాటు చింతల్‌దిన్నె సమీపంలోని మరో స్థలాన్ని పరిశీలించి, హెలిప్యాడ్ ఏర్పాటుకు అవసరమైన భద్రతా, సాంకేతిక ప్రమాణాలను పరిగణనలోకి తీసుకోవాలని అధికారులకు సూచించారు. ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతంగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, అవసరమైన అన్ని ఏర్పాట్లను ముందస్తుగా పూర్తి చేయాలని సీఎం ప్రధాన కార్యదర్శి శ్రీధర్ అధికారులను ఆదేశించారు.

## అంధుల ప్రత్యేక పాఠశాల భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే భూపతిరెడ్డి

**నిజామాబాద్ ప్రతినిధి, (సింగిడి):** నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని తారకరామనగర్ లో స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ కన్స్ట్రక్షన్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన అంధుల ప్రత్యేక పాఠశాల భవనాన్ని రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి ప్రారంభించారు. అనంతరం అంధుల ఆరాధ్య దైవం లూయీ బ్రెయిలీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సంద ర్భంగా పాఠశాల భవనం కలియతిరిగారు. భవనంలోని వంటగది, అంధ విద్యార్థులకు ఏ విధంగా విద్యార్థులకు బోధిస్తున్నారో విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా అంధ విద్యార్థులకు కంప్యూటర్ శిక్షణ ఏ విధంగా ఇస్తున్నారో శిక్షకులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మామూలు విద్యార్థులకు విద్యా బోధించడం అనేది అతి కష్టమైన పరిస్థితులో జరుగుతుందన్నారు. అలాంటిది 1999 నుండి అంధ విద్యార్థులను అక్కున చేర్చుకొని వారి భవిష్యత్తు తీర్చిదిద్దే దిశగా స్నేహ సొసైటీ ప్రిన్సిపాల్ జ్యోతి, కార్యదర్శి ఎస్. సిద్దయ్య, ఉపాధ్యాయ సిబ్బంది చేస్తున్న కృషి వర్ణనాతీతమన్నారు. మామూలు విద్యార్థులతో




సమానంగా ఎస్ ఎస్ సి పరీక్షలు రాసే విధంగా సహకరించాలని స్నేహ సొసైటీ కార్యదర్శి సిద్దయ్య కోరడం వారికి దివ్యాంగ విద్యార్థుల పట్ల వున్న శ్రద్ధ తెలుస్తోందన్నారు. తన వంతు బాధ్యతగా జిల్లా కలెక్టర్, విద్యాశాఖ, ఆయా అధికారులతో పాటు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే ప్రభుత్వం విద్యార్థుల ఉన్నతి కోసం అన్ని రకాలుగా ప్రోత్సాహకాలు అందించడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఇంటిగ్రేటెడ్ పాఠశాలల, మోడల్ స్కూల్స్ ఇలా చాలా రకాలుగా పాఠశాలలను ఓపెన్ చేయడం జరుగుతుందని చెప్పారు. అనంతరం జిల్లా సంక్షేమ అధికారిని సౌందర్య మాట్లాడుతూ స్నేహ సొసైటీ విద్యార్థులు వారికి అందిస్తున్న శిక్షణ ద్వారా వారు జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయిలో సైతం గుర్తింపు తెచ్చారన్నారు. ఇదే పాఠశాలలో చదువుకొని మరింత మంది దివ్యంగ, అంధ విద్యార్థులు ఉన్నతి కోసం జిల్లా వైద్య ఆరోగ్యశాఖలో ఒక భాగమైన మలేరియా శాఖలో విధులు నిర్వర్తిస్తున్న నాంపల్లి రజిని తోటి విద్యార్థుల కోసం 50 వేల విరాళం ఇచ్చే స్థాయికి ఎదిగింది అంటే ఎంత నిబద్ధతతో విధులు నిర్వర్తిస్తున్నారు ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదన్నారు. కార్యక్రమానికి గౌరవ అతిథులుగా విచ్చేసిన విశ్రాంత ప్రధానోపాధ్యాయులు దాసరి విజయనంద రావు, దారం గంగాధర్, డాక్టర్ సవిత రాణి, సెర్ల దయానంద్, తాటి సుధాకర్ పలువురిని శాలువాలు జ్ఞాపకలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నుడా చైర్మన్ కేశ వేణు, వయోజన విద్య ఉపసంచాలకులు పురుషోత్తం, 18వ డివిజన్ కార్పొరేటర్ పసునూరి రమేష్, ఏఎంసి చైర్మన్ ముప్పగంగారెడ్డి, అమృతపూర్ గంగాధర్, మూత జనార్ధన్ ఖ్యాతం హనుమాన్లు, గూడ శ్రీనివాస్ రెడ్డి, జలంధర్ కనకయ్యలు పాల్గొన్నారు. అంధ విద్యార్థులు, అంద విద్యార్థుల తల్లిదండ్రులు సిబ్బంది పాల్గొన్నారు.

## సీపీఎస్ రద్దు చేసి.. ఓపీఎస్ అమలు చేయాలి..

**పెండింగ్ డీఏలు విడుదల చేయాలి.. రెండో పీఆర్సీ వెంటనే అమలు చేయాలి.**
**నాగర్‌కర్నూల్‌లో టీజీఈజేఏసీ ఆధ్వర్యంలో 'పెన్షన్ విద్రోహ దినం' నిరసన**

**నాగర్‌కర్నూల్, (సింగిడి):** తెలంగాణ రాష్ట్ర ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ (టీజీఈ జేఏసీ) పిలుపు మేరకు నాగర్‌కర్నూల్ జిల్లా టీజీఈ జేఏసీ ఆధ్వర్యంలో మంగళవారం 'పెన్షన్ విద్రోహ దినం' నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని ఐడీఓసీ కార్యాలయం ఎదుట ఉద్యోగులు భోజన విరామ సమయంలో నిరసన ప్రదర్శన చేపట్టి ప్రభుత్వానికి తమ డిమాండ్లను వినిపించారు. సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానం (ఓపీఎస్)ను అమలు చేయాలని ఉద్యోగులు డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగు లకు రెండో పీఆర్సీని వెంటనే అమలు చేయడంతో పాటు, పెండింగ్‌లో ఉన్న 6 డీఏలను తక్షణమే విడు దల చేయాలని కోరారు. అలాగే ఉద్యోగుల ఆరోగ్య భద్రతకు



సంబంధించిన ఎంప్లాయీస్ హెల్త్ స్కీమ్ (ఈహెచ్ఎస్)ను పూర్తిస్థాయిలో అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నాగర్‌కర్నూల్ జిల్లా టీజీఈజేఏసీ నాయకులు భావండ్ల వెంకటేష్ మాట్లాడుతూ ఉద్యోగుల న్యాయమైన డిమాం డ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. సీపీఎస్ రద్దు, ఓపీఎస్ అమలు, పీఆర్సీ, డీఏలు, ఈహెచ్ఎస్ వంటి అంశాలపై ప్రభుత్వం సానుకూ లంగా స్పందించి ఉద్యోగులకు న్యాయం చేయాలని అన్నారు. కార్యక్రమంలో టీజీఈజేఏసీ అడిషనల్ సెక్రటరీ జనరల్ శ్రీధర్ శర్మ, కో-చైర్మన్ మధుసూదన్ రెడ్డి, జేపీసీ కోశాధికారి షర్ఫుద్దీన్, జేఏసీ సభ్యులు గోదరాజు, యార బాలరాజు, రాజు (ఎస్టీఓ), సయ్యద్ నసీరుద్దీన్, దత్తాత్రేయరావు, కోట్ర బాలాజీ, మలిపెద్ది సురేష్ కుమార్, స్కైలాబ్, చెన్నకేశవులు, కరీముల్లా, రామకృష్ణ, కళ్యాణ కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను అమలు చేయాలి

**ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి: ఉద్యోగులు.. నల్ల బ్యాడ్జీలతో పంచాయతీరాజ్ ఉద్యోగుల నిరసన**

**చుంచుపల్లి, (సింగిడి):** సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానం (ఓపీఎస్)ను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ పంచాయతీరాజ్ నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో, టీజీజేఏసి పిలుపుమేరకు మంగళవారం చుంచుపల్లి మండల పరిషత్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు పులికంటి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పులికంటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఉద్యోగులకు పెన్షన్ హక్కు తప్ప భిక్ష కాదని అన్నారు. ప్రభుత్వం ఉద్యోగులకు ఇచ్చిన హామీ మేరకు సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. 2004 నుంచి సీపీఎస్ అమల్లో ఉండటంతో ఉద్యోగులు పదవీ విరమణ అనంతరం తమ ఆర్థిక భద్రతపై ఆందోళన చెందుతున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకుని సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరారు. ఓపీఎస్ అమలు చేయడం ద్వారా ఉద్యోగులకు పదవీ విరమణ అనంతరం పెన్షన్ భద్రత కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం తక్షణమే నిర్ణయం తీసుకుని



ఉద్యోగుల న్యాయమైన డిమాండ్‌ను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి, జిల్లా పరిషత్ యూనిట్ మినిస్టీరియల్ స్టాఫ్ యూనియన్ కార్యదర్శి అంబికాదేవి, పంచాయతీ కార్యదర్శులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ రీసైక్లింగ్ రద్దు చేయాలని

## ఎమ్మెల్యే కసిరెడ్డికి వినతి పత్రం అందజేత



**కల్వకుర్తి (సింగిడి):** కల్వకుర్తి మండలంలోని మార్చాల గ్రామంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు చేపడుతున్న ప్లాస్టిక్ రీసైక్లింగ్ యూనిట్ ఏర్పాటును రద్దు చేయాలని కోరుతూ గ్రామ సర్పంచ్ తలసాని కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో కల్వకుర్తి శాసన సభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, రైతులు, వార్డు సభ్యులు, జేఏసీ నాయకులు, గ్రామ పెద్దలు కలిసి ప్లాస్టిక్ రీసైక్లింగ్ యూనిట్ ఏర్పాటుపై తమ అభ్యంతరాలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. గ్రామ పరిసరాల్లో యూనిట్ ఏర్పాటు వల్ల పర్యావరణం, వ్యవసాయం, ప్రజల జీవన పరిస్థితులపై ప్రభావం పడే అవకాశం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామ ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని ప్లాస్టిక్ రీసైక్లింగ్ యూనిట్ ఏర్పాటును నిలిపివేయడంతో పాటు రద్దు చేసేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేను కోరారు. గ్రామ ప్రజల సమస్యను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలు తీసుకునేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తలసాని కృష్ణారెడ్డి, వార్డు సభ్యులు, జేఏసీ నాయకులు, రైతులు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం

## ముట్టడించిన ఎబివిపి విద్యార్థులు



**నారాయణపేట ప్రతినిధి, (సింగిడి):** విద్యార్థుల విద్యా భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను వెంటనే విడుదల చేయాలని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడించిన ఎ బి వి పి విద్యార్థులు. ఈ సందర్భంగా ఎ బి వి పి నాయకులు మాట్లాడుతూ, నారాయణపేట నియోజకవర్గంలోని వేలాది మంది విద్యార్థులు ప్రభుత్వ స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ పై ఆధారపడి తమ విద్యను కొనసాగిస్తున్నారని తెలిపారు. అయితే నిధులు చాలాకాలంగా పెండింగ్‌లో ఉండటంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఫీజు బకాయిల కారణంగా కళాశాలల నుంచి విద్యార్థులపై ఒత్తిడి పెరుగుతోందని, పరీక్షలకు హాజరు కావడం, హాల్‌టికెట్లు పొందడం, సర్టిఫికెట్లు తీసుకోవడం, తదుపరి విద్యను కొనసాగించడం వంటి అంశాల్లో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అర్హులైన విద్యార్థుల పెండింగ్ స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను వెంటనే విడుదల చేయించాలి. పలు రకాలైన డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఎమ్మెల్యే ప్రతినిధి సదాశివారెడ్డి కి అందించారు. నారాయణపేట నియోజకవర్గంలోని విద్యార్థుల సమస్యలపై ప్రత్యేక సమీక్ష నిర్వహించి, ప్రభుత్వ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలని, విద్యార్థుల హక్కుల కోసం ఎ బి వి పి నిరంతరం పోరాడుతుందని, స్కాలర్‌షిప్‌లు ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధుల విడుదల కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తామని నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి పరిషత్ నాయకులు జిల్లా కన్వీనర్ నరేష్ నగర కార్యదర్శి సతీష్ స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ శివ, ఇంతియాజ్, వినయ్, గణేష్, కళాశాల కార్యకర్తలు తరుణ్, అభీ, అక్షర, సందీప్, భరత్, మొదలగు కార్యకర్తలు విద్యార్థులు పాల్గొన్నారు.

అరబ్ దేశాల్లో తెలుగు కీర్తిని

## చాటుతున్న రాజోలి వాసి

**గద్వాల (సింగిడి):** జోగులాంబ గద్వాల జిల్లా రాజోలి గ్రామానికి చెందిన షేక్ చాంద్ పాషా అరబ్ దేశాల్లో తెలుగు వారి కీర్తిని చాటుతున్నారు. రాజోలిలో ప్రాథమిక విద్యను అభ్యసించిన ఆయన, అనంతరం పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్‌గా వృత్తి జీవితాన్ని





ప్రారంభించారు. 1999 సెప్టెంబరు 1న బిట్స్ పిలానీ దుబాయ్ క్యాంపస్‌లో ఉద్యోగంలో చేరిన ఆయన, నేటికీ సంస్థలో అంకితభావంతో సేవలందిస్తున్నారు. నిబద్ధత, క్రమశిక్షణ, వృత్తి నైపుణ్యంతో విధులు నిర్వహిస్తూ అధికారుల ప్రశంసలు అందుకున్నారు. ప్రజలకు, సంస్థకు మధ్య వారధిగా పనిచేస్తూ మంచి గుర్తింపు పొందారు. 25 సంవత్సరాల విశిష్ట సేవలను గుర్తించిన బిట్స్ పిలానీ దుబాయ్ క్యాంపస్ యాజమాన్యం 'అక్కోలెట్స్ 25 ఇయర్స్ ఆఫ్ ఎక్సలెన్స్' కార్యక్రమంలో ఆయనను ఘనంగా సత్కరించింది. తన విజయానికి భార్య, తల్లి, సోదరుడు అందించిన సహకారం ఎంతో కీలకమని చాంద్ పాషా తెలిపారు. చిన్నప్పటి నుంచే పట్టుదల, కృషితో ఎదిగిన ఆయనను బంధుమిత్రులు అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి తెలుగు వారి కీర్తిని నలుదిశలా వ్యాపింపజేయాలని వారు ఆకాంక్షించారు.

## రాహుల్‌పై కేసు.. రాజకీయ కక్ష సాధింపే

**దళితుల హక్కుల కోసం మాట్లాడితే కేసులా?**
**రాహుల్‌పై కేసు వెంటనే ఉపసంహరించాలి: మంత్రి జూపల్లి**



**నాగర్‌కర్నూల్ (సింగిడి)::** కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్‌గాంధీపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేయడాన్ని నిరసిస్తూ ఏఐసీసీ పిలుపు మేరకు నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. మంత్రి జూపల్లి కృష్ణారావు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణతో కలిసి కార్యక్రమంలో పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ బీజేపీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.

**రాజకీయ కక్షతోనే కేసు..** రాహుల్‌గాంధీపై అక్రమంగా, రాజకీయ కక్షతో కేసు నమోదు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ఉత్తరాఖండ్‌లోని హల్ద్వానీలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సభ అనంతరం ప్రాంగణ శుద్ధీకరణ అవమానకర ఘటనపై ప్రశ్నించినందుకే రాహుల్‌పై కేసు పెట్టడం దుర్మార్గమన్నారు. కేంద్ర ప్రభుత్వం రాజకీయ కక్ష సాధింపు చర్యలను వెంటనే నిలిపివేయాలని, రాహుల్‌గాంధీపై నమోదు చేసిన కేసును తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. దేశంలో సామాజిక న్యాయం, సమానత్వం, రాజ్యాంగ పరిరక్షణ కోసం కాంగ్రెస్ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. దేశంలో నిరుద్యోగం, పేదరికం, ద్రవ్యోల్బణం వంటి సమస్యలను పరిష్కరించడం లో మోదీ ప్రభుత్వం విఫలమైందని జూపల్లి ఆరోపించారు. ప్రజా సమస్యలపై దృష్టి సారించకుండా.. ప్రశ్నించే ప్రతిపక్ష నేతలపై కేసులు పెట్టి రాజకీయ కక్ష సాధింపునకు పాల్పడుతోందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థుల వివరాలను సక్రమంగా నమోదు చేయాలి



**బోధన్ ప్రతినిధి, (సింగిడి):** యు డైస్ పోర్టల్ లో విద్యార్థుల వివరాలను సక్రమంగా నమోదు చేయాలని బోధన్ ఎంఈఓ నాగయ్య అన్నారు. బోధన్ మండల విద్యా వనరుల కేంద్రం లో మంగళవారం ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్ కళాశాలల ఇంచార్జ్ లకు యుడైస్ పై ప్రత్యేక వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యు డైస్ డ్రాప్ బాక్స్ లో ఉన్న విద్యార్థుల వివరాలను పరిశీలించి ఎలాంటి తప్పులు లేకుండా, నిర్ణీత గడువులోగా నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిఆర్పి లు విజయ్, యూసుఫ్, రేఖ, దేవానంద్, విజయ, శివానంద్, ఎంఐఎస్ కోఆర్డినేటర్ నగేష్, తదితరులు పాల్గొన్నారు.

## నిర్బంధాలతో గొంతు నొక్కలేరు..

**ప్రజాస్వామ్య హక్కులను గౌరవించాలి..**
**రాజకీయ కక్ష సాధింపులకు స్వస్తి పలకాలి: బీజేపీ నేతలు**
**రామచందర్‌రావు అరెస్టు, గృహ నిర్బంధాలకు నిరసనగా బీజేపీ ఆందోళన**

**నాగర్ కర్నూల్ (సింగిడి):** తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రామచందర్‌రావు అరెస్టు, గృహ నిర్బంధాన్ని నిరసిస్తూ నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు నల్లకండు వాలు ధరించి ఆందోళన చేపట్టారు. ప్రతిపక్ష నాయకు లపై అరెస్టులు, గృహ నిర్బంధాలు, అక్రమ కేసులతో ఒత్తిడి తీసుకురావడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షానికి ఉన్న హక్కులను గౌరవించాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రామచందర్‌రావును గృహ నిర్బంధం చేయడం ఇది రెండోసారి అని పేర్కొన్నారు. ప్రజా సమ స్యలపై ప్రశ్నించే ప్రతిపక్ష నాయకులను అడ్డుకోవడం, గృహ నిర్బంధాలు చేయడం, అక్రమ అరెస్టులకు పాల్ప డటం ప్రజాస్వామ్య స్ఫూర్తికి పూర్తిగా విరుద్ధమని అన్నారు. అలాగే నల్గొండ జిల్లా బీజేపీ అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి ఇంటిపై దాడి చేయడం, ఆయన తల్లిపై దాడికి



పాల్పడటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నా మని అన్నారు. రాజకీయ విభేదాలు ఉంటే వాటిని రాజకీయంగానే ఎదుర్కోవాలని, కుటుంబ సభ్యులను లక్ష్యంగా చేసుకోవడం, మహిళలపై దాడులకు పాల్పడటం అత్యంత దురదృష్టకరమని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపించారు. ప్రజా సమస్యలపై చర్చ జరగకుండా పక్కదారి పట్టించేందుకు ప్రతిపక్ష నాయకులు, కార్యకర్తలపై ఒత్తిడి తీసుకురావడం సరికాదన్నారు. ప్రజల సమస్యలపై బీజేపీ నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు. బీజేపీ టౌన్ అధ్యక్షుడు చెవ్వా ప్రమోద్ కుమార్, మాజీ ఉపాధ్యక్షుడు పోల్దాస్ రాము మాట్లా డుతూ, ప్రజా సమస్యలపై బీజేపీ ప్రశ్నిస్తే అరెస్టులు, గృహ నిర్బంధాలతో ప్రజల గొంతును అణచివేయలేరని అన్నారు. ఎన్ని నిర్బంధాలు విధించినా, ఎన్ని అక్రమ కేసులు పెట్టినా ప్రజల పక్షాన బీజేపీ పోరాటం ఆగదని స్పష్టం చేశారు. ప్రజాస్వా మ్యంలో ప్రతిపక్షానికి ఉన్న హక్కులను గౌరవించాలని, రాజకీయ కక్ష సాధింపు చర్యలకు స్వస్తి పలకాలని బీజేపీ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా నాయకులు నారాయణచారి, రాజేష్‌రెడ్డి, శ్యాంసుందర్‌రెడ్డి, దీజీవీ నాయకుడు సంతోష్‌సాగర్, తాడూర్ మండల అధ్యక్షుడు సుదర్శన్, బీజేపీ ఓబీసీ మండల అధ్యక్షుడు తీగల శ్రీనివా సులు, సోషల్ మీడియా ఇన్‌చార్జి బోల్గం నాగయ్యగౌడ్, టౌన్ నాయకులు టౌన్ వారధి శ్రీనివాసులు, ఎలిమి రాము, కొండమోని సైదులు, పెద్దబాబు, గణేష్, పర్శరాము, బిజినేపల్లి నాయకులు శ్రీనివాస్‌గౌడ్, గుడ్లనర్వ వెంకటయ్య (మాజీ సర్పంచ్), దాసర్ల తిరుపతయ్య, తెల్కపల్లి నాయకులు వేంకటేష్, ఈర్లపల్లి శ్రీను, శివ, పెదపూర్ నర్సింహా, శ్రీనాథ్‌గౌడ్, శివ, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభాతనవ SINGIDI తెలుగు దినపత్రిక
సింగిడి
ప్రతి రంగూ ఓ నిజం
Singidi



ఘనంగా శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్

# రమేష్ రెడ్డి జన్మదిన వేడుకలు

**ఉచిత రక్తదాన శిబిరం, వైద్య శిబిరం**



**కరీంనగర్,(సింగిడి):** శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ ముద్దసాని రమేష్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. తిమ్మాపూర్‌లోని ఇంజనీరింగ్ కళాశాలలో ఉచిత రక్తదాన శిబిరం, వైద్య శిబిరాన్ని నిర్వహించారు. అనంతరం మిషన్ ఆసుపత్రి ఎదురుగా ఉన్న శ్రీ చైతన్య విద్యాసంస్థల ప్రాంగణంలో సిబ్బంది ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచి రమేష్ రెడ్డిని ఘనంగా సన్మానించారు.రెడ్డి సంక్షేమ సంఘం జిల్లా జేఏసీ ఆధ్వర్యంలోనూ రమేష్ రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించారు. సంఘం జిల్లా జేఏసీ అధ్యక్షుడు సంధి తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా రమేష్ రెడ్డి మాట్లాడుతూ, సంఘాలు, రాజకీయ పార్టీలకు అతీతంగా పనిచేస్తూ సమాజ సంక్షేమానికి కృషి చేయాలని సూచించారు. సంఘాన్ని మరింత బలోపేతం చేసేందుకు పారదర్శకంగా లెక్కల పరిశీలన నిర్వహించాలని అన్నారు. తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమాల్లో శ్రీ చైతన్య విద్యాసంస్థల సిబ్బంది, రెడ్డి సంక్షేమ సంఘం ప్రతినిధులు, వివిధ పత్రికల ప్రకటనల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## ముస్సిపల్ అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయండి

**మంత్రి శ్రీధర్ బాబును కలిసిన ప్రణవ్ ముస్సిపల్ పాలకవర్గం.**



**జమ్మికుంట, (సింగిడి):** హుజురాబాద్ ముస్సిపల్ అభివృద్ధికి నిధులు కేటాయించాలని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ ఆధ్వర్యంలో మంత్రి శ్రీధర్ బాబును హైదరాబాద్ లోని మినిస్టర్ క్వార్టర్స్ తన నివాసంలో కలిశారు హుజురాబాద్ ముస్సిపల్ చైర్ పర్సన్ సుహాసిని,కౌన్సిలర్లు,కో ఆప్షన్ సభ్యులు..సానుకూలంగా స్పందించిన మంత్రి హుజురాబాద్ ముస్సిపల్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని,దానికి తగ్గట్టుగా నిధులు కేటాయిస్తామని తెలిపారు.ఈ సందర్భంగా పాలకవర్గాన్ని మంత్రి అభినందించారు.ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ముస్సిపల్ పాలకవర్గం పాల్గొన్నారు.

## జాతీయ పోషక వారోత్సవాలు

**మధురమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు**



**జమ్మికుంట,(సింగిడి):** హుజురాబాద్ పట్టణానికి చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ మొదటి వారము పోషకాహార వారోత్సవాలు సందర్భంగా విద్యార్థులలో పోషక ఆహారంపై అవగాహన పెంచేందుకు జమ్మికుంట మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ హై స్కూల్ లో చదువుతున్న విద్యా ర్థులకు సమతుల ఆహారం - ఆరోగ్యకర జీవితం అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన మొదటి ఐదుగురు విద్యార్థులకు బహుమతులను ట్రస్టు నిర్వాహకులు సామాజిక కార్యకర్త డాక్టర్ గంగిశెట్టి జగదీశ్వర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవరకొండ సతీష్ చేతుల మీదుగా విద్యార్థులకు శంకర్ నారాయణ డిక్షనరీలను అందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యా యులు మాట్లాడుతూ మన ఆరోగ్యానికి అసలైన బలము మనం తీసుకునే పోషకాహారం వల్ల లభిస్తుందని ,కడుపు నిండడమే కాకుండా శరీరానికి అవసరమగు పోషకాలు అందడమే ముఖ్యమన్నారు.పిల్లల ఎదుగుదల, పెద్దల ఆరోగ్యానికి పోషకాలు అవసరం అని, రుచి కోసం కాకుండా రోగ నిరోధక శక్తిని పెంచే ఆహారము తీసుకోవాలని తెలిపారు. వ్యాసరచన పోటీల్లో ప్రతిభ కనబరిచిన హర్షిత, ఆశ్రిత, సహస్ర, లిఖిత,మోక్షాజ్ఞ ఉపాధ్యాయ బృందం అభినందించారు.కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## ప్రసాదాచార్యుల ఆకస్మిక మృతి బాధాకరం

**పెద్దపెల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు**

**మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించిన ప్రభుత్వ విప్**



**జమ్మికుంట, (సింగిడి):** జమ్మికుంట మండలంలోని విలాసాగర్ గ్రామానికి చెందిన వేద పండితులు సముద్రాల ప్రసాదాచార్యులు ఇటీవల అనారో గ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న పెద్దపల్లి శాసనసభ్యులు ప్రభుత్వ విప్ సిహెచ్ విజయ రమణారావు మంగళవారం విలాసాగర్ గ్రామంలో ప్రసాదాచా ర్యుల దశదిన కర్మకు హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, జమ్మికుంట మండలం తో పాటు ఓదెల మండలంలోని పలు గ్రామాలలో ప్రసాదాచార్యుల కుటుంబం మొత్తం కూడా గ్రామాలలో పౌరోహిత్యం నిర్వహించే వారని మంచి చెడులకు వారు రావడం అందరికీ అందుబాటులో ఉండి వారి సేవలను అందించడం మర్చిపోలేని సంఘటనలు అని అన్నారు. అలాంటి కుటుంబం నుండి వచ్చిన వేద పండితుడు ప్రసాదాచార్యులు అతి చిన్న వయసులోనే అనారోగ్యంతో మృతి చెందడం ఆ కుటుంబంతో పాటు మాకు తీరని లోటు అని పేర్కొన్నారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ఆ కుటుంబానికి అండగా ఉంటామని ఏ అవసరం ఉన్న తనను కలవాలని వారి కుటుంబ సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా కేడీసీసీ బ్యాంకు వైస్ చైర్మన్ పింగళి రమేష్ విలాసాగర్ గ్రామ సర్పంచ్ గరిగంటి శ్రీకాంత్ మాజీ సర్పంచ్ తిప్పారపు బాబురావు సముద్రాల కిషోరాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

# వినాయక ఉత్సవాలకు పకడ్బందీ ఏర్పాట్లు

**భక్తులకు ఇబ్బందులు లేకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి, మేయర్ కొలగాని శ్రీనివాస్**



**కరీంనగర్,(సింగిడి):** వినాయక చవితి ఉత్సవాలు, గణేష్ నిమజ్జన కార్యక్రమా లను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేం దుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కరీంనగర్ నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ ఆదేశించారు. ఉత్సవాలు, నిమజ్జన ఏర్పాట్లపై మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, సంబంధిత శాఖల అధికారులతో మేయర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన రహదారులు, వినాయక మండపాలు, ఊరేగింపు మార్గాలు, కూడళ్లు, నిమజ్జన ప్రాంతాల్లో చేపట్టాల్సిన ఏర్పాట్లపై చర్చించారు. ఊరేగింపు మార్గాల్లోని గుంతలు, దెబ్బతిన్న రోడ్లకు మరమ్మతులు, అవసరమైన చోట్ల కంకర వేయడం, వర్షాల కారణంగా నీరు నిలిచే ప్రాంతాలను సరిచేయడం వంటి పనులను వెంటనే పూర్తి చేయాలని సూచించారు. ప్రధాన కూడళ్లు, మండపాలు, ఊరేగింపు మార్గాలు, నిమజ్జన ప్రాంతాల్లో వీధి దీపాలు పూర్తిస్థాయిలో పనిచేసేలా చూడాలని, టవర్ సర్కిల్‌తో పాటు ప్రధాన కూడళ్లలో అదనపు విద్యుత్ వెలుగులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. భక్తులకు అవసరమైన చోట్ల తాగునీటి కేంద్రాలు, నీటి ట్యాంకర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. నిమజ్జన ప్రాంతాల్లో భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ బ్యారికేడ్లు, హెచ్చరికలు, సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని, ప్రమాదకర ప్రాంతాల్లోకి భక్తులు వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టిసారించి ఊరేగింపు మార్గాలు, మండపాలు, కూడళ్లు, నిమజ్జన ప్రాంతాల్లో నిరంతరం చెత్త తొలగించేలా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు.గణేష్ విగ్రహాల ఊరేగింపు సమయంలో రాకపోకలకు అంతరాయం కలగకుండా పోలీస్ శాఖతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. రోడ్డు మరమ్మతులు, చెట్ల కొమ్మల తొలగింపు, విద్యుత్ తీగల పరిశీలన వంటి పనులను ముందుగానే పూర్తి చేయాలని పేర్కొన్నారు. ప్రతి విభాగానికి స్పష్టమైన బాధ్యతలు అప్పగించి, అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ పనులను పర్యవేక్షించాలని మేయర్ ఆదేశించారు.వినాయక చవితి ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకునే ముఖ్యమైన పండుగ అని, మండపాల ఏర్పాటు నుంచి నిమజ్జనం పూర్తయ్యే వరకు భక్తులకు ఎలాంటి ఇబ్బందు లు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించడం నగరపాలక సంస్థ బాధ్యత అని మేయర్ కొలగాని శ్రీనివాస్ అన్నారు. ప్రజలు, మండపాల నిర్వాహకులు అధికారులకు సహకరించి, పోలీస్ శాఖ, నగరపాలక సంస్థ సూచించే మార్గదర్శకాలను పాటించాలని కోరారు. సమావేశంలో డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు, ఇంజనీరింగ్ విభాగం అధికారులు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో.. హై లెవెల్ బ్రిడ్జి పనుల్లో జాప్యం

**ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు**



**జమ్మికుంట,(సింగిడి):** కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల కరీంనగర్ జిల్లా విలాసాగర్ మానేరు వాగు నుండి పెద్దపల్లి జిల్లా రూప్ నారాయణపేట వరకు నిర్మించే హై లెవెల్ నిర్మాణ పనులలో జాప్యం జరుగుతుందని ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. మంగళవారం జమ్మికుంట మండలంలోని విలాసాగర్ గ్రామానికి చెందిన సముద్రాల ప్రసాదాచార్యులు ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ విలాసాగర్ మానేరు నుండి రూపు నారాయణపేట వరకు 80 కోట్ల నిధులతో హై లెవెల్ వంతెన నిర్మించేందుకు శంకుస్థాపన పనులు చేయడం జరిగిందని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ పనిని వేగవంతం చేయాలని కాంట్రాక్టర్లకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని అన్నారు. శంకుస్థాపన జరిగిన నాటి నుండి నేటి వరకు కాంట్రాక్టర్ చేస్తున్న నిర్లక్ష్యం వల్ల పనులలో జాప్యం జరుగుతుందని పలుమార్లు కాంట్రాక్టర్కు నోటీసులు జారీ చేయడం జరిగిందన్నారు. ఇటీవల పెద్దపల్లిలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో సి ఈ వెంకటేశ్వర్లు ఈ ఎం సి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణ పనులను వేగవంతం చేయాలని సూచించినట్లు వెల్లడించారు. 18 నెల కాల వ్యవధిలో పూర్తిస్థాయిలో మానేరు వాగుపై హై లెవెల్ వంతెన నిర్మిస్తామని దీనివల్ల హుజురాబాద్ నియోజకవర్గం నుండి పెద్దపల్లి కి వచ్చే వారి కి ప్రయాణ ఇబ్బందులు తప్పనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా కేడీసీసీ బ్యాంక్ వైస్ చైర్మన్ పింగిలి రమేష్, విలాసాగర్ సర్పంచ్ గరిగంటి శ్రీధర్, మాజీ సర్పంచ్ తిప్పారపు రాచపల్లి వెంకటేష్ సంపత్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# నేర నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలి

**ఎల్ఎండీ పోలీస్ స్టేషన్ వార్షిక తనిఖీలో రాత్రి గస్తీ, నిఘా పెంచాలని ఆదేశం**

**కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం**




**కరీంనగర్ , (సింగిడి): :** నేరాల నియంత్రణకు పటిష్ట నిఘా ఏర్పాటు చేసి, శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఐపీఎస్ అధికా రు లను ఆదేశించారు. మంగళవారం తిమ్మాపూర్ మండలంలోని ఎల్ఎండీ పోలీస్ స్టేషన్‌ను ఆయన వార్షికంగా తనిఖీ చేశారు. స్టేషన్‌కు చేరుకున్న కమిషనర్‌కు సిబ్బంది గౌరవ వందనం సమర్పించారు. అనంతరం స్టేషన్ పరిసరాలను పరిశీలించి పరిశుభ్రతపై ఆరా తీశారు. రికార్డుల్లో భాగంగా జనరల్ డైరీ, ఎఫ్ఐఆర్, నేర నమోదు పుస్తకాలు, పెండింగ్ కేసుల వివరాలు, ఫిర్యాదుల స్వీకరణ విధానాన్ని పరి శీలించారు. లాకప్, ఆయుధాగారం, భద్రతా ఏర్పాట్లను తనిఖీ చేశారు. గ్రామాల వారీగా చరిత్రాత్మక నేరస్తులు, రౌడీషీటర్ల కదలికలు, పెండింగ్ నాన్-బెయిలబుల్ వారెంట్ల అమలుపై సమీక్షించారు. రాత్రి గస్తీ, బ్లూకోల్ట్స్, పెట్రోల్ వాహనాల పర్యవేక్షణను ముమ్మరం చేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదగా వ్యవహరించి, వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరించడం ద్వారా ప్రజల్లో పోలీసులపై నమ్మకాన్ని పెంచాలని తెలిపారు. పెండింగ్ కేసుల దర్యాప్తును వేగవంతం చేసి, సాంకేతిక ఆధారాలతో నాణ్యమైన చార్జిషీట్లు దాఖలు చేయాలని ఆదేశించారు. ప్రధాన కూడళ్లు, గ్రామాలు, కాలనీల్లో 'నేను సైతం' కార్యక్రమం ద్వారా సీసీ కెమెరాల ఏర్పాటును ప్రోత్సహించాలని, గంజాయి, ఇతర మత్తు పదార్థాల విక్రయాలు, రవాణాతో పాటు సైబర్ నేరాలపై కఠిన చర్యలు తీసుకోవాలని కమిషనర్ స్పష్టం చేశారు. తనిఖీలో రూరల్ ఏసీపీ విజయ్ కుమార్, తిమ్మాపూర్ సీఐ బొల్లం రమేష్, ఎల్ఎండీ ఎస్ఐ అన్వర్ పాషా, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# క్రమశిక్షణతో లక్ష్య సాధన సుసాధ్యం

**విద్యార్థులు సమయపాలనతో చదువుతూ నైతిక విలువలు అలవర్చుకోవాలి,**

**వ్యక్తిత్వ వికాస నిపుణుడు లయన్ కెప్టెన్ డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి**



**కరీంనగర్,(సింగిడి):** క్రమశిక్షణతో కూడిన జీవనశైలిని అలవర్చుకోవడం ద్వారా ఎంచుకున్న రంగంలో ఉన్నతంగా రాణించవచ్చని విశ్రాంత ప్రిన్సిపాల్, రచయిత, వ్యక్తిత్వ వికాస నిపుణుడు లయన్ కెప్టెన్ డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి అన్నారు. కరీంనగర్‌లోని బ్లూ బెల్స్ హైస్కూల్‌లో లీడ్ ఇండియా, శాతవాహన లయన్స్ క్లబ్‌ల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు మార్గనిర్దేశం చేశారు. డాక్టర్ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులు నైతిక విలువలు, క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించి మంచి పౌరులుగా ఎదగాలని సూచించారు. సమయపాలనతో ప్రతిరోజూ 3--4 గంటలు చదివే అలవాటును పెంపొందించుకుంటే భవిష్యత్తులో ఉన్నత లక్ష్యాలను సాధించవచ్చని తెలిపారు. పుస్తకాలు జీవితానికి ఆత్మీయ నేస్తాలని, అవి కేవలం అలంకరణ కోసం కాకుండా మేధో వికాసానికి ఉపయోగపడతా యని అన్నారు. బలమైన లక్ష్యంతో ఇష్టపడి కష్టపడి చదివి వైద్యులు, ఇంజనీర్లు, పోలీసు అధికారులు, న్యాయవాదులు, ఉపాధ్యాయులు, ఔత్సాహిక వ్యాపారవేత్తలుగా ఎదగాలని విద్యార్థులకు సూచించారు. చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ క్రమశిక్షణతో ముందుకు సాగాలని కోరారు. కార్యక్రమంలో బ్లూ బెల్స్ హైస్కూల్ చైర్మన్, ప్రిన్సిపాల్ జంగ సునీత, మనోహర్ రెడ్డితో పాటు సుమారు 250 మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డిని పాఠశాల యాజమాన్యం ఘనంగా సన్మానించింది.

# సిపిఎస్‌ను రద్దుపరచి పాత పెన్షన్ పునరుద్ధరించాలి



**జమ్మికుంట,(సింగిడి):** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉపాధ్యాయులు మధ్యాహ్న భోజన విరామ సమయంలో సిపిఎస్ ను రద్దుపరిచి ఓపిఎస్ ను పునరుద్ధరించాలంటూ మధ్యాహ్న భోజన విరామ సమయంలో నల్ల రిబ్బన్ లు ధరించి పిడికెళ్లతో నిరసనలకు చేపట్టారు.

సెప్టెంబర్ 1 తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెన్షన్ విద్రోహ దినంగా ప్రకటించిన విషయం విధితమే. ఈ మేరకు జమ్మికుంట మండలంలోని జిల్లా పరిషత్ (బాలురు) ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కోరపల్లి, ప్రాథమికోన్నత పాఠశాల మాచనపల్లి లో పెద్ద ఎత్తున ఉపాధ్యాయులు నల్ల రిబ్బన్ లతో నిరసనలకు దిగారు. 2003 డిఎస్సి తర్వాత నియామకం కాబడిన ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం అమలు పరచాలంటూ ఉపాధ్యాయులు ఉద్యమానికి సై అంటూ గళం విప్పారు. పెన్షన్ ఉపాధ్యాయుల హక్కుగా పేర్కొన్నారు. తక్షణమే ప్రభుత్వం కలుగజేసుకొని ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యలకు పరిష్కారం మార్గం చూపాలని "డిమాండ్" చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘం నాయకులు రాం. రాజయ్య యం. సంతోష్ కుమార్, కె. రవీందర్ రెడ్డి, దబ్బెడ రవీందర్, నరహరి, పెండెం శ్రీనివాస్, నాగరాజు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

వార సంత మార్పుతో

# ఆర్థికంగా నష్టపోతున్నాం

**అంగడి ని పాత స్థలంలో జరపాలని వ్యాపారుల నిరసన**



**జమ్మికుంట, (సింగిడి):** కరీంనగర్ జిల్లా జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొండూరు కాంప్లెక్స్ లో ప్రతి మంగళవారం వారసంతను నిర్వహించేవారు. ఇటీవల రెండు వారాల నుండి వారసంతను పాత వ్యవసాయ మార్కెట్ దారి వైపు మళ్ళించడంతో రైతులు వ్యాపారులు పాత స్థలంలోనే సంత నిర్వహించాలంటూ రోడ్డుపై బైఠాయించి నిరసనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ పాత స్థలంలో కాకుండా కొత్త స్థలంలో వారసంత నిర్వహించడం వల్ల తమకు వ్యాపారం సరిగా జరగడం లేదని స్థలం సైతం ఉండడం లేదంటూ వారు ఆవేదనను వ్యక్తం చేశారు. వారానికి ఒక్కసారి జరిపే సంతను ఎలాంటి ఇబ్బందులు జరగకుండా చూడాలంటూ వారు మున్సిపల్ అధికారులను విజ్ఞప్తి చేశారు. కాగా మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున స్వామి మాట్లాడుతూ దేవాలయ భూములకు సంబంధించిన విషయంలో హైకోర్టు తీర్పు ఉన్నందున వారసంతను మార్చడం జరిగిందని ప్రతి వ్యాపారికి తగిన స్థలము కేటాయించి వ్యాపారం జరిగేలా చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు.

## అల్ఫోర్స్‌లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

**కృష్ణాష్టమి సందర్భంగా చిన్నారుల కృష్ణ, రాధ వేషధారణలు ఆకట్టుకున్నాయి**

**అల్ఫోర్స్ విద్యాసంస్థల డాక్టర్ వి.నరేందర్ రెడ్డి**



**కరీంనగర్,(సింగిడి):** శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వ దినాన్ని పురస్కరించుకుని కరీంనగర్ కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఈ-టెక్నో పాఠశాలలో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అల్ఫోర్స్ విద్యాసంస్థల డాక్టర్ వి. నరేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన శ్రీకృష్ణుడి విగ్ర హానికి ప్రత్యేక పూజలు నిర్వహించి వేడుకలను ప్రారంభిం చారు. ఈ సందర్భంగా విద్యార్థులు శ్రీకృష్ణుడు, రాధాదేవి వేషధారణలతో పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. శ్రీకృష్ణుడి జన్మవృత్తాంతాన్ని ప్రతిబింబించేలా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. పూజలు, భజనలు, సంకీర్తనలు, భగవద్గీత పారాయణం తదితర ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించారు. శ్రీకృష్ణ జన్మాష్టమి హిందువులకు అత్యంత విశిష్టమైన పండుగ అని, భక్తులు భక్తిశ్రద్ధలతో ఈ పర్వదినాన్ని జరుపుకుంటారని డాక్టర్ నరేందర్ రెడ్డి తెలిపారు. విద్యార్థులకు ముందస్తు జన్మాష్టమి శుభాకాంక్షలు తెలియజేస్తూ, శ్రీకృష్ణుడి ఆశీస్సులతో వారు ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాఠ శాల ప్రధా నోపాధ్యా యులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీ



**జమ్మికుంట,(సింగిడి):** జమ్మికుంట మండలం లోని విలాసాగర్ ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు ప్రభుత్వం అందించిన ఏకరూప దుస్తులను గ్రామ సర్పంచ్ గరిగంటి శ్రీకాంత్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలో ప్రైవేట్ పాఠశాలల్లో కన్నా మెరుగైన విద్యాభ్యాసం లభిస్తుందని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచడానికి ఉపాధ్యాయులతో పాటు గ్రామస్తులు కూడా సహకార అందించాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్యతోపాటు విజ్ఞాన వినోద కార్యక్రమాలు అందిస్తున్నారని నాణ్యమైన పౌష్టిక ఆహారాన్ని ప్రభుత్వం అందిస్తుందని ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని మెరుగైన విద్యను అభ్యసించాలని సూచించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు రజాక్ పాషా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అన్ని సదుపాయాలను ప్రభుత్వం కల్పిస్తుందని మెరుగైన విద్యను విద్యార్థులకు అందించడం జరుగుతుందని విద్యాతో పాటు నాణ్యమైన పౌష్టిక ఆహారాన్ని అందిస్తూ భావితరాలకు మంచి పౌరులను తయారు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గణేష్ మాజీ వార్డు సభ్యులు రాచపల్లి వెంకటేష్ రైతు నాయకులు పోతరవేన సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఆసుపత్రిలో నిలోఫర్ వైద్యుల విచారణ

**నారాయణపేట ప్రతినిధి,(సింగిడి):** నారాయణపేట ప్రభుత్వ ఆసుపత్రిలో వరుసగా జరుగుతున్న మృతి ఘటనలపై తక్షణ విచారణ. నారాయణపేట ప్రభుత్వ ఆసుపత్రిలో వరుసగా జరుగుతున్న మృతి ఘటనలపై ప్రభుత్వం తక్షణమే స్పందించి ఈ ఘటనలపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలికితీసేందుకు హైదరాబాద్‌లోని నిలోఫర్ ఆసుపత్రి నుంచి ప్రత్యేక వైద్యుల బృందాన్ని నారాయణపేటకు పంపించింది. విచారణ బృందంలో డాక్టర్ బాబురావు -- పీడియాట్రిక్ సర్జన్, డాక్టర్ కవిత పీడియాట్రిక్ ప్రొఫెసర్ ఉన్నారు.



వీరిద్దరూ నిలోఫర్ ఆసుపత్రి, హైదరాబాద్‌కు చెందిన చిన్నపిల్లల వైద్య నిపుణులు.

నారాయణపేట ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. సంపత్ కుమార్ సింగ్, సమక్షంలో హైదరాబాద్‌లోని నిలోఫర్ ఆసుపత్రికి చెందిన ప్రత్యేక వైద్యుల బృందం విచారణ చేపట్టింది. ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలు, చికిత్సకు సంబంధించిన వివరాలు, మృతి ఘటనలకు దారితీసిన పరిస్థితులను ప్రత్యేక వైద్యుల బృందం సమగ్రంగా పరిశీలించింది. అనంతరం విచారణ నివేదికను ప్రభుత్వానికి సమర్పించ నున్నారు. ప్రత్యేక వైద్యుల బృందం సమర్పించే నివేదిక ఆధారంగా ప్రభుత్వం తదుపరి చర్యలు తీసుకోనుందని అధికారవర్గాలు తెలిపాయి.

# రామచంద్రరావు గృహ నిర్బంధం దుర్మార్గం

**పరామర్శకు వెళ్తున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిని అడ్డుకోవడం అప్రజాస్వామికం**

**బిజెపి జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం**



**కరీంనగర్, (సింగిడి):** బీజేపీ రాష్ట్ర అధ్య క్షుడు ఎన్. రామచంద్రరావును పోలీసులు గృహ నిర్బం ధం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ బీజేపీ కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో మంగళవారం తెలంగాణ చౌక్‌లో నిరసన నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సాయిని మల్లేశం మాట్లాడుతూ నల్లగొండ జిల్లా బీజేపీ అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి నివాసంపై కాంగ్రెస్ శ్రేణులు దాడి చేసిన నేపథ్యంలో బాధితులను పరామర్శించేందుకు వెళ్తున్న రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావును గృహ నిర్బంధం చేయడం అప్రజా స్వామిక చర్య అన్నారు. బాధితులపై దాడి చేసిన వారిని వదిలేసి, పరామ ర్శకు వెళ్లే నాయకుడిని అడ్డు కోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కక్షసా ధింపు రాజకీయాలకు పాల్పడుతోందని, బీజేపీకి పెరుగు తున్న ఆదరణను చూసి ఓర్వలేకనే ఇలాంటి చర్యలకు దిగుతోందని ఆరోపించా రు. రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. దాడులకు పాల్పడిన కాంగ్రెస్ నాయకులను వెంటనే అరెస్ట్ చేయాలని, లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం చేస్తా మని హెచ్చరిం చారు. అరె స్టులకు బీజేపీ భయపడదని, ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై తమ పోరాటం కొన సాగుతుందని మల్లేశం స్పష్టం చేశారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు కన్నబోయిన ఓదెలు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుగొండ నాగేశ్వర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి, పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు, బీజేవైఎం, ఓబీసీ మోర్చా, మైనారిటీ మోర్చా నాయకులు, కార్పొ రేటర్లు, మండల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రభాతవ సింగిడి
ప్రతి రంగూ ఓ నిజం
Singidi
బుధవారం
2-9-2026

# పెబ్బేరులో అభివృద్ధి జోరు.. పేదల సంక్షేమమే ధ్యేయం!

**-పేదల సొంతింటి కలకు శ్రీకారం**
**-నీటి ఎద్దడికి చెక్. అభివృద్ధి పనుల్లో నాణ్యతకు పెద్దపీట**
**-మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్**




**పెబ్బేరు, (సింగిడి):** అర్హులైన పేదలందరికీ సొంతింటి కలను నెరవేర్చడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పెబ్బేరు మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. సోమవారం పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డులో నూతనంగా మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు ఆయన భూమిపూజ నిర్వహించారు. 3వ వార్డుకు చెందిన రేష్మ బేగం, జమీల్ అబ్దుల్, హడేకారి వరలక్ష్మి, క్రీ.శే. కృష్ణాజీలకు మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు చైర్మన్ భూమిపూజ చేసి, లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ సొంత స్థలం కలిగిన అర్హులైన పేద కుటుంబాలు ఇల్లు నిర్మించుకునేందుకు ప్రభుత్వం రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తోందన్నారు. లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించినట్లు తెలిపారు. మంజూరైన ఇళ్ల నిర్మాణ పనులను త్వరితగతిన ప్రారంభించి నిర్ణీత గడువులోగా పూర్తి చేసుకోవాలని సూచించారు. ఇళ్ల నిర్మాణానికి సంబంధించిన బిల్లుల నగదు నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లోనే జమ అవుతుందని, దళారులను నమ్మి ఎవరూ మోసపోవద్దని ఆయన సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వేసవి కాలం నాటికి తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా నూతనంగా చేపడుతున్న వాటర్ ట్యాంకుల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ కాంట్రాక్టర్లను ఆదేశించారు. సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని 3వ, 10వ వార్డుల్లో నిర్మిస్తున్న నూతన వాటర్ ట్యాంకుల నిర్మాణ పనుల పురోగతిని ఆయన వైస్ చైర్మన్ సుమిత్ర ఎల్లారెడ్డి, కౌన్సిలర్లు జములమ్మ, హరి శంకర్ నాయుడుతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ నిర్మాణ పనుల్లో ఎక్కడా నాణ్యతా లోపాలు తలెత్తకుండా అధికారులు, కాంట్రాక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. నిర్మాణంలో వినియోగించే సిమెంట్, ఇనుము, కాంక్రీట్ తదితర సామగ్రి నిర్దేశిత నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా చూడాలని ఆదేశించారు. పట్టణంలోని ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీటిని అందించడమే పాలకవర్గ ప్రధాన ధ్యేయమని తెలిపారు. నూతన వాటర్ ట్యాంకులు అందుబాటులోకి వస్తే ఆయా వార్డుల్లో నెలకొన్న కొరత గణనీయంగా తగ్గుతుందని పేర్కొన్నారు. నిర్మాణ పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. ఆర్టీసీ బస్టాండు ఆవరణలో చేపడుతున్న సీసీ బెడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ సంబంధిత కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. సోమవారం ఆర్టీసీ బస్టాండు పరిధిలో కొనసాగుతున్న నిర్మాణ పనులను వైస్ చైర్మన్ సుమిత్ర ఎల్లారెడ్డి, స్థానిక కౌన్సిలర్లు పర్వీన్ షకీల్, జములమ్మలతో కలిసి చైర్మన్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్మాణ పనుల్లో ఎలాంటి లోపాలకు తావులేకుండా నిబంధనల ప్రకారం నాణ్యమైన కాంక్రీట్ మిశ్రమాన్ని వినియోగించాలని సూచించారు. పనుల్లో నాణ్యత విషయంలో రాజీ పడరాదని స్పష్టం చేశారు. బస్టాండులో బస్సుల రాకపోకలకు, ప్రయాణికుల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పనులను వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే మున్సిపల్ పాలకవర్గ లక్ష్యమని చైర్మన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సునీల్ రెడ్డి, కాంట్రాక్టర్ కృష్ణకుమార్ రెడ్డి, వార్డు అధికారి విష్ణు, స్థానిక నాయకులు పెద్ద రాములు, వైస్ చైర్మన్ సుమిత్ర ఎల్లారెడ్డి, కౌన్సిలర్లు జములమ్మ, హరి శంకర్ నాయుడు, వార్డు అధికారి విష్ణు, నాయకులు పెద్ద రాముడు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రమంత్రికి స్వాగతం పలికిన బిజెపి నాయకులు



**అమరచింత, (సింగిడి):** కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి, పాలమూరు ఎంపీ డీ.కే. అరుణకు అమరచింత బీజేపీ నాయకులు సోమవారం జూరాల ప్రాజెక్టు వద్ద ఘనస్వాగతం పలికారు. అలంపూర్ జోగులాంబ గద్వాల జిల్లాలో పర్యటించి అనంతరం జూరాల ప్రాజెక్టు, అమరచింత మీదుగా మంత్రి వెళ్తున్న సమయంలో ప్రాజెక్టు వద్ద బీజేపీ రాష్ట్ర నాయకులు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో మంత్రి ఎంపీకి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు కిషన్ రెడ్డికి శాలువా పూలమాలతో సన్మానం జరిపారు. మంత్రి కిషన్ రెడ్డిని సన్మానించిన వారిలో బిజెపి నాయకులు అమరచింత చేనేత సహకార సంఘం అధ్యక్షులు తిరుమల రఘు, కౌన్సిలర్లు విష్ణు, ఉషన్న, చేనేత సహకార సంఘం డైరెక్టర్లు ఎం అనిల్, గోవర్ధన్, మ్యా డం కృష్ణయ్య బిజెపి మండల ఉపాధ్యక్షులు భీమ్సేన్ కుమార్, సీనియర్ నాయకులు నరాల నారాయణ మరాటి అశోక్ కుమార్, కిష్టం పల్ సర్పంచ్ మల్లారెడ్డి, ఆత్మకూరు బిజెపి మండల అధ్యక్షులు అశోక్ భూపాల్, ఆంజనేయులు, కురువ హరీష్, ఉప సర్పంచ్ ఎల్లన్న తో పటు స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఓటు హక్కును భద్రపరుచుకోండి: మున్సిపల్ కమిషనర్ రాఘవేందర్ రెడ్డి



**ఆమనగల్లు, (సింగిడి):** ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని విఠయిపల్లిలో ఎస్ఐఆర్ 2026లో భాగం గా ఏఈఆర్వో, మున్సిపల్ కమిషనర్ ఎస్.రాఘవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో హియరింగ్ నిర్వహించారు. నో మ్యాపింగ్, డిస్క్రెపెన్సీస్ కారణంగా నోటీసులు అందుకున్న ఓటర్లు తమ గుర్తింపు పత్రాలను అధికారులకు సమర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీలోని మిగతా పోలింగ్ స్టేషన్లలో నోటీసులు అందు కునే ఓటర్లు తప్పకుండా హాజరై డాక్యుమెంట్స్ సమర్పించి తమ ఓటు హక్కును భద్రపరుచుకోవాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు. స్పెషల్ ఆఫీసర్ అనిత, మున్సి పల్ ఐసీ మేనేజర్ అంజనేయులు ,బిఎల్ఓ సూపర్వైజర్ రాజశేఖర్ , బిఎల్ఓ పాపయ్య మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## అర్హతులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పిస్తాం




**అల్వాల్, (సింగిడి):** అర్హతులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పిస్తామని డిసి భోగేశ్వర్లు పేర్కొన్నారు.సర్ ప్రక్రియ లో ఓటు హక్కు కల్పించుట ప్రక్రియలో నోటీసులు అందుకున్న వారిచే ఆయన అవగాహన కల్పించారు. వారికి కావలసిన ధ్రువీకరణ పత్రాలుఅందజేయాలని సరి చేసుకుని ప్రతి ఒక్కరు ఓటు హక్కు పొందే విధంగా బాధ్యతగా వ్యవహరించాలని అధికారులకు ఆదేశించారు

## లోక్ అదాలత్ సద్వినియోగం చేసుకోండి



**ఆమనగల్లు(సింగిడి):** సెప్టెంబర్ 12 న ఆమనగల్లు కోర్టు ఆవరణలో నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ ని ఆమనగల్లు, కడ్తాల్, మాడ్గుల, తలకొండపల్లి మండల ప్రజలు సద్వినియోగం చేసుకో వాలని ఆమనగల్లు న్యాయ మేజిస్ట్రేట్ అరుణ్ కుమార్ నారం తెలిపారు. సోమవారం జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం నేపథ్యంలో ఆమనగల్లు కోర్టులో న్యాయ మేజిస్ట్రేట్ అరుణ్ కుమార్ నారం అధ్యక్షతన సమన్వయ సమావేశం నిర్వహించారు.. ఈ సమావేశానికి వివిధ మండలాల పోలీస్, ఎక్సైజ్ అధికారులు హాజరయ్యారు.పెండింగ్ కేసుల పరిష్కారానికి అధికారులంతా పరస్పర సమన్వయంతో పనిచేయాలని మేజిస్ట్రేట్ సూచించారు. కాంపౌండబుల్ మరియు దీర్ఘకాలిక కేసులను గుర్తించి ఎక్కువ కేసులు పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని ఆయన ఆదేశించారు.రాజీ మార్గమే రాచ మార్గమని, వివిధ మండలాల ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు.

## మానవాళి మనుగడకు మొక్కలే జీవనాధారం

**–మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమత వెంకట్ రెడ్డి..**



**చేవెళ్ల (సింగిడి):** చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని పామేన గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల, సంస్కృతి స్కూల్‌లో వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమత వెంకట్‌రెడ్డి, స్థాని క కౌన్సిలర్ ధవల్గారి గోపాల్‌రెడ్డి పాల్గొని మొక్కలు నాటారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని సూచించారు. నాటిన మొక్కలను సంరక్షించి అవి పెద్దవిగా పెరిగేలా చూడాలని కోరారు. పచ్చదనం పెంపుతోనే ఆరోగ్య కరమైన వాతావరణం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్, కౌన్సిలర్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యా సేవలు చిరస్మరణీయం – ఆత్మీయ వీడ్కోలుతో ఘన సన్మానం



**పెబ్బేర్, (సింగిడి):** పెబ్బేర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తెలుగు అధ్యాపకురాలు కృష్ణకుమారి పదవీ విరమణ సందర్భంగా సోమవారం ఆత్మీయ వీడ్కోలు, సన్మాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ భద్రాసేన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ భద్రాసేన్ మాట్లాడుతూ కృష్ణకుమారి సుదీర్ఘకాలం తెలుగు అధ్యాపకురాలిగా అందించిన సేవలను కొనియాడారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు తెలుగు భాష, సాహిత్యంపై వారిలో ఆసక్తిని పెంపొందించేందుకు ఆమె చేసిన కృషి అభినందనీయమన్నారు. విద్యార్థుల పట్ల ఆప్యాయతతో వ్యవహరిస్తూ, తనదైన బోధనా విధానంతో ఎంతోమంది విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేశారని పేర్కొన్నారు. కార్యక్రమానికి హాజరైన రామన్నపేట ప్రభుత్వ జూని యర్ కళాశాల ప్రిన్సిపల్ జగదీష్, ప్రముఖ తెలుగు రచయిత డాక్టర్ మేకల ఇంద్రాదేవి, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్వెం కటప్రసాద్, డిగ్రీ కళాశాల అధ్యాపకులు తదితరులు కృష్ణకుమారి సేవలను ప్రశంసిం చారు. తెలుగు భాషాభివృద్ధికి, విద్యార్థుల్లో భాషా సాహిత్యాల పట్ల ఆసక్తిని పెంపొందించడంలో ఆమె చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు. అనంతరం కృష్ణకుమారి, ఆమె జీవిత భాగస్వామి ప్రభాకర్‌ను కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది ఘనం గా సన్మానించారు. శాలువాలు కప్పి, జ్ఞాపికలు అందజేసి వారి సేవలను గౌరవించారు. ఈ సందర్భంగా పలువురు అధ్యాపకులు, అతిథులు మాట్లాడుతూ ఉద్యోగ విరమణ అనేది సేవా జీవితానికి ముగింపు మాత్రమేనని, సమాజానికి అందించే సేవలకు అది ము గింపు కాదన్నారు. కృష్ణకుమారి భవిష్యత్తులోనూ తెలుగు భాష, సాహి త్య రంగాల్లో తన అనుభవాన్ని కొనసాగించాలని ఆకాంక్షించారు. కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు కృష్ణకుమారి దంపతు లకు ఆత్మీయ వీడ్కోలు పలికారు. వారి పదవీ విరమణ అనంతర జీవితం ఆనందమయంగా, ఆరోగ్యకరంగా సాగాలని శు భాకాంక్షలు తెలిపారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రాధాన్యం

**-ప్రజావాణిలో వచ్చిన ప్రతి అర్జీని పరిష్కరిస్తాం**
**-జిల్లా రెవెన్యూ అధికారి మాలతి**



**మేడ్చల్ కలెక్టరేట్, (సింగిడి):** ప్రజా సమస్యల పరిష్కారానికి తమ మొదటి ప్రాధాన్యమని జిల్లా రెవె న్యూ అధికారి మాలతి స్పష్టం చేశారు.ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి మాలతి మాట్లాడుతూ, ప్రజావాణిలో సమర్పించిన ప్రతి దరఖా స్తును సంబంధిత శాఖల అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, చట్టపరిధి,లో త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజల ఫిర్యాదుల పట్ల అధి కారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. సోమ వారం జిల్లా సమీకృత కలెక్టరేట్ సముదాయం (ఐ డి ఓ సి) సమావేశ మందిరంలో నిర్వహించిన 'ప్రజావాణి' కార్యక్రమానికి జిల్లా రెవెన్యూ అధికారి, జిల్లా న్యాయ అధికారి హాజరై, ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రజావాణికి వచ్చే ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత శాఖల అధికారులకు సత్వర పరిష్కారం కోసం పంపుతున్నట్లు తెలిపారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై ప్రజల నుంచి మొత్తం 86 దరఖాస్తులు అందాయన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పదవీ విరమణ సన్మాన మహోత్సవం

**ఎంపీడీఓ ఎస్. సునీతకు ఘన సన్మానం**



**శ్రీరంగాపూర్, (సింగిడి):** శ్రీరంగాపూర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా (ఎంపీడీఓ) విధులు నిర్వహించిన ఎస్. సునీత పదవీ విరమణ సందర్భంగా సోమవారం మండల కేంద్రంలో ఘనంగా సన్మాన మహోత్సవం నిర్వహించారు. మండల స్పెషల్ ఆఫీసర్ సుధారాణి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, మండల సిబ్బంది ఆమెకు ఆత్మీయ వీడ్కోలు పలికారు. ఎస్. సునీత 1986 మార్చి 25న జూనియర్ అసిస్టెంట్‌గా ఉద్యోగ ప్రస్థానం ప్రారంభించి, వివిధ ప్రాంతాల్లో సీనియర్ అసిస్టెంట్, సూపరింటెండెంట్ తదితర హోదాల్లో సేవలందించారు. అనంతరం శ్రీరంగాపూర్ ఎంపీడీఓగా 2026 జూన్ 24 నుంచి ఆగస్టు 31 వరకు రెండు నెలల ఏడు రోజుల పాటు విధులు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరంగాపూర్ సర్పంచ్ మద్దిలేటి, కంబాలపూర్ సర్పంచ్ విజయ్ మాట్లాడుతూ.. సునీత తక్కువ కాలం ఎంపీడీఓగా పనిచేసినప్పటికీ మండల అభివృద్ధి కార్యక్రమాలు, గ్రామ పంచాయతీలతో సమన్వయం విషయంలో తనదైన ముద్ర వేశారని కొనియాడారు. పదవీ విరమణ అనంతరం ఆమె కుటుంబ సభ్యులతో ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ, ఎంఈఓ, ఏపీఓ, డీపీఓ, డీటీ, హౌసింగ్ ఏఈ, మండల పరిషత్ సిబ్బంది, గ్రామ సర్పంచులు, అధికారులు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్. సునీతను శాలువాతో సన్మానించి ఘనంగా వీడ్కోలు పలికారు.

# రోడ్డు కోసం.. సునీత లక్ష్మారెడ్డి పాదయాత్ర



**వెల్దుర్తి,(సింగిడి):** మెదక్ జిల్లా వెల్దుర్తి--పిల్లికొట్టాల డబుల్ రోడ్డు నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సోమవారంనాడు ఉదయం పాదయాత్ర నిర్వహించారు. నర్సాపూర్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి సునీతా లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు వెల్దుర్తి మండలం నుండి మెదక్ కలెక్టరేట్ వరకు పాదయాత్రగా బయలుదేరారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో రహదారి నిర్మాణానికి నిధులు మంజూరు చేసినా.. ప్రభుత్వం మారిన అనంతరం వాటిని రద్దు చేసి పనులు నిలిపివేశారని నాయకులు ఆరోపించారు. రహదారి అధ్వానంగా ఉండటంతో ప్రజలు, రైతులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వెంటనే నిధులు విడుదల చేసి డబుల్ రోడ్డు పనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. కలెక్టర్‌కు వినతిపత్రం ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు.

# ప్రజావాణిలో 18 అర్జీలు స్వీకరించిన అధికారులు



**ఆమనగల్లు,(సింగిడి):** ఆమనగల్లు మండల కేంద్రంలో ఎంపిడిఓ కార్యాలయం సమావేశ భవనంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన అధికారులు హాజరై ప్రజల నుండి అర్జీలను స్వీకరిం చారు. ఈ కార్యక్రమంలో మొత్తం 18 విజ్ఞప్తులు అందగా, అత్యధికంగా రెవెన్యూ శాఖకు 11 దరఖాస్తులు వచ్చాయి.హౌసింగ్ శాఖకు 5, మున్సి పాలిటీకి 1, విద్యుత్ శాఖకు 1 చొప్పున అర్జీలు సమర్పిం చారు. అందిన దరఖాస్తులను సంబంధిత అధికారులకు అప్పగించి, నిర్ణీత గడువు లోగా సమస్యలను పరిష్కరించాలని మండల అధికారులు ఆదేశించారు.

## ప్రతిపక్ష కౌన్సిలర్లకు నిధుల్లో వివక్ష మున్సిపాలిటీ ముందు బీజేపీ ధర్నా



**అమరచింత, (సింగిడి):** మున్సిపాలిటీలో ప్రతిపక్ష వార్డు కౌన్సిలర్లకు నిధుల కేటాయింపులో వివక్ష చూపుతున్నారని ఆరోపిస్తూ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో సోమవారం మున్సిపాలిటీ ముందు ధర్నా నిర్వహించారు. మున్సిపల్ ఎన్నికల ముందు మంత్రి 15 కోట్ల నిధులు మంజూరు చేసి ప్రతి వార్డుకు కోటి రూపాయల చొప్పున కేటాయిస్తామని భూమి పూజ చేశారని, ఇప్పుడు విడుదలైన 7 కోట్లలో 3, 4, 6 వార్డులకు సున్నా నిధులు కేటాయించారని బీజేపీ నాయకులు ఆరోపించారు. విడుదలైన నిధులను అన్ని వార్డులకు సమానంగా పంచాలని, ఆత్మకూరు చరిత్రలో ఇలా ప్రతిపక్ష వార్డులకు వివక్ష జరగలేదని అన్నారు. అలాగే మున్సిపాలిటీలో దోమల నివారణకు వెంటనే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. పురపాలక కౌన్సిల్ మీటింగ్ ను బహిష్కరించి బయటకు వచ్చి ధర్నా చేసిన ప్రతిపక్ష కౌన్సిలర్లు జిందే జ్యోతి, పుల్లరి భరత్, చెట్ల లలిత, అల్లి శంకరమ్మలకు మద్దతుగా ఈ ధర్నా చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు కే. ఆనంద్, పట్టణ అధ్యక్షుడు సురేష్, రమేష్, చందు, సమ్మదు, చెట్ల నరేందర్, బాలకృష్ణ, మాల శ్యామ్, ఆనంద్, నవీన్ చిన్న వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## నియోజకవర్గ పునర్విభజనలో అమరచింతకు స్థానం కల్పించండి

**–కేంద్రమంత్రికి డెవలప్మెంట్ ఫోరమ్ కమిటీ సభ్యుల వినతి**



**అమరచింత, (సింగిడి):** నియోజకవర్గ పునర్విభజనలో అమరచింతను నియోజకవర్గంగా ప్రకటించి కోల్పోయిన నియోజకవర్గానికి న్యాయం చేయాలని అమరచింత డెవలప్మెంట్ ఫోరం సభ్యులు సోమవారం కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, పాలమూరు ఎంపీ డీకే అరుణ, గద్వాల పర్యటన ముగించుకొని అమరచింత మీదుగా నారాయణపేట పర్యటనకు వెళుతున్న సందర్భంలో ఆయన కొంత సేపు అమరచింతలో ముచ్చటించారు. ఈ సందర్భంగా డెవలప్మెంట్ ఫోరం సభ్యులు సత్యందర్ , కోరి శ్రీనివాసులు, రాజు మంత్రికి నియోజకవర్గ ప్రాధాన్యత పై వివరిస్తూ వినతి పత్రాన్ని అందజేశారు. గతంలో నియోజకవర్గంగా ఉన్న అమరచింతను కొందరు రాజకీయ నాయకులు స్వార్థంతో విడగొట్టారని కోల్పోయిన పూర్వ వైభవాన్ని డీలిమిటేషన్ లో అమరచింతకు స్థానం కల్పించాలని మాత్రమే కోరారు.

## రూ.15 కోట్లతో అభివృద్ధి పనులు: చైర్మన్ పత్యనాయక్



**ఆమనగల్లు, (సింగిడి):** ఆమనగల్లు మున్సిపాలిటీలో రూ. 15 కోట్ల వ్యయంతో చేపట్టనున్న అభి వృద్ధి పనులపై మున్సిపల్ చైర్మన్ పత్యనాయక్ అధికారులతో కలిసి స్థల పరిశీలన నిర్వహించారు. సెప్టెంబర్ 3, 2026 ఉదయం 10 గంటలకు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చేతుల మీదుగా తొమ్మిదో వార్డు శ్రీకాంత్ కాలనీలో సీసీ రోడ్డు ప్రారంభోత్సవం జరగనుంది.. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మున్సిపాలిటీని అన్ని రంగాల్లోనూ ముందుకు తీసుకెళ్తామని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి చేస్తామని చైర్మన్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ రాఘవేందర్ రెడ్డి, కౌన్సిలర్లు ఎర్ర వోలు మహేష్, మొక్తాల వెంకటయ్య,కో అప్షన్ ఖాదర్, నాయకులు పూసలి సత్యం, మహేష్ తదితరులు పాల్గొన్నారు

## జాతీయ మహాసభలను జయప్రదం చేయండి

**కోడేరు (సింగిడి):** అక్టోబర్ 6న ఉస్మానియా యూనివర్సిటీలో నిర్వహించే మాదిగ విద్యార్థుల జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని ఎం ఎస్ ఎఫ్ నాగర్ కర్నూల్ జిల్లా కోయించార్జ్ రమేష్ మాదిగ పిలుపునిచ్చారు సోమవారం నాడు మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎంఎస్ఎఫ్ కమిటీని ఏర్పాటు చేశారు విద్యార్థుల హక్కులు సామాజిక న్యాయం కోసం ప్రతి విద్యార్థి ఉద్యమంలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు .

కాంగ్రెస్ పార్టీ నూతన మండల అధ్యక్షుడు

## గుడుపల్లి పెంటారెడ్డికి ఘన సన్మానం



**చేవెళ్ళ(సింగిడి):**
చేవెళ్ళ నియోజకవర్గం షాబాద్ మండలంలో కాంగ్రెస్ పార్టీ నూతన మండల అధ్యక్షుడు గుడుపల్లి పెంటారెడ్డిని పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పామేన భీం భరత్ హాజరై పెంటారెడ్డిని శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా గుడుపల్లి పెంటారెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకంతో మండల అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించిన పార్టీ అధిష్ఠానానికి, నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. మండలంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు, ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. మండల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు. పార్టీ నాయకులు మాట్లాడుతూ పెంటారెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్ర మంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజల చెంతకే పాలన.. గ్రామాల అభివృద్ధే ధ్యేయం!



**బల్మూరు, (సింగిడి):**
బల్మూర్ మండలం తుమ్మన్‌పేట గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని స్థానిక అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ గారు ముఖ్య అతిథిగా హాజరై ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ.. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన, ప్రజా సమస్యల సత్వర పరిష్కారమే లక్ష్యంగా పాలన సాగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు రాంప్రసాద్ గౌడ్, డీసీసీ ప్రధాన కార్యదర్శి మల్ రెడ్డి వెంకట్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నిరంజన్ గౌడ్, సీనియర్ నాయకుడు సుధాకర్ గౌడ్, జిల్లా నాయకులు కాశన్న యాదవ్, మాజీ సర్పంచ్ నర్సింగ్ రావు, మాజీ సర్పంచి శ్రీనివాస్, మోహన్ రెడ్డి, మాజీ సర్పంచ్ తిరుపతిరావు, మండల్ ఉపాధ్యక్షుడు మైసన్న, మండల్ ంషి సెల్ అధ్యక్షుడు మహేష్, మండల్ ాదీజ అధ్యక్షుడు శివ, యాదగిరి రావు, వెంకటయ్య, రామచంద్ర రెడ్డి, వీ=ా, వీూణూ, పంచాయతీ కార్యదర్శి ఈూా, ాాజుూ, ఉపసర్పంచి రాజారావు, వార్డ్ మెంబర్లు, మండల యూత్ నాయకులు అనిల్ గౌడ్, మక్సూత్, శివ, మల్లికార్జున్, వివిధ గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## హైదర్‌షాకోట్‌లో అర్ధరాత్రి అగ్నిప్రమాదం : 5 బైకులు దగ్ధం



**రాజేంద్రనగర్, (సింగిడి):**
రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని హైదర్‌షాకోట్ డివిజన్ సాయిరాం నగర్ కాలనీలో ఆదివారం అర్ధరాత్రి భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఒక ఇంట్లో పార్క్ చేసి ఉంచిన ద్విచక్ర వాహనాల్లో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో ఐదు బైక్‌లు పూర్తిగా కాలి బూడిదయ్యాయి. ?స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... అర్ధరాత్రి సుమారు 3:30 గంటల ప్రాంతంలో ఇంట్లో నిలిపి ఉంచిన బైక్‌లలో ఒక్కసారిగా అగ్నికీలలు ఎగిసిపడ్డాయి. వాహనాల్లో పెట్రోల్ ఉండటంతో మంటలు వేగంగా పక్కనే ఉన్న ఇతర వాహనాలకు విస్తరించాయి. కాలనీ అంతటా దట్టమైన పొగలు అలుముకోవడంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురై ఇళ్ల నుంచి సురక్షితంగా బయటకు పరుగులు తీశారు. ఈ ప్రమాదంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఎవరో కావాలనే బైక్‌లకు నిప్పంటించి ఉంటారని స్థానికులు భావిస్తున్నారు. ఘటనా స్థలంలోని సీసీటీవీ ఫుటేజ్‌ను పరిశీలించగా, అర్ధరాత్రి 3:30 గంటల సమయం లో ఒక గుర్తుతెలియని వ్యక్తి అక్కడ సంచరించినట్లు దృశ్యాలు నమోదయ్యాయి. సమాచారం అందుకున్న నార్సింగి పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. ఇది ప్రమాదవశాత్తు జరిగిన అగ్నిప్రమాదమా? లేక సీసీటీవీలో కనిపిస్తున్న వ్యక్తి కావాలనే నిప్పు పెట్టాడా? అనే కోణంలో పోలీసులు విచారణ ముమ్మరం చేశారు.

# సంచార జాతుల అభివృద్ధి కోసం ప్రభుత్వం పాటుపడాలి

- సంచార జాతులు... స్థిర నివాసానికి ప్రభుత్వం పక్కా ఇల్లు కట్టివ్వాలి
- సంచార జాతుల అభివృద్ధికి శాశ్వత ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలి
- కేంద్ర సంచార జాతుల బోర్డు మాజీ చైర్మన్ శ్రీ బికు రాంజీ ఇదాతే





**జవహర్ నగర్ (సింగిడి):** సంచార జాతుల అభివృద్ధి కోసం ప్రభుత్వం పాటుపడాలని సంచార జాతుల స్థిర నివాసానికి ప్రభుత్వం పక్కా ఇల్లు కట్టివ్వాలని, సంచార జాతుల అభివృద్ధికి శాశ్వతంగా ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలని కేంద్ర సంచార జాతుల బోర్డు మాజీ చైర్మన్ శ్రీ బికు రాంజీ పేర్కొన్నారు. మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్ జవహర్ నగర్ దేవేందర్ నగర్ లోని వడ్డే ఓబన్న విగ్రహ ప్రాంగణంలో సోమవారం 75వ సంచార జాతుల విముక్తి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కేంద్ర సంచార జాతుల బోర్డు మాజీ చైర్మన్ శ్రీ బికు రాంజీ ఇదాతే ముఖ్యఅతిథిగా హాజరై వడ్డే ఓబన్న విగ్రహానికి పూల మాలలు వేసి వందనం సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వాతంత్రం సిద్ధించి 80 ఏళ్లు గడుస్తున్నా సంచార జాతుల జీవితాల్లో ఎలాంటి పురోగతి కనిపిస్తలేదని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఓటు బ్యాంకు గానే వాడుకుంటున్నారే తప్పితే చేసిందేమీ లేదని శాశ్వతంగా ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేసి సంచార జాతుల్లో కొత్త కాంతులు నింపాలని ఆయన తెలిపారు. సంచార జాతుల 75వ విముక్తి దినోత్సవాన్ని పురస్కరించుకొని సంచారజాతుల అభివృద్ధి మండలి రాష్ట్ర సహ కార్యదర్శి నర్ర మహేష్ ఆధ్వర్యంలో సోమవారం ఆత్మగౌరవ పోరాటాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి ఇన్నేళ్లయినా సంచార జాతులు ఆర్థికంగానూ సామాజికంగాను ఎదగలేదని రాజకీయంగా ప్రాతినిధ్యం సరిగా లేదని తెలిపారు. భారతదేశంలో సంచార సమాజాలను మూడు సమూహాలుగా వర్గీకరించవచ్చునని వేట సేకరణ చేసేవారు, పశుపోషకులు, సంచార లేదా ఆహారం కోసం ఉత్పత్తి చేసే సమూహాలని వీరులో సంచార జాతులు భారతదేశంలో నిర్లక్ష్యానికి గురయ్యారని వివక్షతకు గురైన సామాజిక సమూహమే ఈ సంచార జాతులని తెలిపారు. సంచార జాతులు తమ జీవనోపాధి కోసం ఒక ప్రదేశం నుండి మరొక ప్రదేశానికి ప్రయాణించే సమాజాల సమూహంగా ప్రసిద్ధి చెందా రని తెలిపారు. వారిలో కొందరు జ్యోతిష్యులు, ఇంద్రజాలకులు సంచార ఆయుర్వేదిక వైద్యులు, గారడి చేసేవారు, విన్యాసకులు, నటులు, పాములు ఆడించేవారు, పచ్చబొట్లు వేసేవారు, తిరగల్లు తయారు చేసేవారు, బుట్టలు అల్లేవారు కొంతమంది సుమారు 8 సంచార సమూహాలుగా గుర్తించబడ్డారని తెలిపారు. భారతదేశంలో దాదాపు పది లక్షల మంది సంచార జాతులు మిళితమై ఉన్నారని భారతదేశంలో సంచార జాతులు సుమారు ఏడు శాతం మేర ఉన్నారని అంచనా. ఆగస్టు 31వ తేదీన 75వ సంచారజాతుల విముక్తి దినోత్సవాన్ని జరుపుకోవడం ముదావహమన్నారు. భారతదేశంలోని సంచారజాతుల పిల్లలకు చదివించడానికి ప్రత్యేక గురుకులాలు ఏర్పాటు చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక నిధులు అందజేయాలని సంస్కృతి సారధులైన వారికి స్వాతంత్ర సమరయోధులుగా శివాజీ, రాణా ప్రతాప్, సుభాష్ చంద్రబోస్ సైన్యంలో పనిచేసి మొగలాయిలను ఆంగ్లయలను ఎదిరించిన సంచార జాతులను సామాజికంగా ఆర్థికంగా అణిచివేయడం శోచనీయమని కేంద్ర ప్రభుత్వం వెంటనే సంచార జాతులకు ప్రత్యేక స్కీములను ప్రవేశపెట్టి వారికి సరైన ఉపాధి మార్గాలు చూపాలని తెలిపారు. అనంతరం సామాజిక సమరసతా వేదిక కళా విభాగం అఖిలభారత కన్వీనర్ అప్పల ప్రసాద్ పాల్గొని సంచార జాతులు కలిసికట్టుగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్వర్ణకుమార్ చిరంజీవి నర్రా మహేష్, దుర్గేష్, రాము పాల్గొన్నారు.

## బోనాల జాతరకు డీజేలకు నో పర్మిషన్

**కల్వకుర్తి (సింగిడి):**
కల్వకుర్తి పట్టణంలో రేపు నిర్వహించనున్న బోనాల పండుగను ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా నిర్వహించేందుకు పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. బోనాల పండుగ సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పోలీసుల నిబంధనలపై పట్టణ పోలీస్ స్టేషన్‌లో సోమవారం పీస్ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశానికి పట్టణంలోని బోనాల నిర్వాహకులు, యువకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఐ భీమ్ కుమార్, ఎస్ఐ కురుమూర్తి మాట్లాడుతూ, బోనాల పండుగ సందర్భంగా ప్రతి ఒక్కరూ పోలీసుల సూచనలు, నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. పండుగ పేరుతో రోడ్లను బ్లాక్ చేసి ప్రజలకు, వాహనదారులకు ఇబ్బందులు కలిగించవద్దని హెచ్చరించారు. బోనాల ఊరేగింపులను క్రమబద్ధంగా నిర్వహిస్తూ ట్రాఫిక్‌కు ఎలాంటి అంతరాయం కలగకుండా చూడాలని సూచించారు. డీజేలకు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతి ఉండదని పోలీసులు స్పష్టం చేశారు. డీజేలు ఏర్పాటు చేసి శబ్ద కాలుష్యానికి కారణమవడం, ఇతరులకు ఇబ్బందులు కలిగించడం వంటివి చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. బోనాలు, ఘట్టాలు, ఊరేగింపులను నిర్ణీత సమయానికి పూర్తిచేసేలా నిర్వాహకులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని



సూచించారు. అలాగే పండుగ సందర్భంగా ఎక్కడైనా గొడవలు, ఘర్షణలు లేదా శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ఘటనలు చోటుచేసుకుంటే అందుకు నిర్వాహకులే బాధ్యత వహించాల్సి ఉంటుందని పోలీసులు స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘించి ఎవరైనా గొడవలకు దిగినా, పోలీసుల విధులకు ఆటంకం కలిగించినా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో, సంతోషకరమైన వాతావరణంలో నిర్వహించుకోవాలని, ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని సీఐ భీమ్ కుమార్, ఎస్ఐ కురుమూర్తి కోరారు. పండుగ సందర్భంగా ప్రజల భద్రతకు అవసరమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

## రక్తదానం.. ప్రజాసేవలో మరో అడుగు

**శ్రీరంగాపూర్, (సింగిడి):**
ప్రజాసేవలో రక్తదానం కూడా ఒక ముఖ్యమైన భాగమని భావిస్తూ శ్రీరంగాపూర్ మండలానికి చెందిన మాజీ సింగిల్ విండో చైర్మన్ జగన్నాథం నాయుడు సోమవారం రక్తదానం చేశారు. నిస్వార్థ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన కార్యక్రమంలో ఆయన స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేశారు. ప్రాణాపాయంలో ఉన్న వారికి రక్తం అందించడం ద్వారా ఒకరి ప్రాణాలను కాపాడే అవకాశం ఉంటుందని, ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉన్న సమయంలో రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని జగన్నాథం నాయుడు పిలుపునిచ్చారు. "ప్రజాసేవ అంటే కేవలం రాజకీయాలు, సామాజిక కార్యక్రమాలకే పరిమితం కాదు.. అవసరమైన సమయంలో రక్తదానం చేసి ప్రాణాలను కాపాడటం




కూడా నిజమైన ప్రజాసేవే" అని పేర్కొన్నారు. రక్తదానం చేసిన జగన్నాథం నాయుడును పలువురు అభినందించారు.

## టియుడబ్ల్యూజే హెచ్ 143 యూనియన్ అధ్యక్షుడిగా అమర్‌నాథ్

**జడ్చర్ల, (సింగిడి):**
జడ్చర్ల మండల కార్యవర్గాన్ని సోమవారం ఎన్నుకున్నారు. టిడబ్ల్యుజే హెచ్ 143 యూనియన్ అడా కమిటీ ఆధ్వర్యంలో జడ్చర్ల పట్టణంలోని స్థానిక అంబేద్కర్ కళాభవన్ లో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సభ్యులకు నూతన సభ్యత్వాలను అందజేశారు. పట్టణం జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొని సభ్యత్వం కార్యక్రమాలు చేపట్టారు.. అధ్యక్ష పదవి కోసం తీవ్ర పోటీ నడిచింది. చివరకు టీవీ5 అమర్నాథ్ గౌడ్ ను అధ్యక్షునిగా ఎన్నుకోవడం జరిగింది. ప్రధాన కార్యదర్శిగా నవ తెలంగాణ శ్రీకాంత్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా ఎం.డి. ఖాజా మెయిన్ ఉద్దీన్, రఘు కోశాధికారిగా, ఎస్. చెన్నయ్య సంయుక్త కార్యదర్శిగా, వడ్ల వేణు, సురేష్, ప్రచార కార్యదర్శిగా కిరణ్ కుమార్ కార్యనిర్వహణ సభ్యులుగా అశోక్ కుమార్, మహేష్ కుమార్, నిసార్, లను ఎన్నుకోవడం జరిగింది. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తామని..




యూనియన్ బలోపేతం చేస్తామని నూతన కార్యవర్గ సభ్యులు స్పష్టం చేశారు. అడా కమిటీ అధ్యక్ష కార్యదర్శులు వి. శివకుమార్, చింతకాయల వెంకటేష్, సభ్యులు రవికుమార్, నరేంద్ర గౌడ్ పాల్గొన్నారు.

## నాగరాలలో పౌర హక్కుల దినోత్సవం



**శ్రీరంగాపూర్, (సింగిడి):**
శ్రీరంగాపూర్ మండలం నాగరాల గ్రామపంచాయతీలో సోమవారం పౌర హక్కుల దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సీలను కులం పేరుతో దూషించడం, అవమానించడం చట్టరీత్యా నేరమని అధికారులు వివరించారు. ప్రతి ఒక్కరూ సమానత్వాన్ని పాటిస్తూ, ఇతరుల హక్కులను గౌరవించాలని సూచించారు. ఈ సందర్భంగా ఎస్ఐ హిమబిందు మాట్లాడుతూ.. కులం, మతం పేరుతో ఎవరినీ కించపరచడం లేదా అవమానించడం చేయరాదని అన్నారు. ఎస్సీలపై వివక్ష చూపడం, కులం పేరుతో దూషించడం వంటి చర్యలకు చట్టపరమైన చర్యలు ఉంటాయని తెలిపారు. ప్రజలు చట్టాలపై అవగాహన పెంచుకుని, సామాజిక సమానత్వాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారుఎస్సై హిమబిందు మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలు పరస్పరం సోదరభావంతో మెలగాలని, ఎలాంటి వివక్షకు తావివ్వకుండా సామాజిక ఐక్యతను పెంపొందించాలని కోరారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ సి. కురుమయ్య, విలేజ్ సెక్రటరీ యాదగిరి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆర్. నరేందర్ రెడ్డి, హెడ్మాస్టర్ కంటే వెంకటస్వామి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

### శ్రద్ధాంజలి ఘటిస్తున్న ఖమ్మం పార్లమెంటరీ నియోజకవర్గ టిడిపి కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం



**మధిర, (సింగిడి):**
ఎన్టీఆర్ జిల్లా వత్సవాయి మండలం, తాళ్లూరు గ్రామం మాజీ సర్పంచ్ సీనియర్ టిడిపి నాయకులు స్వర్గీయ బొల్లా బాబు ప్రసాద్ విగ్రహ ఆవిష్కరణ సంస్కరణ సభలో విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని, జగ్గయ్యపేట శాసనసభ్యులు తాతయ్య, మాజీమంత్రి వసంత నాగేశ్వరరావు, నెట్టెం రఘురాం నేతలతో పాటు సంతాప సభలో పాల్గొని మాట్లాడి, శ్రద్ధాంజలి ఘటిస్తున్న ఖమ్మం పార్లమెంటరీ నియోజకవర్గ టిడిపి కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం. మధిర టౌన్ మున్సిపాలిటీ టిడిపి అధ్యక్షులు మల్లాది హనుమంతరావు, కార్యదర్శి ఎస్. వెంకటేశ్వర్లు, మధిర మున్సిపల్ 17వ వార్డు కౌన్సిలర్ ములకలపల్లి వినయ్ కుమార్, తెలుగు మహిళా నాయకురాలు కోనేరు రాణి, సీనియర్ టిడిపి నాయకులు వాసిరెడ్డి ఉపేంద్ర, మద్దినేని ప్రసాద్ తదితరులు. ఖమ్మం పార్లమెంటు నియోజకవర్గం టిడిపి తరఫున డాక్టర్ రామనాథం స్వర్గీయ ప్రసాద్ కుటుంబ సభ్యులకు సంతాప సానుభూతిని తెలియజేశారు.

## స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి

**జడ్చర్ల, (సింగిడి):** జడ్చర్ల మండల పరిధిలోని పలు గ్రామాల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం జడ్చర్ల మండలంలో జోరుగా సాగుతోంది. మండల పరిధిలోని బండమీది పల్లి, చిన్న పల్లి, కిష్టారం, పోలేపల్లి, మాచారం గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమానికి జడ్చర్ల ఎమ్మెల్యేజనంపల్లి అనిరుధ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిరుపేదల సంక్షేమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. స్మార్ట్ రేషన్ కార్డు ద్వారా ప్రభుత్వ సేవలు లబ్ధిదారులకు మరింత సులభంగా, పారదర్శకంగా అందుతాయని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నీ అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి స్పష్టం చేశారు. కార్యక్రమంలో తహశీల్దార్ నర్సింగ్ రావు, మార్కెట్ వైస్ చైర్మన్ రాజేందర్ గౌడ్, అశోక్ యాదవ్, బుర్ల వేంకటయ్య బుక్క వేంకటేశ్, బండ మీది పల్లి సర్పంచ్ సత్యమొల పాండు, చిన్న పల్లి సర్పంచ్ విష్ణు వర్ధన్, కిష్టారం సర్పంచ్ సంగెం సుజాత, పోలేపల్లి సర్పంచ్ శ్రీశైలం, మాచారం సర్పంచ్ పానుగంటి సంతోష, రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.





## జడ్చర్ల రైల్వే స్టేషన్‌ను సందర్శించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, ఎంపీ

**జడ్చర్ల, (సింగిడి):** జడ్చర్ల రైల్వే స్టేషన్‌లో కొనసాగుతున్న సుందరీకరణ, అభివృద్ధి పనులను కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి, మహబూబ్‌నగర్ పార్లమెంట్ సభ్యురాలు డి.కె. అరుణ సోమవారం కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా రైల్వే స్టేషన్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, పనుల పురోగతిపై సంబంధిత రైల్వే అధికారులతో సమీక్షించారు. ప్రయాణికులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా స్టేషన్‌ను ఆధునీకరిస్తున్నామని తెలిపారు. స్టేషన్‌లో చేపడుతున్న సుందరీకరణ, ప్రయాణికుల సౌకర్యాలకు సంబంధించిన పనులను నిర్ణీత గడువులోగా వేగవంతంగా పూర్తి చేయాలని కేంద్ర మంత్రి సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి రైల్వే స్టేషన్‌లోని క్యాంటీన్‌ను సందర్శించి స్థానికంగా విక్రయిస్తున్న పల్లీ పట్టీని కొనుగోలు చేశారు. స్థానిక ఉత్పత్తులను ప్రోత్సహించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, భారత్ ప్రసాద్, ముచ్చర్ల జనార్దన్ రెడ్డి, బాల త్రిపురసుందరి, సాహితీ రెడ్డి, బాలకృష్ణ, పట్టణ అధ్యక్షుడు అమర్‌నాథ్ గౌడ్, సామల నాగరాజు, పిట్టల నరేష్, రాపోతుల శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

# టాక్సిక్‌కు హాఫ్ స్టార్ రేటింగ్

## లెటర్ బాక్స్‌లో మహేశ్ బాబు తనయుడు గౌతమ్

టాలీవుడ్ సూపర్ స్టార్ మ హేష్ బాబు కుమారుడు గౌతమ్ ప్రముఖ సోషల్ మీడియా రేటింగ్ యాప్ లెటర్‌బాక్స్ ద్వారా ఇచ్చిన సినిమా రేటింగ్‌లు ప్రస్తుతం సోషల్ మీడియాలో పెద్ద చర్చకు దారితీశాయి. యశ్ హీరోగా నటించిన 'టాక్సిక్' సినిమాకు గౌతమ్ కేవలం హాఫ్ స్టార్ (0.5) ఇవ్వడం, అలాగే తన తండ్రి మ హేష్ బాబు సినిమాలకే కాకుండా ఇతర స్టార్ హీరోల చిత్రాలకు ఇచ్చిన రేటింగ్‌లు నెట్టింట హాట్ టాపిక్‌గా మారాయి. గౌతమ్ లెటర్‌బాక్స్ ప్రొఫైల్ ప్రకారం.. అతను ఇప్పటివరకు వివిధ భాషలు మరియు జోనర్లకు చెందిన 400లకు పైగా సినిమాలను వీక్షించినట్లు తెలుస్తోంది. అయితే ఇతరులతో సంబంధం లేకుండా, సినిమాల కంటెంట్‌ను బట్టి స్వతంత్రంగా రేటింగ్‌లు ఇవ్వడం ఈ డిబేట్‌కు ప్రధాన కారణమైంది. తన తండ్రి మ హేష్ బాబు నటించిన కల్ట్ క్లాసిక్స్ 'పోకిరి' మరియు '1: నేనొక్కడినే' సినిమాలకు గౌతమ్ 5 నక్షత్రాల రేటింగ్ ఇవ్వగా, 'బ్రహ్మోత్సవం' చిత్రానికి కేవలం 1 స్టార్ మాత్రమే ఇచ్చాడు. అలాగే 'నిజం', 'వంశీ' చిత్రాలకు 2 చొప్పున రేటింగ్ ఇచ్చాడు. కేవలం టాలీవుడ్ మాత్రమే కాకుండా పాన్-ఇండియా మరియు హాలీవుడ్ సినిమాలపై కూడా గౌతమ్ తన అభిప్రాయాలను పంచుకున్నాడు. 'బాహుబలి 2' చిత్రానికి 5 స్టార్లు ఇవ్వగా, 'పెళ్లిచూపులు', 'సీతారామం' సినిమాలకు 4.5 రేటింగ్ ఇచ్చాడు. మరోవైపు, యశ్ 'టాక్సిక్' చిత్రంతో పాటు విజయ్ దేవరకొండ 'లైగర్' మూవీకి కూడా అర నక్షత్రం రేటింగ్ ఇవ్వడం విశేషం. ప్రభాస్ నటించిన 'కల్కి 2898 ఏడీ' చిత్రానికి 2.5 రేటింగ్ ఇచ్చాడు. ఇక సినిమా కుటుంబానికి చెందిన వ్యక్తి అయినప్పటికీ, బంధుప్రీతికి తావు ఇవ్వకుండా సినిమాలోని కంటెంట్ ఆధారంగా నిజాయితీగా రేటింగ్‌లు ఇస్తున్నాడని కొందరు నెటిజన్లు గౌతమ్‌ను ప్రశంసిస్తుంటే, మరికొందరు సెలబ్రిటీ కుటుంబాల నుంచి ఇలాంటి బహిరంగ రేటింగ్‌లు రావడం పట్ల భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. సెలబ్రిటీల పిల్లలు అయినంత మాత్రాన వారి వ్యక్తిగత అభిప్రాయాలు, సినిమా రుచి ఇతరులలాగే ఉండటంలో తప్పులేదని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు.



బుధవారం
2-9-2026

# కరీనా కపూర్ క్రైమ్ థ్రిల్లర్ 'దయారా'

బాలీవుడ్ స్టార్ హీరోయిన్ కరీనా కపూర్ ఖాన్ మరియు టాలెంటెడ్ నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా క్రైమ్ థ్రిల్లర్ 'దయారా'. ప్రముఖ దర్శకురాలు మేఘనా గుల్జార్ తెరకెక్కిస్తున్న ఈ సినిమాకు సంబంధించిన ట్రైలర్‌ను చిత్రబృందం తాజాగా విడుదల చేసింది. ఈ చిత్రంలో కరీనా కపూర్ ఖాన్ డీసీపీ అజూని కోహ్లీగా, పృథ్వీరాజ్ సుకుమారన్ డీసీపీ రామన్ కుమార్‌గా ప్రత్యర్థి పోలీసు అధికారులుగా కనిపించనున్నారు. చట్టం వర్సెస్ న్యాయం, నకిలీ ఎన్‌కౌంటర్ల నేపథ్యంలో ఈ కథ సాగుతుంది. ఎన్‌కౌంటర్ స్పెషలిస్ట్ అయిన రామన్ కుమార్‌పై మరో పోలీసు అధికారి అజూని కోహ్లీ దర్యాప్తు చేసే తీవ్రమైన సన్నివేశాలతో ట్రైలర్ ఎంతో ఆసక్తికరంగా సాగింది. జంగ్లీ పిక్చర్స్ మరియు పెన్ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ సినిమాను మేఘనా గుల్జార్ యదార్థ ఘటనల ఆధారిత సీరియస్ డ్రామాగా మలిచారు. సస్పెన్స్ మరియు హై-వోల్టేజ్ డ్రామాతో కూడిన ఈ క్రైమ్ థ్రిల్లర్ ప్రపంచవ్యాప్తంగా సెప్టెంబర్ 18న విడుదల కానుండగా, ప్రస్తుతం ఈ ట్రైలర్ సినీ వర్గాల్లో భారీ అంచనాలను పెంచేసింది.



# మారెమ్మ ట్రైలర్ విడుదల



మాస్ మహారాజ రవితేజ సోదరుడి తనయుడు మాధవ్ భూపతిరాజు ప్రధాన పాత్రలో తెరకెక్కిన విలేజ్ యాక్షన్ డ్రామా 'మారెమ్మ' ట్రైలర్ తాజాగా విడుదలైంది. ఈ ఏడాది ఫిబ్రవరిలో వచ్చిన టీజర్‌తో సినిమాపై ఆసక్తిని పెంచిన చిత్రబృందం.. ఇప్పుడు ట్రైలర్ ద్వారా కథకు సంబంధించిన మరిన్ని ఆసక్తికర అంశాలను ప్రేక్షకులకు పరిచయం చేసింది. గ్రామీణ నేపథ్యం, దైవ విశ్వాసాలు, మూఢనమ్మకాలు, యాక్షన్ అంశాలను మేళవిస్తూ ఈ సినిమాను తెరకెక్కించినట్లు ట్రైలర్ చూస్తే అర్థమవుతోంది. కథ విషయానికి వస్తే.. ఓ సంక్షోభంలో చిక్కుకున్న గ్రామస్తులు తమ గ్రామ దేవత మరెమ్మ తల్లిపై నమ్మకం పెట్టుకుంటారు. అయితే అమ్మవారికి సంబంధించిన పవిత్రమైన ఎద్దు అనూహ్యంగా కనిపించకుండా పోవడంతో గ్రామంలో ఒక్కసారిగా భయాందోళనలు మొదలవుతాయి. ఆ ఎద్దు అదృశ్యం కావడం వెనుక ఏదో పెద్ద కారణం ఉందని గ్రామస్తులు భావిస్తారు. ఈ పరిణామాల నేపథ్యంలో యువ కథానాయకుడిపై ఆ ఎద్దును వెతికి తీసుకురావాల్సిన బాధ్యత పడుతుంది. ఎద్దు కోసం అతడు చేసే అన్వేషణ క్రమంలో ఎన్నో ఊహించని పరిణామాలు ఎదురవుతాయి. గ్రామంలో పాతుకుపోయిన నమ్మకాలు, స్థానిక రాజకీయాలు, ఆధిపత్య పోరాటాలు అతడి ప్రయాణాన్ని మరింత ప్రమాదకరంగా మారుస్తాయి. ఈ క్రమంలో హీరో పలు హింసాత్మక సంఘర్షణల్లో చిక్కుకున్నట్లు ట్రైలర్‌లో చూపించారు. అయితే 'మారెమ్మ' కథలో అసలు మిస్టరీ ఏమిటన్నది మాత్రం ట్రైలర్‌లో పూర్తిగా రివీల్ చేయలేదు. పవిత్రమైన ఎద్దు ఎందుకు కనిపించకుండా పోయింది? దాని వెనుక ఎవరి హస్తం ఉంది? హీరో ఎదుర్కొనే సమస్యలకు, గ్రామ దేవత నమ్మకాలకు ఉన్న సంబంధం ఏమిటి? అనే ప్రశ్నలను అలాగే ఉంచుతూ ట్రైలర్‌ను ఆసక్తికరంగా కట్ చేశారు. ముఖ్యంగా గ్రామీణ వాతావరణాన్ని ప్రతిబింబించే విజువల్స్, యాక్షన్ సన్నివేశాలు సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా కనిపిస్తున్నాయి. ఉత్కంఠభరితమైన సన్నివేశాలకు బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ మరింత బలాన్ని చేకూర్చింది. సాధారణ విలేజ్ డ్రామాకు భిన్నంగా దైవ విశ్వాసం, గ్రామీణ ఆచారాలు, మిస్టరీ, యాక్షన్ అంశాలను కలిపి కథను నడిపించినట్లు తెలుస్తోంది. ఈ చిత్రంలో దీపా బాలు కథానాయికగా నటించగా.. వికాస్ వశిష్ట, వినోద్ కుమార్, వీఎస్ రూపలక్ష్మి, దయానంద్ రెడ్డి తదితరులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. మయూర్ రెడ్డి బండారు నిర్మిస్తున్న ఈ చిత్రానికి మంచాల నాగరాజు దర్శకత్వం వహిస్తున్నారు. ట్రైలర్‌తో సినిమాపై మరింత ఆసక్తిని పెంచిన 'మారెమ్మ' సెప్టెంబర్ 10న థియేటర్లలోకి రానుంది. గ్రామీణ నేపథ్యంలోని మిస్టరీ, యాక్షన్ కథలను ఇష్టపడే ప్రేక్షకులకు ఈ సినిమా ఎలాంటి అనుభూతిని అందిస్తుందో చూడాలి.

# మూడు సినిమాలతో మమిత బైజు హ్యాట్రిక్

'ప్రేమలు'తో ఒక్కసారిగా యూత్ క్రష్‌గా మారిన మమితా బైజు.. ఇప్పుడు ఇండస్ట్రీలో క్రేజీ హీరోయిన్‌గా మారింది. తన క్యూట్‌నెస్‌తో కట్టిపడేసే ఈ మలయాళ ముద్దుగుమ్మ.. తాజాగా భారతీయ సినీ చరిత్రలోనే ఎవరూ సాధించని ఒక అరుదైన మైలురాయి చేరుకుంది. కేవలం 29 రోజుల వ్యవధిలో ఈ అమ్మడు నటించిన మూడు సినిమాలు వరుసగా రూ.200 కోట్లకుపైగా వసూలు చేసి.. హ్యాట్రిక్ కొట్టిన తొలి భారతీయ నటిగా చరిత్ర సృష్టించింది. ఎన్నో వాయిదాల తర్వాత జులై 23న వచ్చిన 'జననాయగన్' విజయాన్ని అందుకుంది. విజయ్ నటించిన చివరి చిత్రం కావడంతో భారీ అంచనాలు ఉండడంతో బాక్సాఫీస్ వద్ద ప్రపంచవ్యాప్తంగా రూ.300 కోట్లకు పైగా గ్రాస్ వసూలు చేసింది. ఇందులో మమిత.. విజ్జి పాత్రలో ఆకట్టుకుంది. సూర్య కథానాయకుడిగా విశ్వనాథ్ అండ్ సన్స్..: భారీ చిత్రం విడుదలైన కొద్దిరోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ.240 కోట్ల గ్రాస్‌తో ఘన విజయం సాధించింది. ఆగస్టు 14న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ సినిమాలో మమిత నటన ప్రధాన ఆకర్షణగా నిలిచింది. అల్లరి చేసే పిల్లగా ఆకట్టుకున్న ఆమె.. అమ్మగానూ హృదయానికి హత్తుకునే నటనతో మెప్పించింది. బెత్లెహేమ్ కుటుంబ యూనిట్..: నివిన్ పాలీతో కలిసి మమిత నటించిన ఈ మలయాళ చిత్రం ఆగస్టు 21న విడుదలై సంచలనం విజయం అందుకుంది. ఇప్పటికే రూ.200 కోట్ల మార్క్ దాటి రూ.250 కోట్ల దిశగా దూసుకుపోతోంది. దీన్నే తెలుగులో సెప్టెంబరు 4న విడుదల చేయనున్నారు.






Printed and Published by Mohan Pusala on behalf of Flamingo Media Networks, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar, Medchel Malkajgiri Dist.Hyderabad Telangana 500037.and Published from PLOT NO 74 A/D, KAMAKSHI NILAYAM, ESHWARIPURI COLONY, SAINIKPURI, MEDCHAL MALKAJGIRI, TELANGANA - 500094.
Editor : Pusala mohan, PRGI.REGN.NO. TGTEL/26/A4370. Cell 91 89199 18737